ఆంధ్రసచిత్రవార
పత్రిక

గోధుమలతో రకరకాలు




18-12-64
30పైసలు



న టి జ ము న ఫొటో : ప్రభాకర్

నేడే చూడండి!







రిపబ్లిక్ ప్రొడక్షన్స్

బొబ్బిలి యుద్ధం



సంగీతం:యస్,రాజేశ్వరరావు

నిర్మాత.దర్శకుడు:సీతారామ్

యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు


యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు....చురుకైన ఆటగాళ్లు, విద్యార్థులు....చాలామంది స్నేహితులుగల విలాసవంతులు...మంచి భవిష్యత్తును ఆశించే యశస్కాములు. ఒక్కమాటలో చెప్పాలంటే మీవంటి యువకులు...ఫిలిప్సే ఎందుకు? వాళ్ళే అంటారు మీతో ఫిలిప్స్ దిట్టంగా ఉంటుంది. (ఇది అసలైన టెంపర్ ఉక్కుతో తయారైంది). ఎంత చెడతొక్కినా తట్టుకోడానికి వీలుగా ఉంటుంది - ఇంకా ఫిలిప్స్ అందంగా ఉంటుంది. దీని స్నిగ్ధత, గంభీరత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. విశిష్ఠకరమైన బైక్. మొత్తంమీద నేటి చురుకైన యువకులకు ప్రత్యేకంగా విధానింప బడినది.

మీరు **ఫిలిప్స్**ను అభిలషిస్తారు


టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు–53.



JWT/TIC/PH/2869




ఇవిగో చూడండి



సరికొత్త డిజైనుల
మరియు రంగురంగుల
గృహాలంకరణకు వాడే
బొంబే డైయింగ్ వారి
బట్టలు...



ముతక నేత బట్టలు,
నాజూకైన నేత బట్టలు,
సాంప్రదాయకమైన
డిజైనులు,
ఆధునికమైన డిజైనులు,
ప్రింటులు మరియు
జాకార్డ్స్...



తెరలు, అప్హోల్స్టరీ
మరియు కవర్లకు
వివిధ రకముల
సొగసైన బట్టలు!

మీ దగ్గరలోనున్న
బొంబే డైయింగ్
స్టాకిస్టువద్ద
వాటిని నేడే చూడండి!

బొంబే డైయింగ్

JWT-BD-2998 A

త్వరలో!
'వేల్పులకైనా
మార్పులు తప్పవు'
సరికొత్త వ్యాసశీర్షిక!


కుట్టుపని నేర్వండి



గురువు లేకుండా అన్నిరకము లను స్వయంగా కత్తిరించి కుట్టుటకు 266 పే॥ 180 బొ॥ల పుస్తకము రు. 5/- బట్ట యేమీ వృథాపోకుండా కత్తిరించుటకు డ్రాయింగ్ బొమ్మలతో 50 ప్లాన్ల పుస్తకం రు. 3-50. 2 తెలుగు. 2 ఫుల్‌స్కాలికో రెండు. వి. పి. అదనము.
జి. పున్నారావుచౌదరి, మోపర్రు, తెనాలితా

క్షయకు మంచి చికిత్స
5-9-64 వ తేది నేను డా॥ టి. రామేశ్వర రావుగారివద్ద క్షయకుగాను మందు తీసుకొని 20 దినములు వాడితిని. చాల సంవత్సరము లుగా ఉన్న ఈ వ్యాధి చాలమట్టుకు (మూడు భాగములు) తగ్గినది.
కె. రమణప్ప, కోగిర.
దగ్గు, ఆస్తమాకు మంచి చికిత్స చేయబడును. వలయువారు.
డా॥ రామేశ్వరరావు,
శ్రీనివాస ఆయుర్వేద వైద్యశాల,
పాతూరు, అనంతపురం వారికి వ్రాయవచ్చును.

ఎర్ కింగ్ ట్రాన్సిస్టర్
జపాన్‌లో తయారైన పాకెట్ రేడియో. పెద్ద రేడియో వలె పని చేయును. అన్ని ట్రాన్సిస్టర్లు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీగలవి. జపానులో తయారైనవి.



మీరు కోరినచోట సంగీతం, వార్తలు వినవచ్చు. స్థానికంగా ప్రపంచంలోని ప్రతిస్టేషను వినవచ్చు. వినుటకు సిద్ధంగా పంపబడును. టార్చి సెల్‌తో పనిచేయును. అనువైనది. అందమైనది. తేలికైనది. సోప్ కేస్ వలె చిన్న సైజు. 3 సం॥ గ్యారంటీ. డీలక్స్ రకం వెం. Am 55-ధర రు. 45-50. VPP చార్జీలు రు. 4/-రేడియో తోలు కేసు రు. 5/-

SULEKHA TRADERS,
PHAPHALA. (AP.R) ALIGARH

ఉత్తరాలు

సీరియల్ కథలు

"హృదయ కుసుమాలు" మొదటి నుంచి హృదయ రంజకంగా ఉంది. జానకి, సీత, రమా దేవి పాత్రలు చాల బాగున్నాయి. జానకి బాధలు చదువుతూ ఉంటే ఎంత కఠిన హృదయునికైనా మనస్సు ద్రవించకుండా ఉండదు. 23—10—64 పత్రికలో వాలామూర్తిగారు తమ అభిప్రాయం తెలుపుచూ "జానకిని అలనాటి సీత, సావిత్రిలతో పోలుస్తూ చిత్రించడం వాస్తవానికి కొంచెం దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది" అని, ఆ మాట కొస్తే ఈ రోజుల్లో జానకి అనుభవిస్తున్నంత భూలోకనరకం ఏ స్త్రీ అనుభవిస్తూ కూర్చుంది? అని ఆశ్చర్యంగా ప్రశ్నించారు. నిజానికి, జానకి లాంటి స్త్రీలు మన దేశంలో చాల మంది ఉన్నారు. కథలలోనూ, సినిమాలలోనే, కాక నిత్యజీవితంలో కూడ జానకి లాంటి స్త్రీలు ఎందరో కంరు. బహుశ, అలాంటి వాళ్ళ వాలామూర్తిగారికి తటస్థించక పోవచ్చు. అందుకే వారు అలాగ వ్రాసారేమో. నిజానికి రామారావులాంటి అనుమానస్థులు నూటికి 95 మంది ఉన్నారనడంలో ఆశ్చర్యం లేదు. హరికిషన్ గారు జానకిపాత్ర ద్వారా సమాజంలో కృళ్ళి, కృశించి పోవుచున్న స్త్రీల వాస్తవిక జీవితాన్ని చక్కగా చిత్రీకరించారు. వారిని ఏలా అభినందించాలో తెలియడంలేదు. . కాని రామారావు అంత తేలికగా మారడం నిత్యజీవితములో సంభవమా అని మాత్రం సందేహముగా ఉంది. .

సి. మాధవి (నిడదవోలు)

* * *

"అయిదు రేళ్ళు" సీరియల్ మొదటునుండి ఆసక్తికరంగానే సాగుతున్నది. 13—11—64 వ తేది పత్రికలో రచయిత్రి చిన్న పొరపాట్లు చేశారు. 40 వ పేరాలో శేఖరం రిక్షావాళ్ళను "డాబా తోటకు వెళ్ళాలి. ఏం కావాలోయ్" అని అడిగినట్లు వ్రాసారు. వైజాగులో ప్రతిచక్కరినా ఆ ప్రాంతాన్ని డాబా గార్డెన్సు అంటారేతప్ప డాబా తోట అనరు. తరువాత అదే పేరాలో రిక్షా వాళ్ళు చెరొక అర్ధరూపాయి అడిగినట్లు వ్రాశారు. నిజంగా అలా అడిగితే వైజాగుకి ఏదో ప్రళయం రాబోతున్నట్లు సూచన. రూపాయికన్నా (నయా) పైసా తక్కువైనారారు. ప్రక్కనెవున్న స్యూ కాలనీకే అర్ధరూపాయి అడుగుతారు. తరువాత జట్కావాడు పదణాలు అడిగినట్లు వ్రాసారు. అది ఇంకా నమ్మదగ్గ విషయముంకాదు. తరువాత 38 వ పేజీలో స్టేషను బయటవున్న రిక్షాల సంఖ్య చూసేసరికి కళ్ళు తిరిగినంత పనైంది. ఏ సమయంలో చూసినా కనీసం 20 రిక్షాల కన్నా తక్కువుండవు.

అయినా ఇటువంటి చిన్న పొరపాట్లవల్ల కథా వస్తువుకేమీ దెబ్బరాదు.

ఒక పాఠకుడు (విశాఖ)

మీ వారపత్రిక (27-11-64)లో ప్రచురితమయిన మందరపు లలితగారి "అయిదురేళ్ళు" సీరియల్ కథ చదువగ ఒక సందేహము కలిగినది. 37, 38 పేజీలలో రచయిత్రిగారు శేఖర్, చిత్రల సంభాషణలో మధుర విషయం ప్రస్తావిస్తూ శేఖరు చేత శేఖర్ ఫ్రెండ్ "నాలుగైదురోజులలో రావచ్చు" అని చెప్పించారు. ఈ మధుర మద్రాసులోని మధురా లేక విశాఖపట్టణం చుట్టుప్రక్కల ఎక్కడైనా వేరొక మధుర ఏమైనా ఉందా? సందేహం నివృత్తి చేస్తారని ఆశిస్తాము.

పి. యస్. మధుర నవరాలు ఏమాత్రము ఖరీదు వుంటాయండీ! కె, వి. ఎల్: నారాయణ, కె. వి. రామారావు. (కలకత్తా)

రచయిత్రి జవాబు

విశాఖపట్నం చుట్టుప్రక్కల 'మధుర' అనే ఊరేదీ లేదు. కథలో ఉద్దేశింపబడినది మీనాక్షి దేవాలయానికి ప్రసిద్ధికెక్కిన మధుర (తమిళనాడు) మాత్రమే.

మందరపు లలిత (మద్రాసు)

ఆటంబాంబ్

మహా భారత యుద్ధకాలంలో భీష్మ, ద్రోణాదులు చివర వరకూ సంధినే వాంఛించారు. వారేమనా నిర్వీర్యులనుకుందా. మహా వీరుడైన అర్జునునే హడల కొట్టించినవారు. ధర్మం జయిస్తుందని పాండవులు చేతులు కట్టుకు కూర్చోలేదు. అంతేకాక ధర్మం జయిస్తుందని ఏ మహా రాజూ శత్రువుని ప్రతిఘటించకుండా కూర్చోవటం కూడా చరిత్రలో అపూర్వం.

మాజీ రక్షణమంత్రిగారి వాకచక్యం వలననేమి, 17 ఏండ్ల కాంగ్రెసు పాలన వలననేమి మన సామర్థ్యం ప్రపంచానికి వెల్లడి అయినది. మహావీరులనుకన్న తల్లిగా పేరు పొందిన భరతమాత, తన కుమారుల ప్రతిభ వలన ప్రతిష్ఠ మంట కలుపుకున్నది. భారతదేశం ఒక్కటే ప్రపంచ శాంతిని రక్షిస్తున్నదనే భ్రమలో జాతిని నిర్వీర్యం చేసిన ప్రభుత్వం, తన భ్రమలోనుంచి ఎంత త్వరగా కోలుకుంటే అంత మంచిది. మనం ఆటంబాంబుని ఉపయోగించనక్కరలేదు. కనీసం ఆత్మరక్షణకైనా అది అవసరం. చరిత్ర గతిని పరిశీలిస్తే బలహీనమైన జాతులు కాలగర్భంలో కలిసిపోయిన ఉదాహరణలు కనిపిస్తూనే ఉంటాయి. మన మింకా గాజులు తొడుక్కొని కూర్చుని, దానినే "శాంతి కంకణం" అనుకుంటే అగతే ఈ దేశానికి తప్పదు.

అ. కామేశ్వరరావు, అ. నరసింగరావు, సి. శ్రీరామచంద్రమూర్తి (వాల్తేరు)

* * *

తయారు చేయగల శక్తి మనకు లేనప్పుడు మన మొకరి సహాయ మర్థించాలేగాని తయారు చేయగల శక్తి ఉండి కూడ మన మొకరి సహాయ మర్థిస్తున్నామంటే విలువ తక్కువే అవుతుంది. అందుచేత మనం ఆటంబాంబు తయారు చేయడమే మంచిదని నా ఉద్దేశ్యం.

శిరిగినీడి సీతారామయ్య (కొవ్వూరు)★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 18—12—'64
క్రోధినామ సం॥ మార్గశిర్ష మాస శు॥ చతుర్థి
సంపుటము · 57 సంచిక : 16
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*


ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలకు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి	30 పై.
సంవత్సర చందా	15.60 పై.
6 మాసాల చందా	7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"తిండి గింజల కటకట ఇలాగే వుంటే మన తిండి కాస్తా మన మానవ మిత్రులు లాక్కుంటారేమో...!"

మనలోమాట

"హృదయ కుసుమాలు" నవల పాఠకులకి బాగా నచ్చినట్లు మా కార్యాలయానికి వచ్చే ఉత్తరాల వల్ల తెలుస్తోంది! పై వారం ప్రారంభం అవబోయే కొత్త సీరియల్‌కి సంబంధించిన ప్రకటన ఈ సంచికలోనే మరొక చోట చూడవచ్చు......

* * *

త్వరలోనే కొన్ని కొత్త శీర్షికలు ప్రారంభించగలము. వివరాలకు రాబోయే సంచికలు చూడండి!......

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రిక వర్ధమాన నటీనటులని పాఠకులకు పరిచయం చేస్తూనే ఉంటుంది; పైవారం, ఇటువంటి వ్యాసం ఒకటి పడగలదు...

* * *

పోయిన వారం 53వ పేజీలో వేసిన కొత్తనటులు కృష్ణ, రామ్మోహన్‌ల ఫొటోను పోలాకుమార్ 'రాజమహల్' తీశారు.

* * *

15-1-1965 ఆంధ్ర సచిత్ర వార పత్రిక 'సంక్రాంతి ప్రత్యేక సంచిక'గా వెలువడుతుంది. ఎక్కువ వెలతో పాఠకులకి ఎన్నో కొత్త శీర్షికలను అందించే ఈ ప్రత్యేక సంచికలో పేజీల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది!


* * *


'అణుబాంబ్' ఉత్తరాలు మా కార్యాలయానికి ఎడతెరిపి లేకుండా వస్తున్నాయి. అన్ని వుత్తరాలు వెయ్యడం అసాధ్యమే అయినా కొన్ని వేస్తాము. ఇక పాఠకులు యీ 'ఉత్తరాలు' వ్రాయడం నిలుపు చేస్తారని ఆశిస్తున్నాము.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'ప్రేమించి పెళ్లిచేసుకో'లో కొత్త నటి చంద్రకళ.


ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పెంతవు!
చూడబ్బాయ్! పసితనం పోవాలి త్వరగా!


పెకింగ్‌లో ఏడుపు
వార్త


ప్రమాదకరం
— భక్తవత్సలం భావన
భక్తవత్సలం


మాజీమంత్రుల కొత్త కార్యక్రమం
కాంగ్రెసు
దారులు

న్యూ ఢిల్లీ లేఖ

ఢిల్లీ ముఠా రాజకీయాలు!

ఢిల్లీ అంతా నిండుగా, మెండుగా వుంది. ఏ వైపు చూచినా ఉత్సవాలు, వేడుకలూ విరివిగా కనుపిస్తున్నాయి. వీటి సందడి కూడా 'కోలాహలం' గానే వున్నది.

ఉదాహరణకు ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్‌వారు తమ సభలను జరుపుకొన్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌కు అందమైన భవనం ఉన్నది. కొన్ని వస్తువుల ప్రమాణాలను ప్రతినెలా యీ విభాగంవారు ప్రకటిస్తుంటారు. అంతవరకే. ఆయా వస్తువుల ప్రమాణాలను ఎంతవరకు, ఎలా నిర్వహించగలుగుతున్నదో తెలిసికోవటం యీ శాఖ పని కాదు. ఏ ఆతీ, గతీ లేని వాడకందారునికి మాత్రం యీ ప్రమాణాలు, ధరల స్థితిగతుల పరిస్థితి అప్పటికప్పుడు తెలుస్తుంటుంది.

నలభై సంవత్సరాల నాటిమాట. ఆ రోజుల్లో 'అగ్‌మార్క్' విధానం ఆరంభమయింది. ఆ 'అగ్‌మార్క్' వస్తువులు ఇంకా మార్కెట్‌లో అమ్మకంలో ఉన్నాయి. ఆయా సరకులు ఎంతవరకు పరిశుద్ధమైనదో చెప్పగలిగింది వాడకందారులే. ఇది కేవలం స్వచ్ఛందమైన పథకమే. ఈ పథకం ఎంతవరకు స్వచ్ఛమైనదో చెప్పవలసింది వాడకందారులే. ప్రభుత్వం తరఫున జరిగే జాగ్రత్త చర్యలంటూ ఏవీ లేవు. అయినా, ఇదంతా వేరే కథ.

ఈవారం ఢిల్లీని ఆకర్షించిన ముఖ్యమైన అంశాలు రెండు. ఢిల్లీలోని బట్టల విక్రయ దారులు 75వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. మేనేజింగ్ ఏజెంట్లంతా ఈ ఉత్సవానికి పెద్దలు. ఈ ఉత్సవానికి ప్రధాని ప్రారంభోపన్యాసము చేశారు. అశోకా హోటల్లో జరిగిన డిన్నరుకు కూడా చాంతాడంత భాగవతం. తెల్లవారి జరగబోయే 'ఫ్యాషన్ షో'కు దేశం నలుమూలలనుంచి స్త్రీలను, పురుషులను, ఆహ్వానించారు. ఈ భాగవతాన్నంతా జరపటానికి అవసరమయే డబ్బంతా ఈ మేనేజింగ్ ఏజెంట్లకు ఎక్కడిది ?— అదే ప్రస్తుతపు ప్రశ్న. ఈ కంపెనీల భాగస్వాములంతా పన్నుల చెల్లింపుదార్లే. ఒకప్పుడు దేశరక్షణ నిధికి విరాళాలిచ్చినది కూడా వీరే. ఈ ధనాన్నంతా చెల్లించేదెవరూ ? మేనేజింగ్ ఏజెంట్లా? లేక పన్నులు చెల్లించే భారతీయుడా?

ఈ మేనేజింగ్ ఏజెంట్ల జీవితాల వెనుక విచిత్ర గాథలున్నాయి. వీళ్ళంతా ఉచితంగా ఇళ్ళల్లో ఉంటారు. వీళ్ళ ఇళ్ళల్లో పనిచేసే నౌకర్లకు వీళ్ళుగా జీతాలు ఇవ్వనవసరంలేదు. పిల్లల పెళ్ళిళ్ళకు అయే ఖర్చు కూడా ఏదో లెక్కలో వ్రాసే సమర్థత వీరికున్నది. పన్నుల ఎగవేతలలో వీరికి వీరే సాటి. వీరి తరువాత వీరి అనుయాయులు చెల్లించవలసిన మరణశుంకాన్ని కూడా ఎలా ఎగవేయాలో ఇప్పటినుంచే ఆలోచిస్తారు.

బట్టల మిల్లుల మేనేజింగు ఏజెంట్లు దేశరక్షణ నిధికి ఏదైనా సమర్పిస్తే, ఆ వార్త పత్రికలలో ప్రముఖంగా అచ్చు కావాలా? మేనేజింగు ఏజన్సీ కమీషన్ మొత్తాలలోని ఒక నయాపైసా కూడా రక్షణ నిధులకు వెళ్ళదు. 1947 లో వుండే అతి చిన్న సంస్థ యీనాటికి ఇలా ఎలా విజృంభించిందో చెప్పగలిగే జర్నలిస్టయినా, ఎకానమిస్టయినా ఒకనాటికి రాగలరని నా ఆశ.

సందర్భవశాత్తు, టెక్స్‌టైల్ కార్మికుల తొలి వేతన నిర్ణాయక సంఘంలో, ఢిల్లీ క్లాత్ మిల్స్ మేనేజింగు ఏజన్సీ సభ్యులొకరు సభ్యులుగా ఉన్నారు.

ఈనాటి బట్టల అధిక ధరలకు ఒక్కొక్కమారు యీ ఢిల్లీ మేనేజింగు ఏజన్సీవారు ఎవరెవర్నో

...ఇబ్బందులకు లోనవుతున్న ప్రజానీకం...

నిందిస్తుంటారు ? ఈ నిందలవల్ల ప్రయోజనం శూన్యం. ఈ మేనేజింగు ఏజెంట్లకు సంబంధించిన జీవితమే రిటైల్ వ్యాపారంగా తయారయింది కనుక, వీరు మరొకళ్లను నిందించటంవల్ల ప్రయోజనం ఏమిటి ?

ఢిల్లీలో ప్రజాస్వామ్యపు స్వరూపం కనిపింప చేసేందుకా అన్నట్లు కొందరు వ్యక్తులు— చౌధురీ ధర్మప్రకాష్—అధ్వర్యాన రెండు రోజుల పాటు రాజకీయ సమావేశాన్ని జరిపారు.

ప్రధాని శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, హోం మంత్రి లాలా గుల్జారీలాల్ నందా, మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రభృతులు ప్రసంగిస్తూ ఢిల్లీలో కూడా మంత్రివర్గపు విధానం కల ప్రభుత్వం ఏర్పరిస్తే గల నష్టాలను ప్రస్తావించారు. ఒకప్పుడు అమలు జరిగిన యీ విధానం ఎలా విఫలమయిపోవలసి వచ్చిందో వారంతా పేర్కొన్నారు.

ఢిల్లీలో ఉండే కాంగ్రెసు, చౌధురీ బ్రహ్మప్రకాష్ చెప్పుచేతల్లో ఉన్నది. ఆయన విరోధులంతా, ఆయనతో చేతులు కలుపకపోయినప్పటికీ బాగా నిరాశతోనే ఉన్నారు. కేరళకు చెందిన కృష్ణ నాయర్ ఒకనాటిరోజుల్లో బ్రహ్మప్రకాష్‌తో హోరాహోరీగా పోరాడేవారు. ఏమయితేనేం, ఉపన్యాసాలు చేయటంలో బ్రహ్మప్రకాష్‌దే ముందంజ.

అక్కడి ప్రముఖుడు మీర్ ముష్తాఖ్ అహమ్మద్ పరిస్థితి కూడా చర్చనీయమే. ఒకప్పటి ఢిల్లీ రాష్ట్రపు అసెంబ్లీలో ఆయన సభ్యులు. లెజిస్లేటివ్ కార్యకలాపాలను అపహరించకపోతే రక్తపు నదులు ఢిల్లీ నగరవీధుల్లోనే ప్రవహిస్తాయని ఆయన బెదిరించినరోజులున్నాయి.

కాని, ఆ నదులేవీ ప్రవహించినట్లు లేవు. ఈ లోగా సాహెబుగారు మాత్రం కాసేపు సోషలిస్టు, మరికొంత సేపు కాంగ్రెస్ అయి, కాలక్షేపం చేస్తున్నారు ఢిల్లీలో. కాని, వీరంతా నిక్షేపంలాగా నేవున్నా, వీరి మూలంగా జరిగిన బాంబు ప్రమాదాలవల్ల మాత్రం అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోయారు.

బాంబు ప్రమాదం గురించి చెప్పుకోవటం అసందర్భంకాదు. కారణమేమంటే, రెండు రోజుల పాటు జరిగిన యీ రాజకీయ సమావేశంలో ఒకనాడు కూడా చిన్న బాంబు ప్రమాదం జరిగినది. ఒకానొక వార్తాపత్రిక కథనం ప్రకారం, చౌధురీ బ్రహ్మప్రకాష్‌గారి కోరికలు నెరవేరినట్లయితే, యీ బాంబు ప్రేలుడు ఉండేదికాదట !

ప్రధాని మంత్రిమీద, కాంగ్రెసు అధిష్ఠానవర్గం మీద జరిగిన యీ బహిరంగ తిరుగుబాటును ఇక్కడివారు ఎంతో ఉత్సుకతతో తిలకిస్తున్నారు. ఢిల్లీలో జరిగే బహిరంగ విచారణ పైనుంచి ప్రజల దృష్టిని తప్పించాలనే ఉద్దేశం కూడా ఉంది. లేకపోతే, విచారణవల్ల కలిగే ఫలితాలు కాంగ్రెసువారి పరువుప్రతిష్ఠలను మరికొంత కించపరచవచ్చు.

కృష్ణమీనన్ కూడా అంతే. కాంగ్రెసువాళ్ళు సింహగర్జనలు చేశారు. ప్రాంతీయవాదాన్ని రూపుమాపనిపోతున్నారు. ఇదే అంశాన్ని, కృష్ణమీనన్ పేరుని నిశితంగా విమర్శిస్తూ, ఢిల్లీ పత్రిక కార్టూన్ నొకదానిని ప్రచురించింది కూడా.

ఢిల్లీ నగరాన్ని పాలించిన మేయర్లందరిలో తొలి విజయవంతమైన వ్యక్తి శ్రీమతి అరుణ [illegible] కూడా మొన్నటి రాజకీయ సమావేశంలో పాల్గొన్నారు. కాని, వారు చర్చలో పాల్గొనలేదు. ఢిల్లీ నగరంపై వారిచ్చిన అభిప్రాయం ఎంతో ముఖ్యమైనది. ఢిల్లీ పరిపాలనలో కొన్ని ప్రత్యేక పరిపాలనా సమస్యలు మరుగుపడి ఉన్నాయన్నారు, ఇది ప్రజాస్వామ్యపు "పాకెట్ సైజ్" పుస్తకం[illegible]

53వ పేజీ చూడండి



"మంగమ్మ శపథం"లో ఎన్. టి. రామారావు, జమున.

మలుపు తిరిగిన నటి రాజశ్రీ జీవితం

రాజశ్రీ జీవితం మలుపు తిరిగింది. అదృష్టమూ, అవకాశమూ ఇన్నాళ్లకు కలిసి వచ్చినవి. చిత్ర పరిశ్రమతో చిరకాలం నుంచీ ఉంటున్నా, ఇప్పుడిప్పుడే నటిగా విజృంభిస్తున్నది. చిన్న వేషాలు మాత్రమే ఇదివరకు ఆమెకు లభించేవి. ఇప్పుడు నాయిక పాత్రలు ఇస్తున్నారు. దర్శకుడు శ్రీధర్ ఆ అవకాశం కల్పించారు రాజశ్రీకి. తన రంగుల చిత్రం "కాదలిక్క నేరమిల్లై"లో కథా నాయిక వేషం ఇచ్చి, చక్కని కాస్ట్యూమ్స్ వేయించి రాజశ్రీలోని అందాన్ని ఇనుమడింప జేశారు. ఆ చిత్రమే ఆమెను నటిగా స్థిర పరచినది.

'అగ్గిపిడుగు' చిత్రంలో రామారావు గారితో రెండవ నాయికగా నటించింది. ఇపుడు ప్రసిద్ధ హీరో శ్రీ అక్కినేని ప్రక్కన పద్మశ్రీ వారి "ప్రేమించి చూడు" చిత్రంలో నటిస్తున్నది. తమిళ చిత్రాల్లో కూడ ఆమెకు మంచి మార్కెట్ ఉంది.

రాజశ్రీ అందంతో పాటు నటన కూడా అభివృద్ధి చెందింది. వచ్చిన అవకాశాలను సద్వినియోగ పర్చుకుంటూ చక్కని నటనను కనపర్చుతున్నది; కొత్త అందాలను సంతరించుకుంటూ, హొయలు చిలుకుతూ— ప్రేక్షక హృదయాలను అలరిస్తున్నది.

నాదీ ఆడజన్మే

"నా మాట నమ్మితి నేలా
నా మీద కోప మదేలా
నను వీడి పోవుట నేలా
ఏనాటికి నిన్ను విడజాల—"

అన్నది అమ్మాయి ముద్దులు పోతూ. అబ్బాయి కూడ ఏం తక్కువ తినలేదు. అందుకు బదులుగా "నా మాట నమ్మితి వేలా, నా మీద కోప మదేలా, నను వీడి పోవుటవేలా, కన్నులె సైగతో నన్ను రమ్మన్నవి" అన్నాడు. ఈ రెండు గీతాలూ శ్రీ వాణీ ఫిలిమ్స్ వారి "నాదీ ఆడజన్మే" చిత్రంలోనివి. మొదటిది సుశీల, రెండవది ఘంటసాల పాడారు. బెంగుళూర్ లాల్‌బాగ్‌లో నవంబరు 11 నుంచి 18 వరకు జమున, హరనాథ్‌లపై చిత్రీకరించారివి.

"కళ్లల్లో గంతులు వేసే బొమ్మా, నీ పేరే
మమ్మా
గుండెల్లో గుసగుసలాడే కొమ్మా, నీవే గుండమ్మా"

ఈ పాట కూడ పై చిత్రంలోనిదే. పిక్నిక్ సాంగ్. జమున, హరనాథ్‌లపై అదే షెడ్యూల్‌లో మైసూర్ బృందావన్ గార్డెన్స్‌లో చిత్రీకరణ జరిపారు. గీతాల రచన : దాశరథి, సంగీత రచన : సుదర్శనం. డిశంబరు రెండవ వారంలో విడుదల కాబోతున్న ఈ చిత్రంలో యన్. టి. రామారావు, సావిత్రి, యస్. వి. రంగారావు ముఖ్య పాత్రధారులు. జగ్గయ్య అతిథి నటుడుగా కనిపిస్తారు. సంభాషణలు డి. వి. నరసరాజు రూపొందించారు. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : ఏ. సి. త్రిలోక్ చందర్, నిర్మాత : యస్. వి. రంగారావు.

మంగమ్మ శపథం

"మహారాజుకీ జై ! మహారాజుకీ జై !" అన్నారు ప్రజలు ఆనందోత్సాహంతో.

"ఊ ! ఆపండి !" గద్దించాడు విజయ్.

సైనికులు సంచి మూతి విప్పగానే ఒక్క ఉదుటున బయట పడ్డాడు రాజా. "నన్నే మాయజేసి మహారాజునై కులుకుదామనుకున్నావా — మహారాజును నేను. .." అంటూ పౌరుషం ప్రకటించాడు.

ప్రజల్లో ఆశ్చర్యం అలుముకుంది. వారి ఇద్దరి రూపాలూ ఒకటవడం మరింత ఆశ్చర్య సంభ్రమాలలో ముంచెత్తింది వారిని. కొత్వాలు, సేనాని ఒకరి నొకరు చూసుకున్నారు.

తన రాజ్యంలో— తన వేషం వేసుకొచ్చి, తనను మోసగించ జూస్తున్న యువకుడికి తగిన దండన విధించాలనుకుంటున్నాడు రాజా. పట్టపగలే మరీ ఇంత మోసమా ! "కొత్వాల్, సేనానీ— అలా దిక్కులు చూస్తారేం ? వాడిని బంధించండి" అన్నాడు. విజయ్ నవ్వి "పాపం, బంధీ అయ్యే సరికి ఉన్నమతి కూడా పోయింది."

ఈ పలుకులు రాజాలోని రాచరికాన్ని రెచ్చగొట్టినవి. ఉద్రిక్తుడై చుట్టూ చూశాడు. ప్రక్కనున్న సైనికుడి ఒర నుండి కత్తిదూసి విజయ్ మీదకు లంఘించాడు. దాని నుంచి పెరపుగా తప్పించుకున్నాడు విజయ్. సిపాయిలు రాజా వేపు మళ్ల బోయారు, పట్టుకుందుకు.

"ఈ విషయం మేమే తేలుస్తాం. మీరు అడ్డు రాకండి" అన్నాడు విజయ్, వారిని వారిస్తూ. సైనికులు ఆగారు "మా కొత్వాలును అవమానించావు. సేనానిని ఓడించావు. నిన్ను ఓడించే బంధించాలనుకున్నాం. బస్తీలో పట్టుబడ్డావు. ఇన్ని రోజులుగా ఈ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాం. రా !" అంటూ ఉరికాడు విజయ్.

రాజా చేతిలోని కత్తిని ఎగుర గొట్టాడు. కత్తి మొనతో అతన్ని నక్కినట్టి, రెండో చేత్తో కొరడా పుచ్చుకుని అన్నాడు విజయ్. "ఇరవై ఏళ్ల నాడు.... ఒక అమాయకురాలి శీలాన్ని బలాత్కరించి, అపహరించలేక మాయోపాయంతో సాధించ డానికి పూనుకున్నందుకు బహుమానం" అంటూ కొరడా ఝళిపించాడు; ఉపయోగించాడు.

రాజా మౌనమే వహించాడు. పళ్ళు బిగబట్టాడు. కళ్లల్లో కోపం ప్రతిఫలిస్తున్నది. విజయ్‌లో ఉద్రేకం అంతకంతకు మీరుతున్నది.

"ఆ ప్రయత్నమూ విఫలమైందని పగబూని ఆమెను పెళ్లాడి, ఆమె వచ్చుని పడుచు వయస్సంతా —అడవి కాచిన వెన్నెల చేసిన పాపానికి ప్రతిఫలం." అంటూ తిరిగి కొరడా చేతిని పైకెత్తాడు విజయ్.

—ఈ ఉద్రేక పూరిత విచిత్ర సన్నివేశం డి. వి. యస్. ప్రొడక్షన్స్ వారి "మంగమ్మ శపథం" చిత్రంలోనిది. యన్. టి. ఆర్, జమున, రేలంగి, గిరిజ, రాజనాల, ఎల్. విజయలక్ష్మి, రాజశ్రీ రమణారెడ్డి, వాణిశ్రీ, బాలకృష్ణ, అల్లు రామ, లింగయ్య మొదలైనవారు నటించే ఈ చిత్రానికి [illegible]: కొసరాజు, సంగీతం : టి. వి. రాజు, కళ : తోట, కెమెరా : సంపత్, స్టిల్స్ : రూప, ప్రొడక్షన్

47 వ పేజీ చూడండి

'రూప యొక్క రూపము... నేడు కూడా మనోహరముగా వుంది !

ఇరవై సంవత్సరాల క్రితము, రాజు మొదటి సారి రూపని కలుసుకున్నప్పటి మాట. రూప యొక్క రూపము లావణ్యము అతని కండ్లలో వెన్నెలవలె ప్రకాశించి మెలసినవి. కొన్ని దినముల తర్వాత అతడు, ఆమె వివాహము చేసుకొన్నారు. ఆ పతి పత్ని ప్రేమ నేటికి కూడ తగ్గలేదు. నేటికి కూడ రూప అంత అందముగానూ వున్నది. ఎందు కంటే ఆమె ఎల్లప్పుడు 'హేజలైన్ స్నోనే వాడుచున్నది. 'హేజలైన్ స్నో తమ ముఖము యొక్క చర్మమును మృదువుగాను కాంతివంతముగాను చేయును. దీని మీద పౌడరు-చాల సేపటివరకు అద్ది వుండును.

'హేజలైన్' స్నో సౌందర్యమును నిలబెట్టును.

'హేజలైన్ కోల్డ్ క్రీమ్ మరియు 'హేజలైన్ టాల్కమ్ పౌడర్ కూడ దొరుకును.

బర్రోస్ వెల్కం & కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
పి. ఓ. బాక్సు 290, బొంబాయి.1.



BI-BW-19


కొండముది శ్రీరామచంద్రమూర్తి

సింహాద్రికి, అతని గుడ్డలు అతనికి తిరిగి ఇచ్చేస్తూ అన్నాడు వార్డరు "ఎన్నిసార్లొస్తావురా ఇక్కడికి? ఈసారైనా ఏదైనా పని చూసుకో, మంచివాడివనిపించుకోరా."

సింహాద్రి, వార్డరువేపు చూశాడు. ఆ కళ్లలో కోపమూ, ఆకలీ కన్పించాయి వార్డర్‌కి. సింహాద్రి మాట్లాడకుండా గుడ్డలు తీసుకుని, ప్రక్కనే వున్న చిన్న గదిలోకివెళ్లి, తను కట్టుకున్న జపీను విప్పుతూ అక్కడ వదిలిపెట్టి, తన గుడ్డలు చినిగిపోయినవి, కొంచెం మాసిన వాసన వేస్తున్నవి, సరిగ్గా రెణ్నెళ్ళా పదిహేను రోజులు తర్వాత తొడుక్కున్నాడు. తొడుక్కుంటూ అలవాటుకొద్దీ లాల్చీ జేబులో చేతులు పెట్టుకున్నాడు. జేబులు చిల్లులు పడినందువల్ల, చేతులు బయటకు వచ్చేశాయి. పైజమావేపు చూసుకున్నాడు. రంగు మాసిపోయి వెలవెల పోతున్నది. మఫ్లరు మెడ చుట్టూ కప్పుకుని, పెరిగిన గడ్డాన్ని సవరించుకొని, మళ్లీ ముందు గదిలోకి వచ్చాడు.

కుర్చీలో కూచునివున్న వార్డరు అతనివైపే ఆశగా చూస్తున్నాడు. సింహాద్రికి అతనికి దగ్గరగా వచ్చి కిటికీలోనుండి బయట ఎగిరే పక్షిని చూస్తూ నిర్లక్ష్యంగా "వస్తా" అన్నాడు. అని గుమ్మం వేపుగా రెండడుగులు వేశాడు. వెనకనుంచి చూస్తే సింహాద్రి ఆజానుబాహు శరీరం భయం కల్గిస్తోంది. కుర్చీలో కూచునే "తమ్ముడూ! మామూలేదీ?" అన్నాడు వార్డరు వంగి వంగిగా.

"అదీ ఇదీ కలిపి ఈసారొచ్చినప్పుడు" సింహాద్రి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ గది దాటి, జైలుదాటి రోడ్డుమీదకు వచ్చాడు.

సాయంకాలం ఆరు దాటింది. మిట్ట మధ్యాహ్నమే సెంట్రల్ జైలు దగ్గర చీమ చిటుక్కుమనేటంత నిశ్శబ్దంగా ఉంటుంది. ఆరు దాటేంతర్వాత ఉన్న ఒకరిద్దరూ కూడా గూళ్ళు చేసుకుంటారు. కాకుల వాళ్ళ కేకలూ, పక్షుల కూతలూ తప్ప అక్కడ మరొక శబ్దం విన్పించదు. మరో ప్రాణి కన్పించదు. సింహాద్రికి, రోడ్డు తన జీవితంలా అష్టవంకర్లుగానూ కన్పిస్తోంది. రోడ్డు ప్రక్కన గుబురు గుబురుగా పెరిగిన చెట్లు, చెట్లమధ్యన కనిపించని కదలికలు. గోదావరిమీదనుంచి వీస్తోన్న సాయంత్రపు గాలి, పసిపిల్ల రోదలా, చెవుల్లో దూరి హృదయాన్ని ఆర్ద్రపరుస్తోంది. సింహాద్రి, మఫ్లరు చెవుల మీదకు లాక్కున్నాడు. అతని ఆలోచనలు ఒకదాని మీదా కేంద్రీకరింపబడడంలేదు.

ముందుగా అతనికి బుడిగి జ్ఞాపకం వచ్చింది. దాని చేండేసి కళ్ళు, చూపులతో వాడికి చక్కిలిగింతలు పెట్టాయి. దానికి తను అన్యాయం చేస్తున్నాడేమో అనిపించింది క్షణంసేపు వాడికి.

వాణ్ణి మళ్లీ పోలీసులు పట్టుకున్నారని తెలిసిన నాడు దాని గుండె బ్రద్దలైపోయింది. కోర్టులో విచారణ ముగిసి, వాడికి రెణ్ణెళ్ళకుపైగా శిక్ష పడి, వాణ్ణి పోలీసులు బయటకు తీసుకు వచ్చినప్పుడు అది వాడిదగ్గరకు వెళ్ళి ఏదో చెప్పబోయింది. దాని గొంతు గద్గదికమైంది. దాని కళ్ళలో నీటి పొర నిల్చి, వాణ్ణి సరిగా చూడనీయలేదు. "మావా!" అన్నమాట మాత్రం వాడికి విన్పించింది. వాడికి తెలుసు "మావా!" అన్న ఆ ఒక్క మాటలో అది ఏళ్ళ పూళ్ళగా తనమీద పెట్టుకున్న మమత, బాంధవ్యమూ, దాని పాలిట తన కర్తవ్యమూ అన్నీ పేరుకుని ఉన్నాయని.

"ఏడవకే! మళ్లీ వస్తాగా?" అన్నాడు సింహాద్రి.

ఆ మాట విని బుడిగి మొహంలో చిరుకోపం కన్పించింది. "ఆ! వస్తావ్? రావటం, పోవటం మూణ్ణాళ్ళ పట్టుదు. ఇది ఎన్నోసారి?"

చురుక్కున కొరడాలా తగిలింది సింహాద్రికి ఆమాట. పెళ్ళయిన తర్వాత ఇది తను ఆరోసారి జైలుకు వెళ్ళడం! నిజానికి బుడిగిని తీసుకుని వాడు రాజమండ్రి లేచిపోయి వచ్చిం తర్వాత, క్రొత్తలో వాడు దొంగతనం చేయలేదు. ఉన్న కాసిని డబ్బులతోనూ, అదీ వాడూ కలిసి సినిమాలు చూశారు. మిలిటరీ హోటళ్లకువెళ్ళి కడుపునిండా తిని, అదే స్వర్గమనుకొన్నారు. డబ్బులయిపోయింతర్వాతగాని, స్వర్గానికీ, నరకానికీ మధ్య ఒక పల్చని తెర మాత్రమే అడ్డు ఉన్నట్లు వాళ్ళకు తెలీలేదు. ఒకరోజూ, ఒకపూటా పస్తున్న తర్వాత, భయం భయంగా అడిగింది బుడిగి.

"ఏం చేద్దాం మావా?"

సింహాద్రికి ఏం చేయాలో తోచలేదు. తీవ్రంగా ఆలోచించాడు. తనకు చదువురాదు. వృత్తి విద్య అసలేరాదు. కొంచెం హస్తలాఘవం మాత్రం అబ్బింది. అందులో సింహాద్రికి పెద్ద తప్పు కనిపించలేదు. లోకంలో కొందరు కనిపించే దొంగలు. కొందరు కనిపించని దొంగలు. ఎవడి స్వార్థం వాడికి దొంగతనం నేర్పుతున్నది. స్వార్థంలేని పెద్ద మనిషి ఎవడు?

ఒక నిర్ణయానికి వచ్చి, లేచివచ్చిన నెల రోజులకు మొదటిసారిగా సింహాద్రి దొంగతనం చేశాడు. బుడిగి ఆకలి తీరింది. మొగుడు ఎలా సంపాయిస్తే తన కెందుకూ అనుకొన్నది. కానీ వోసారి దొంగతనం చేస్తూ చేస్తూ వాడు పట్టుబడినప్పుడు అది విపరీతంగా భయపడిపోతూ, "మావా! మావా! వద్దు మావా! ఆకలితో అయినా చద్దాం. దొంగలుగా మాత్రం బతకొద్దు" అన్నది పోలీసుల మధ్య గంభీరంగా నిలబడ్డ సింహాద్రి కాళ్ళమీద పడుతూ. సింహాద్రి మెల్లగా వంగి, బుడిగి బుజాలను పట్టుకుని లేవనెత్తి తన దగ్గరకు తీసుకున్నాడు. "భయపడమాకే! తొందర్లోనే వస్తా" అన్నాడు. అలా అంటున్నప్పుడు వాడి గొంతులో ఏదో అడ్డుబడినట్టయింది.

వాడి బ్రతుకే అట్లా రావటం పోవటం అయింది. వచ్చినప్పుడు ఎండలో తిరిగేవాడు. గోదావరి గాలి పీల్చుకునేవాడు. బుడిగికి తిండి పెట్టేవాడు. శారీరకమైన వాంఛలను తీర్చేవాడు. అలవాటుపడ్డ బుడిగి అతని పనులకు అడ్డు చెప్పడం మానుకొంది. వియోగం వాళ్ళను మరింత దగ్గరకు చేర్చేది. వాళ్లిద్దరూ ఒకటైన తర్వాత, మూడోసారి వాడు జైల్లోకి వెళ్లేటప్పుడు "మావా! ఈసారి నువ్వొచ్చేసరికి ఇంట్లో మనిద్దరమే కాదు ఉండేది!" అన్నది సిగ్గుతో కనురెప్ప క్రిందికి వాల్చుతూ దొంగ నవ్వును పెదాల్లో దాచుకుంటూ.

"అయితే పుట్టబోయే బుల్లోణ్ణి జాగర్తగా చూసుకో. రెక్కలు కట్టుకు ఎగిరొస్తా జైటి రాగానే" అన్నాడు. "కాదు, బుల్లిది." బుడిగి సావురంగా అంటున్న మాటలు వాణ్ణి విననీయకుండానే పోలీసులు సింహాద్రిని జైలుకు తీసుకు వెళ్ళిపోయారు.

నడుస్తూ ఆలోచించుకుంటున్న సింహాద్రికి కూతురు సీతాలు జ్ఞాపకం వచ్చింది. దానిమీదకు పోయిన ఆలోచనలను వెనక్కు తీసుకోవడం వాడికి కష్టమైంది. "గొప్పోరి ఇంట పుట్టాల్సిన పిల్ల. లక్ష్మీదేవిలాంటిది. నా కొంపన పడ్డది" అన్నని దాని రూపం వాడి కళ్ళముందు కన్పించింది.

వాడు జైలుకు వెళ్లేటప్పుడు సీతాలుకు జ్వరం కాస్తోంది. "ఎట్లా ఉందో నా తల్లికి." సింహాద్రి హృదయం ప్రేమతో గిజగిజలాడిపోయింది.

"మా నాన్న నెందుకు పట్టుకెళ్తారు? వదిలి పెట్టండి." అన్నది సీతాలు, క్రిందటిసారి సింహాద్రిని పోలీసులు పట్టుకెళ్తున్నప్పుడు వాళ్ళ కాళ్ళ కడ్డం పడుతూ, కోపంతో వణికిపోతూ.

"ఎందుకా?" ఒక పోలీసు లాఠీ ఝూడిస్తూ అన్నాడు. "దొంగతనం చేసినందుకు."

ఆ మాట సీతాలుకు అర్థం కాలేదు. తండ్రి వేపు చూసింది. సింహాద్రి మొట్టమొదటిసారిగా తప్పు చేసినట్టుగా సీతాలుకు సమాధానం చెప్పలేక మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు. సమాధానం లేక, పోలీసులు తండ్రిని పట్టుకువెళ్ళడం చూసి, సీతాలు బిగ్గరగా ఏడ్వడం మొదలెట్టింది. ఆ ఏడుపు సింహాద్రి చెవుల్లో లావాలా ప్రవహిస్తోంది. "ఛా! ఛా! పిల్ల పెద్దదౌతోంది. ఇహ దొంగతనం చెయ్యకూడదు" అనుకున్నాడు పోలీసుల మధ్యనున్న సింహాద్రి.

రోడ్డుమీద నడుస్తోన్న సింహాద్రికి అదంతా జ్ఞాపకంవచ్చింది. "దొంగతనం చెయ్యకూడదూ?—" అతనిలో ప్రశ్న. "చిన్న చేపను పెద్ద చేప మింగుతుంది. ఇది అంతే."

కాలేజీ దాటి, కూడలిదాటి, సీతంపేట వైపుగా మలుపు తిరిగాడు సింహాద్రి. ఆలోచించుకుంటూ మలుపు తిరగటంలో పదేళ్ళు దాటని పసిపిల్ల కొకతెకు ఢీ కొట్టాడు. ఢీకొట్టి వెనక్కి అడుగు వేశాడు. ప్రక్కనే మెరుస్తూ రూపాయిబిళ్ల కనబడింది. అనుకోకుండా దానిమీద కాలువేసి దాచి పెట్టి, తను ఢీ కొట్టిన అమ్మాయివైపు చూశాడు. ఆ అమ్మాయి కంగారు కంగారుగా "రూపాయి, రూపాయి పడిపోయింది" అంటూ ఆ సందె చీకట్లోనే అటూ ఇటూ వెతకడం మొదలు పెట్టింది. ఆ అమ్మాయి కళ్ళలో నీళ్ళు పేరుకుంటున్నాయి. గొంతు భయంతో, దుఃఖంతో పూడుకుపోతున్నది. "రెండు రోజుల్నించీ అన్నంలేదు. అదీ మా అమ్మ వండలేదు. దొరగారు పెట్టిన చద్దన్నమే నాకు పెట్టి తను తినకుండా పూరుకొంది. బియ్యం లేవుట. మా అయ్య తీసుకు రాలేదుగా?— ఎక్కణ్ణుంచి వస్తాయి? ఇవ్వాళ దొరగారి ఇంటి నుంచి వస్తూ వస్తూ మా అమ్మే తీసుకొచ్చిందీ రూపాయ్. అదే నా కిచ్చి, బియ్యం తీసుకురమ్మంది" సింహాద్రికి ఆ పిల్ల మాట్లాడుతుంటే సీతాలు జ్ఞాపకం వచ్చింది. సీతాలు [illegible] మాట మాటా తుంచేసి ఎద్దుటివాళ్ళ గుండెల్ని పిండేస్తుంటది!!

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు.-......రూ 3-50.
యువతి :- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు.......రూ 3-50.
సంతానము.- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు.............రూ. 3-50.
పోష్టు ఖర్చులు చితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

ఉచితము ! ఉచితము !!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం అటుపైన కొన్ని రోజుల్లోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మందుఇవ్వబడును నకలునుచూచి మోసపోకండి. **Ashoka Treatment Centre, P. O. Katri Sarai (Gaya)**

అతిమూత్ర రోగులందరికి ఉచితసలహా

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A' M.)
P. O. Box No. 587 Calcutta-I.

జైలు

ఆ అమ్మాయికి నిస్సహాయత తెలిసినకొద్దీ భయం వేస్తున్నది. భయంతో గుండెలను చిక్కబట్టుకుంటూ, వచ్చే వచ్చే ఎక్కిళ్ళను బలవంతాన అపుకుంటూ మళ్ళీ మాట్లాడింది. "అయిదు కొట్లల్లో అడిగాను. లేవన్నారు. కోటగుమ్మం దగ్గరేదో కొట్టుందట. అక్కడిస్తున్నారట. అందుకని, అక్కడికని వెళ్తుంటే......" ఆశ చావక మళ్ళీ మళ్ళీ వెతుకుతోంది. "రూపాయి దొరక్కపోతే ఎట్లా? బియ్యం ఎట్లా కొనడం?" ఆ అమ్మాయి పడ్తున్న తపన చూసి, పోసి కాలికింద దాచి పెట్టిన రూపాయి బిళ్ళను ఆ పిల్లకు ఇచ్చేద్దామా అనుకున్నాడు. అనుకొంటూనే అడిగేశాడు. "రూపాయి దొరక్కపోతే ఎట్లా పిల్లా? మీ అమ్మ నిన్ను కొట్టుందా?"

ఆ అమ్మాయి అడ్డంగా తల వూపింది. "ఊహూ కొట్టదు. నేనంటే మా అమ్మకు ఎంతో ఇష్టం."

"మరి......?" సింహాద్రి ఏదో అడగబోయాడు. అడ్డుకుంటూ మళ్ళీ ఆ అమ్మాయే సమాధానం చెప్పింది.

"రూపాయి లేపోతే, బియ్యం కొనకపోతే, మా అమ్మకు, ఈ రాత్రికి, అన్నం ఎవరు పెడతారూ?"

ఈ మాట విని సింహాద్రి హృదయపు అట్టడుగు పొరల్లోవున్న మానవత్వం కొద్దిగా కదిలింది. ఆ రూపాయి ఇచ్చేద్దామనీ, ఇచ్చేయడమే మంచిదని, అనిపించింది. కానీ సీతాలు కళ్ళముందు మెదిలి ఆ యత్నం విరమించుకున్నాడు. "ఈ రూపాయిస్తే నా తల్లి ఎన్ని బొమ్మలైనా కొనుక్కుంటుంది!"

ఆ అమ్మాయి ఇంకా వెతుకుతూనే ఉంది. ఆ దుమ్ములో—ఆ రాళ్లలో, చీకట్లమధ్య సింహాద్రి ఉన్నట్టుండి కొంచెం పౌరుషంగా అన్నాడు. "వెళ్ళు వెళ్ళు. చీకటి కూడా పడ్డది. ఇంకా ఏం వెతుకుతావ్? వెళ్ళి మీ అమ్మను ఇంకో రూపాయి ఇమ్మను." అతనికీ తెలుసు, వాళ్ల అమ్మ ఇంకో రూపాయి ఇవ్వలేదని. ఆ పిల్ల జాలిగా చూసింది. సింహాద్రి కళ్లల్లో విసుగు, కోపంగా మారుతోంది. "వూ! చెప్తుంటే వెళ్లవే?" అన్నాడు కఠినంగా. ఉలిక్కిపడి, సింహాద్రివేపు చూసి, ఆ కళ్లల్లోని రక్తపుజీరకు కారణం తెలుసుకోలేక ఆ పిల్ల అయిష్టంగానే అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది. అల్లంత దూరం ఆ పిల్ల వెళ్ళింతర్వాత, అటు, ఇటు చూసి ఒక్కసారిగా వంగి, కాలిక్రింద అణచి పెట్టిన రూపాయి బిళ్లను చేతికి తీసుకుని, లాల్చీ జేబులో వేసుకుని ఇంటివేపుగా నడవడం ప్రారంభించాడు సింహాద్రి. అతని మనస్సును రెండుగా విడగొట్టి ఒక భాగాన్ని సంతృప్తీ, రెండవ భాగాన్ని అసంతృప్తీ రాజ్య మేలుతున్నాయి.

అతనికి ఎంతో హుషారుగా ఉంది. "భలే బోణీ!" అనుకున్నాడు. అతనికి దీపకాంతిలో స్నానం చేస్తున్నట్లనిపిస్తోంది. గోదావరిమీదినుంచి పరుగెత్తుకు వస్తున్న చల్లనిగాలి అతని నరాల్లోకి ప్రాకి వాటిని ఉద్రేక పరుస్తోంది. కోటిలింగాల రేవుదాటి, వెదుళ్ల అడితిబదాటి మరికొంచెం ముందుకువెళ్ళి ఓ రేకుల గదిముందు నిలబడ్డాడు. రేకు తలుపులు మూసిఉన్నాయి.

"సీతాలూ— వోసీతాలూ!" అన్నాడు ప్రేమగా. ఎవ్వరూ పలకలేదు. తలుపుమీద చప్పుడు చేస్తూ "బుడిగీ!" అన్నాడు అధికారంగా. ఎవ్వరూ స్వాగతం చెప్పలేదు. తలుపులు నెట్టాడు. అవి మెల్లగా విడివడ్డాయి.

ఇంట్లో వో మూల చినిగిపోయిన చాపమీద పిల్లది ప్రాణంలేని కట్టెలా పడి ఉంది. 'అమ్మలూ..' అంటూ పరుగెత్తుకువెళ్ళి పిల్లదాని తలను వళ్లోకి తీసుకున్నాడు.

సీతాలుకు జ్వరం కాలిపోతోంది. నుదుటి మీద చెయ్యివేసి చూశాడు. చెయ్యి చురుక్కుమంది. ఉండి ఉండి పిల్ల ఉలిక్కిపడుతోంది. "కొట్టొద్దు. కొట్టొద్దు. నే దొంగనుకాదు" అంటోంది.

"అమ్మలూ! బొమ్మలు కావాలన్నావు. డబ్బులు తెచ్చాను. ఎన్ని కొనుక్కోనచ్చో!" సీతాలు కళ్ళు విప్పిచూడలేదు. మన లోకంలో లేనట్టు పడి ఉంది. చిక్కి శల్యావశిష్టమై దీనంగా కన్పిస్తోంది. పరికిణీకి బదులు వంటికి ఏదో పాత గుడ్డ చుట్టబడిఉంది. దాని ఒంట్లోవున్న నిగనిగ ఎక్కడికి పోయిందో సింహాద్రికి తెలిలేదు. అట్లాగే చూస్తూ కూచుండిపోయాడు.

"వచ్చావా మావా!" వెనగ్గా బుడిగి కంఠస్వరం—పోగొట్టుకొన్నదేదో దొరికినంత సంతోషంగా. "హాసి—నువ్వటే?!" సీతాలు తలను మెల్లగా ప్రక్కకు తప్పించి, లేచి నిలబడి పరుగెత్తుతున్నట్టుగా ముందుకు నడిచి భార్యను కావలించుకొన్నాడు. బుడిగి చెంపలమీదుగా నీళ్లు కారిపోతున్నాయి.

"ఎన్నాళ్ల కొచ్చావ్ మావా?"

"రెన్నాళ్లే కదుటే?"

"నీకు రెన్నాళ్లూ, నాకు రెండేళ్లూ."

"వచ్చేసేను కాదే?"

సింహాద్రి మెడచుట్టూ చేతులువేసి దగ్గరకు లాక్కుంది బుడిగి. "ఈ రెన్నాళ్లూ ఎన్ని బాధలు పడ్డాననీ. కూడే దొరకనేదు మావా? పిల్లదాని కూడా నస్తే ఉంచాను. జొరం కాస్తే..." బుడిగి గొంతులో దీనత్వం. కళ్లల్లో నీడలు. "ముందు మందట్రా మావా! అదే పోదా అని నస్తాయించాను. పొద్దుటికి అన్నోమారిలా పెద్దదైంది. ఆ డాక్టరుబాబు నిజంగా దేముడు, ఇది జొరం అని సెప్పి, అట్టా సీటీరాసి, గొట్టాలట్రా అన్నాడు"

కొంత విని కొంత వినకా, లాల్చీ జేబులోకి చెయ్యి పెట్టాడు సింహాద్రి. రూపాయిబిళ్ల కన్పించలేదు. ఖంగారుపడి జేబులు గాలించాడు. చేతులు బయటకు వచ్చాయి.

రంగులు మారిపోతున్న మొగుడి మొహం వంక చూస్తూ "ఏటి మావా!—ఎతుకుతున్నావ్?" అన్నది బుడిగి ఉండబట్టలేక.


"డబ్బులే!"

"ఎక్కడివి?"

"ఓ పిల్లదాని దగ్గర కొట్టేసినా"

"ఓ దొంగ సచ్చినాడు ఇట్టాగే అని మన పిల్లదాన్ని సంపేసినాడు మొన్న. అప్పట్నుంచే

54 వ పేజీ చూడండి



సౌందర్యమునకై
సౌందర్య సాధన!

లక్మె


ఉదయము లక్మె వానిషింగ్ క్రీమ్ రాసుకోండి...

మరియు దినమంతా సౌందర్యముగా తయారై వుండండి. లక్మె వానిషింగ్ క్రీమ్ మీద పౌడర్ చాలా సేపటి వరకు కూడ అద్దుకొని వుండును. ఇందువల్ల మీ ముఖము దినమంతా అందముగాను, కోమలముగాను వుండును.

...మరియు రాత్రి లక్మె కోల్డ్ క్రీమ్!

మీరు విశ్రాంతిగా నిద్రిస్తారు. లక్మె కోల్డ్ క్రీమ్ వల్ల 'మేకప్' మరియు రోమ రంధ్రముల మీద వున్న ధూళి కణములు వదలిపోవును చర్మము కొరకు ఉపయోగకరమైన నూనెలతో తయారైన లక్మె కోల్డ్ క్రీమ్ మీ ముఖచర్మమును కోమలముగాను, ప్రకాశవంతముగాను వుంచును.

ప్రత్యేక కానుక : శృంగారము, సౌందర్యము పెంపొందించు కొనుటకై ఇంగ్లీషులో వ్రాయబడిన చిన్న పుస్తకమును ఉచితముగా పొందండి.
ఈ అడ్రసుకు వ్రాయండి. లక్మె లిమిటెడ్, బొంబే హౌస్, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి 1.



అరుణ గొంతుదగ్గర చెయ్యిపెట్టి చూశాడు రంగనాథం "అబ్బ!" అని చెయ్యి తీసాడు. అరుణ వళ్లు జ్వరంతో కాలిపోతోంది.

"ఇదిగో! ఇవాళ దీనికి [illegible]?" వంటింటిలోంచి వస్తున్న భార్య అనసూయను చూస్తూ అన్నాడు రంగనాథం.

"మరి నీరసంగా ఉంది. కాస్త కాఫీ పట్టించాలి!" అంది అనసూయ.

"పాలువచ్చాయా ఇంట్లో?" [illegible] అడిగాడు.

"లేవండీ!"

"పోనీ డబ్బులుంటే ఇవ్వు హోటలుకెళ్లి కాస్త కాఫీ పట్టుకొస్తాను" అన్నాడు రంగనాథం అరుణ దగ్గర్నుంచి లేస్తూ.

"డబ్బులేం లేవండీ!" అనసూయ అంది.

"లేకపోతే ఎలా? కాఫీ అన్నా పట్టించకపోతే జ్వరం ఎక్కువవదూ? రాత్రి [illegible] ఏమీలేదు [illegible] — నిన్న మధ్యాహ్నం గుప్పెడు కాస్త ఎంగిలి చేసింది" అరుణ ప్రక్కనే కూర్చుని తల నిమురుతూ అన్నాడు.

"ఉండండి! రాజమ్మగార్ని అడిగొస్తాను!" అంటూ వెళ్లిపోయింది అనసూయ.

[illegible] అడగటం కాకపోతే [illegible] అనసూయ దగ్గ ఎక్కడుంటాయి డబ్బులు? రంగనాథానికి బాధేసింది.

ఎనిమిదేళ్ల అరుణ మొహం నీరసంతో పీక్కుపోయింది. మెల్లగా మూల్గింది అరుణ. రంగనాథం చాపమీద పడుకున్న అరుణని వత్తిగిలి పడుకోబెట్టాడు.

—"విధవ పిల్లలతో [illegible] తిరక్కుండే ... తిరక్కుండే అంటే తిరిగి ప్రాణంమీదికి తెస్తారు" విసుక్కున్నాడు లోలోపల రంగనాథం.

లేచి వంటింట్లోకివెళ్లి గ్లాసెడు నీళ్ళు [illegible] [illegible] ఒకటే వేసుకున్నాడు.

'హోటల్‌కి [illegible], పెద్దాళ్ళు [illegible] దూరమైనా [illegible]' [illegible] రంగనాథం.

[illegible] రంగనాథం [illegible] పాక [illegible] తీసుకున్నాడు. రంగనాథానికి ఇప్పుడు జ్వరంతోవున్న అరుణ [illegible] కాకతురు. అరుణ తర్వాత [illegible] కుర్రాడు, ఓ చంటిపిల్లాడు. ఇదీ సంతానం.

పాకకి పదిహేను ఏళ్లు వెళ్లినప్పటికీ ఇల్లుగల్లా[illegible] దాని మొహం చూడనైనా చూడడు. ఆ పాక గొప్పతనం వర్షాకాలంలోగాని తెలియదు. వర్షాకాలంలో— వర్షం ఇంటా బయటా కూడా

ఒకేలా కురుస్తుంది పక్షపాతం లేకుండా. 'పాక కప్పించవయ్యా బాబూ!' అని రంగనాథం చాలా సార్లు మొత్తుకున్నాడు.

ఇల్లుగల్లాయన అప్పటికి 'ఊఁ' అని ఊరుకునేవాడు. ఇంకా గట్టిగా అడిగితే మళ్ళా ఇంకో ఇల్లు చూసుకోమంటాడేమో అని రంగనాథం భయం.

"ఇదుగోండి! పావలా ఇచ్చింది. కాఫీ, రొట్టె పట్రాండి!" అంది అనసూయ భారతమ్మగారి దగ్గర్నించి అప్పుగా తెచ్చిన పావలా రంగనాథం చేతులో వేస్తూ.

రంగనాథం పాక బయటికొచ్చాడు. ప్రక్కనే వున్న చెప్పుల్లోకి కాళ్ళు పోనిచ్చి రోడ్డుమీదకు నడిచాడు.

వడగాలి విసురుగా వీచింది—రంగనాథం చెవుల గుండా. ఆ బాధకి కళ్ళు మూసుకున్నాడు. రంగనాథం. 'అబ్బ!' గొడుగున్నా బాగుండేది అనుకున్నాడు.

తన జీవితంలో ఎప్పుడైనా గొడుగొకటి కొనగలడా? ఏవో మరి! అది తనకు మించిన పని. ఏమిటో వెధవ జీవితం. ఇది అంతం అయే వరకూ ఇలా ఏడుస్తూ బ్రతకాల్సిందే—విసుక్కున్నాడు రంగనాథం.

తనూ చదువుకున్నాడు. చదువున్నవాళ్ళు బడిపంతులయ్యాడు. తన పెళ్లి చూసి హాయిగా కన్నుమూశారు తల్లి దండ్రులు. అసలు వాళ్ళే అదృష్టవంతులు.

చదువుకునే రోజుల్లో తన కెన్ని ఆశలుండేవి? అవన్నీ ఇప్పుడూ ఉన్నాయి. కాని అవన్నీ తీరనివి. అవి తీరకపోతే జీవితమంతా బాధగా భారంగా ఉంటుంది. ఇప్పుడలాగేఉంది. తనకు తెల్సు, ఇక ముందు కూడా తన జీవితం బాధగా, భారంగా ఉంటుంది.

తనకి చాలా కోరికలున్నాయి. కాని అనసూయ! కేవీ ఉన్నట్టనిపించవు! ఎందుకుండవూ? ఉంటాయి కాని నా మొహంచూసి అవన్నీ తనలోనే అణచి పెట్టుకుంటుంది. దానికిమాత్రం తెలీదూ? తను బంగారుపామికాడని, కొత్త బడిపంతులు మాత్రమే అని. తనకో మంచి పంచె, తొక్కా, అనసూయకో మంచి చీరె, జాకెట్టుగుడ్డ, పిల్లలకు కొత్తా గుడ్డలూ కొందామనుంటుంది. కాని ఎలా తీరుతుంది—ఈ బడిపంతులుకో అంత పెద్ద కోరిక?

మొన్న శ్రీరామనవమికి పక్కింటి భారతమ్మ గారింటిల్లిపాది చక్కటి కొత్త బట్టలు వేసుకొని దక్కగా పండగ చేసుకున్నారు. ఆ రోజునే అనసూయ నావి, తనవి, పిల్లలవి గుడ్డలు ముందేసుకొని చిరిగిన చోటల్లా కుట్టింది. ఆరోజు జ్ఞాపకం చేసుకుంటే విజంగా ఏడుపొస్తుంది. రంగనాథం దుఃఖం వణికింది.

వెధవ జీవితం తనది. కన్న కూతురికి జ్వరం వస్తే కాఫీ కూడా పోయలేని స్థితి తనది. ఇక డాక్టరు ఇంటికివెళ్లి మందులేం ఇప్పించగలడు తను? పాపం అనసూయే కషాయాలతో, వాటితో, వీటితో రోగాల్ని తగ్గించేస్తుంది. పాపం అనసూయ పూర్వజన్మలో ఏం పాపం చేసుకుంటే ఈ జన్మలో తనతో దరిద్రం అనుభవిస్తుంది!

కుడికాలు చెప్పు తెగగానే ఆలోచనలు ఆగిపోయాడు రంగనాథం. తెగిన చెప్పువంక చూసాడు. ఓ క్షణం.

'పాత చెప్పులు తొగకేం చేస్తాయి' అనుకుంటూ వంగి చెప్పును చేతులోకి తీసుకున్నాడు. భూమి మీదున్న కుడికాలు చుర్రుమంది. రంగనాథం బాధతో చెప్పు జారవిడిచి కుడికాలు చెప్పుమీద పెట్టి నిల్చున్నాడు.

వడగాలి గట్టిగా వీచిందిసారి.

'ఇప్పుడు హోటలు కెలా వెళ్లడం. కాళ్ళు కాలుతాయే? వెధవ చెప్పు ఇప్పుడే తెగాలా? ఇప్పుడు నడవడానికి పనికి రాకుండా తెగిపోయింది చెప్పు. ఓ రెండు మేకులు చాలు దీన్ని బాగు పర్చడానికి.

'హోటలు ఇంకా చాలా దూరం ఉంది. ఈ రోడ్డు మలుపు తిరిగితేనేగాని పైరోడ్డు మలుపురాదు. మళ్లీ అక్కడ్నించి కాస్త పైకి పోవాలి హోటలుకి. అయితే ఎలా వెళ్లడం??'

రంగనాథం మొండిగా రెండు చెప్పులూ చేతో పట్టుకొని గ్లాసు ఇంకో చేతో పట్టుకొని నాలు

రాము : ఎక్కడికిరా వెళ్తున్నావు?

సోము : (కోపంతో) ఆత్మహత్య చేసుకోడానికి!

రాము : అయితే లాంతరు ఎందుకురా!

సోము : దారిలో పాములు, తేళ్లు కరుస్తాయని!

వై. శంకరయ్య (చికమూరు)

గడుగులు వేసాడు ముందుకి. నిప్పులమీద నడిచి నట్టుంది ఆ మట్టిరోడ్డుమీద. రంగనాథం కళ్ళ మ్మట నీళ్లొచ్చాయి. బాధతో ముందుకు నడు స్తున్నాడు. పళ్లు బిగబట్టాడు. పైరోడ్డుసబడి ఆ తారురోడ్డు దగ్గరికి వచ్చి అక్కడ ఓ దాబా నీడలో నిలబడి కళ్లనీళ్ళు తుడుచుకున్నాడు రంగనాథం. బాధగా పాదాలు రుద్దుకున్నాడు.

ఓక్షణం తారురోడ్డు వంక చూసాడు. తారు రోడ్డు ఎండకు కరిగి పల్లం వైపులకు పారుతోంది. ఈ తారురోడ్డుమీద ఆ హోటలుకి ఎలా చేరుకోడం? ఇక్కడే ఎంతసేపు ఇలా నుంచోడం?? చుట్టూ చూసాడు ఏదైనా తాడుముక్క దొరుకుతుందేమోనని. తాడు ఏదైనా దొరికితే తెగిన చెప్పును కుడికాలుకేసి కట్టేసి నడువచ్చుని రంగనాథం ఉద్దేశం. కాని తాడు ముక్క ఎక్కడా కనిపించలేదు. అలాగే పావుగంట నుంచున్నాడు రంగనాథం.

బాధతో మూలుగుతూ అరుణ రంగనాథం కళ్లముందు కనిపించింది. రాత్రినుంచి ఏవీ తిన లేదు అరుణ. జ్వరంవస్తే అన్నం పెట్టకూడదు. ఏ పళ్ళో, రొట్టో తినిపించాలి. కాని తను ఏ పళ్ళు కొనగలడు?? మొహంమీది చెమట తుడుచుకున్నాడు రంగనాథం.

రంగనాథం చుట్టూ చూసాడు మళ్లీ తాడు కాదుగాని, ఓ సందు చివర్న ఒకడు పందిరికింద కూర్చుని చెప్పులు కుడుతూ కనిపించాడు.

రంగనాథం చెప్పులు చేతో పట్టుకొని తారు రోడ్డు మీద గెంతుతూ వాడిని చేరుకున్నాడు గభాల్న చెప్పులు వాడి ముందు పడేసి "చెప్పు తెగి పోయింది కాస్త బాగుచెయ్యి!" అన్నాడు. రంగనాథం పాదాలకి కొద్దిగా తారు అంటుకొని బాధ పెట్టింది.

'వాడు' మెల్లగా తలెత్తాడు. నల్లని మొహంలో తెల్లటి మీసాలు, కొద్దిగా ఎర్రగా ఉన్నకళ్ళు, నల్లగా ఉన్న పళ్ళు, వాడి ఆకారం కొద్దిగా వికారంగానే ఉంది రంగనాథానికి.

రంగనాథానికి కాళ్ళు కాలుతుంటే అలాగే కదం తొక్కుతూ నుంచున్నాడు బాధగా. ఇక బాధని ఓర్చుకోలేక 'త్వరగా! ఆ పైగా చెప్పులు కాస్త ఇవ్వు. కాళ్ళు కాలుతున్నాయి' అన్నాడు.

'వాడు' మాట్లాడకుండా అక్కడ ఉన్న చెప్పుల్లోంచి తీసి ఓ జత ఇచ్చాడు. రంగనాథం వాటిని వేసుకున్నాడు. కాళ్ళు కాలడం మానేసాయి. రంగనాథానికి ఇప్పుడు హాయిగా ఉంది.

'వాడు' రంగనాథం చెప్పును బాగు చేయడం ప్రారంభించాడు.

చెప్పు కుట్టేసిం తర్వాత హాయిగా నడిచి వెళ్ళొచ్చు హోటల్కి. కాఫీ, రొట్టె తీసుకొని తొందరగా ఇంటికి వెళ్లి అరుణకివ్వాలి. అప్పుడు అరుణకు కొద్దిగా నీరసం తగ్గుతుంది. తర్వాత సాయంత్రానికల్లా జ్వరం తగ్గిపోతుంది. ఓ ఆడమ్మాయి కారు డ్రైవింగ్ చేస్తుంటే రంగనాథం చూస్తూ నిల బడ్డాడు— ఆ కారు కనుమరుగయే వరకు.

చెప్పుకు రెండు మేకులు కొట్టడానికి ఇంత సేపా ? అనుకుంటూ 'వాడిని' చూసాడు రంగనాథం.

విపరీతమైన ఆ వడగాడ్పుల్లో, ఎండల్లో, చినిగిన గొడుగు కింద కూర్చుని ఎంతో ప్రశాంతంగా చెప్పులు కుట్టుకుంటున్న 'వాడి'ని చూసి 'వీడికి' ఎండ అనిపించడం లేదు లాగుంది' అనుకున్నాడు. 'వాడి' చుట్టూ పాతటైరు ముక్కలు పాత చెప్పులు, ఒక చిన్నటి నీళ్లముంత, చెప్పులు కుట్టే సామాను, ఉన్నాయి.

'ఏమిటో చెప్పంతా కుడుతున్నాడు, రెండు మేకులు వేస్తే సరిపోయే దానికి' రంగనాథం వాడి పని వంక చూస్తూ ఆ ఎండలో నుంచున్నాడు.


'వాడు' రంగనాథం చెప్పును ఒక మేకుతో కొట్టి దానిని బయటకు లాగుతున్నాడు. దానిని బయటికి లాగి చూస్తే అది వంకర పోయింది. మళ్ళా మరో మేకు కొట్టాడు. అది మొదట్లోనే వంకర పోయింది. మళ్లీ పట్టుకారు లాంటి ఆయుధం పట్టి లాగాడు. కాని రాలేదు.

పావుగంట గడిచింది. 'వాడు' చెమటతో తడిసి పోయాడు. ఒక మేకు లాగటానికి ఇంతసేపు పట్టిందేం ? రంగనాథం ఆశ్చర్యపోయాడు. చివరికి మేకు లాగాడు వాడు. కాని చెప్పు కొద్దిగా తెగింది. మెల్లగా ఇక మాదిదారం పెట్టి కుట్ట సాగాడు.

నల్లులను చంపును

ఏ.జే.స బగ్సెలిన్-20

సాగ్‌సన్ కెమికల్ కో. మద్రాసు-21.



ఐటియాల్-3
ITEOL-3

అదర్శమైన అంటీసెప్టిక్

పిల్ల ఆతకును వీటిని, దేర్వానికి పోనిచేయదు, మచకలు పడనివ్వదు, ఆహ్లాదకరమైన వాసన కలది, ఐటియాల్ సూక్ష్మ క్రిముల బారినుంచి మిమ్ము కాపాడుతుంది. 115 సిసి., 454 సిసి. సీసాలలోను, 4.5 లీటర్ డబ్బాలలోను లభిస్తుంది.



TRADE MARK

ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, బెంగళూర్-3.

* మద్రాస్ సేల్సు డిపో: 35/37, అంబెట్టి పిళ్ళె, మద్రాసు-1.
* బెంగుళూరు సేల్సు డిపో: 71/4, బల్లాపుర శ్రీనివాసరావు వీధి
* ఆంధ్రప్రదేశ్ అమ్మకపు ఏజెంట్లు: మెసర్స్. మెంటిలాక్స్, సికిందరాబాదు
* హుబ్లి, కర్నాటకలకు అమ్మకపు ఏజెంట్లు: మెసర్స్. కర్నాటక్ & దక్షిణ్ ఏజెన్సీస్, హుబ్లి

కాడు

రంగనాథం ఇలా అనుకున్నాడు. "ఇప్పుడు పిల్ల వీపతో ఎంతో అడుగుతాడు. చెప్పు సుఖంగా ఉంటున్నాను. ఒకోసారి కదా, రాత్రికి అలా [illegible] ఇక మిగిలేది అలా. పేరు అలా దాటింది ? అప్పుడంతా అంటారు. [illegible] కొత్త దానికి ఏదో చేసారు— అన ప్రాణం తియ్యడానికి. ఇప్పుడు పిడ్డి [illegible] ఎలా ? ఒకటే మార్గం ఉదయం. పేరు అని [illegible] పెట్టడు. మొన్న [illegible] కుట్టించుకు [illegible] కాని [illegible], [illegible] కూడా [illegible]— ఆ చెప్పులు కుట్టించుకున్న రాత్రి.

[illegible] కూడా ఇక [illegible] [illegible]. లేకపోతే [illegible] ఇంటికి వెళ్ళే అక్కడ [illegible] : పంకి [illegible]. [illegible] [illegible] అనుకోవాలు. ఏ! [illegible] ?

[illegible] [illegible]. [illegible] ఎంత [illegible] [illegible]. [illegible] 'బాడు' [illegible]. [illegible] [illegible] [illegible] ఉద్దేశం లాగుంది.

[illegible] మొహం [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] చెప్పుకోవాలి. [illegible] [illegible].

[illegible] [illegible] ఇంటికి ఎలా వెళ్ళగలడు ? అక్కడ [illegible] [illegible]. [illegible] . . [illegible] ఎలా ఉండగలడు ? ఒకవేళ [illegible] ? రంగనాథం [illegible] [illegible].

[illegible] అయితే [illegible] [illegible] రంగనాథం.

'బాడు' [illegible] కట్టి రంగనాథం [illegible] ఉంటాడు. రంగనాథం ఆ చెప్పులు [illegible] చెప్పులు విడిచేసి.

"ఎంత ?" [illegible] రంగనాథం— [illegible] గ్లాసు గట్టిగా [illegible].

[illegible] లేచింది. [illegible] [illegible] కొట్టింది. [illegible] [illegible] ఇంటికు [illegible] [illegible].

'బాడు' కొద్దిగా [illegible] [illegible] పక్కకి [illegible] రంగనాథం వంక చూసి.

"అర్థలా బాబు!" అన్నాడు, నవ్వుతున్నట్లుగా.

ఎండ కొద్దిగా తగ్గినట్టుంది. పడగాలి [illegible] లేదు. రంగనాథం వాడి వంక ప్రేమగా చూసాడు. మెల్లగా జేబులోంచి [illegible] తీసి,

"[illegible]" అన్నాడు— [illegible], ★

చికిత్సల అపోహలు - 4

డేవిడ్ ఎత్రిక్

[illegible]గా ప్రజలకి వస్తున్నా, 'కొరోనరీ త్రోంబో సిస్' అంటారు. ఇది వింటుంటే 'వ్యాధి' కాదు! [illegible]లు, అధికారులు, కళాకారులు— అందరూ దీనికి లోనవుతారు.

అసలు కొరోనరీ థ్రోంబోసిస్ అంటే ఏమిటి?

రక్తనాళాలలో కొవ్వు పదార్థాలు పేరుకుంటాయి. ఇవి రక్తం సరిగ్గా పారకుండా చేస్తాయి. రక్తం 'ధార' మరీ సన్నగా అయిపోవటంతో ఆ ధార గడ్డ కట్టుకుపోయే ప్రమాదం ఉంటుంది. గుండె దగ్గర రక్తనాళంలో రక్తం ప్రవహించక గుండె లోని కండరాలు కొన్ని మరణిస్తాయి. ఇదే కొరోనరీ థ్రోంబోసిస్ అంటే.

నేటి నాగరిక ప్రపంచంలో క్యాన్సర్ తర్వాత ఇదే ఎక్కువ మందిని బలిగొంటుంది. రోజురోజుకీ దీనికి బలి అయ్యే వారి సంఖ్య ఎక్కువ అవుతూ వస్తోంది. బ్రిటన్‌లో 45—60 సంవత్సరాల మధ్య మరణించేవారిలో ఏడింటికి ఇద్దరు ఈ వ్యాధి తోనే పోతారని తెలుస్తోంది.

ఆధునిక వైద్య శాస్త్రం ఇంకా ఈ వ్యాధి కారణం కాని, దానికి పూర్తి చికిత్స కాని కనిపెట్టలేదు. తిండికీ, కొరోనరీ థ్రోంబోసిస్‌కి సంబంధం ఉందని కొందరి అభిప్రాయం. అయితే ఈ సిద్ధాంతానికి పూర్తి రుజువులేదు.

మందులతోనే ఈ రోగాన్ని నయం చెయ్యాలి. బాగానే ఉంది, కాని అసలు రాకుండా చూడటం ఎలా? ఇది తేలిక పనికాదు. ఇది సాధించటానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు.

వ్యాధి లక్షణాలు

రొమ్ములో భరించరాని బాధ, కొన్నిసార్లు ఎడమ చేతిలోకి కాని, మెడ ఎడమ భాగంలోకి కాని వ్యాపించే బాధ— ఇవి ఈ వ్యాధి ముఖ్య లక్షణాలలో కొన్ని.

వస్తే వెంటనే ఏంచెయ్యాలి?

వెంటనే విశ్రాంతి తీసుకుని, డాక్టరుకి కబురు చేయాలి. ఏ శ్రమ అలసట కలిగినా మరణం సంభవించవచ్చును.

సాధారణంగా ఏ వయస్సులో వస్తుంది?

కొన్ని సంవత్సరాల క్రితం ఇది [illegible] వస్తుంది [illegible] కాని చేయి [illegible] ఉండేవారికి [illegible] కొరోనరీ థ్రోంబోసిస్ [illegible] [illegible] అనారోగ్యం, నిశ్చలంగా, అత్యుత్సాహం [illegible] లాటి వాటిలు.

వస్తే నయం అవుతుందా?

చాలాకేసులలో మందికి నయం అవుతోందని నిపుణులు చెప్పుతున్నారు.

చికిత్స ఏమిటి?

రక్తం గడ్డ కట్టుకు పోకుండా చేసే మందులు వాడటం, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే ఆహారాలు తినటం, పూర్తి విశ్రాంతి, ఇవే నేటి చికిత్సకి ఆధారాలు.

పరిశోధన క్రమం ఎలా ఉంటోంది?

"ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా జరుగుతోంది," అని ఒక పరిశోధకుడు చెప్పాడు. "అమెరికాలో సమూహ పద్ధతి మీద పరిశోధన జరుపుతున్నారు. ఒక సమాజంలో అందరినీ కొన్ని సంవత్సరాలపాటు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. థ్రోంబోసిస్ వచ్చిన వారి చరిత్రని క్షుణ్ణంగా అనుశీలించి— వారి భోజన పద్ధతులు, బరువు, ధూమపానం అలవాట్లు వీటిని అనుశీలిస్తే తర్వాత— కారణం ఏమయి ఉంటుందో ఊహించటానికి ప్రయత్నిస్తున్నారు.

"బ్రిటన్‌లో ముఖ్యంగా 'క్లోరెస్ట్రాల్' మీద పరిశోధనలు జరుపుతున్నాము. క్లోరెస్ట్రాల్ (Chlorestrol) రక్తంలో ఎలా ఏర్పడుతుంది అనే ప్రశ్నకి సమాధానం కోసం వెతుకుతున్నాము. క్లోరెస్ట్రాల్ రక్తనాళాల లోపల రక్త ప్రవాహం తగ్గేట్టు చేస్తుంది. దేహంలో ఇది ఎలా ఏర్పడుతుందనే సమస్య మీద పరిశోధన జరుపుతున్నాము.

"ఎటువంటి ఆహారం తింటే తగ్గుతుందో చూసి అటువంటి ఆహారం తినిపించటానికి ప్రయత్నాలు చేస్తున్నాము."

నెత్తురు గడ్డ కట్టకుండా ఆపే మందులు కొన్ని సంవత్సరాల పాటు ఇచ్చి కొరోనరీ థ్రోంబోసిస్ రాకుండా చేద్దామని చూస్తున్నారు. ఇక్కడి శాస్త్రజ్ఞులు.

నెత్తురులో ప్లేటలెట్ (Platelet) లనే కణాలు ఉంటాయి. ఇవి ఒక దాని కొకటి అంటుకుని థ్రోంబోసిస్‌ని కలిగిస్తాయి. కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారం తిన్న వెంటనే ఇవి [illegible] కాంతి పరిశోధన [illegible]లు చేస్తున్నారు.

రక్తంలోనే 'ఫైబ్రిన్' అనే పదార్థం ఉంటుంది. నెత్తురు గడ్డకట్టటానికి ఇదే కారణం. దీని కరిగించే మందు పేరు ఫైబ్రినోలిసిన్. థ్రోంబోసిస్ రాగానే ఈ మందునిచ్చి చూస్తున్నారు అమెరికాలో.

అయితే, కొరోనరీ థ్రోంబోసిస్ వచ్చినప్పుడు గుండె కండరాలలో కొన్ని భాగాలు చనిపోతాయని చెప్పాను— ఆ చనిపోవటం అతి త్వరగా జరుగుతుంది. ఒకగంట లోపల ఈ ప్రక్రియ పూర్తి అయిపోతుంది. హృదయం ఒకసారి దెబ్బతిన్న తర్వాత పూర్తిగా కోలుకోవటం అంటూ ఉండదు.

'కుమారిన్' అనే మందు ఉంది. దీనితో రక్తం ఘనీభవించకుండా చెయ్యవచ్చు. ఈ మందుని రెండు సంవత్సరాల పాటు తింటే (55 సం. ల లోపు వారయితే) రెండవసారి కొరోనరీ థ్రోంబోసిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయట.

వ్యాధి పీడితులు భోజనం విషయంలో జాగ్రత్త పడాలి. ఎక్కువ శక్తిని ఇచ్చే ఆహారమూ తినరాదు, వెన్న, పాలు, మాంసం మొదలయినవి తగ్గించాలి. సిగరెట్లు తాగటం తగ్గించాలి.

లావుగా ఉన్నవారు సన్నబడాలి. పొట్టిగా ఉన్న వారిలో కొరోనరీ థ్రోంబోసిస్ వచ్చినవారికన్నా మరణాలు రెట్టింపు అధికంట.

సిగరెట్ తాగేవారు థ్రోంబోసిస్ ప్రమాదానికి రెండురెట్లు ఎక్కువ గురిఅవుతారు— తాగని వారికన్నా అన్నమాట!

ఇది కొంతవరకూ వంశపారంపర్యంగా వస్తుందనే వాదనకి ఆధారం దొరకలేదు.

రక్తపుపోటు ఉన్నా ఇది త్వరగా రావచ్చు.

నెత్తురులో క్లోరెస్ట్రాల్ ఉంటే ప్రమాదం ఎక్కువే.

శాకాహారంలోని కొవ్వు పదార్థాలు మాంసాహారం వాటికన్నా తక్కువ ప్రమాదకరమయినట్టు పరిశోధనలు సూచిస్తాయి. (వనస్పతి వంటి వంట[illegible]ములో కృత్రిమ ఆహార పదార్థాలు చేరిస్తే ప్రమాదం తగ్గే సూచనలు కనిపించవని కొందరి అభిప్రాయం.)

వెనుక బడిన దేశాలలో కాకపోయినా [illegible] [illegible] దేశాల ప్రజల దేహాలలో కొవ్వు

Tata Perfumed HAIR OIL

అందమైన, సువాసనగల జుట్టు
కొరకు
టాటావారి హేర్ ఆయిల్స్
కోకోనట్ లేక కేస్టర్

తప్పక కోరండి

FARGO
ఫార్గో
నాణ్యతగల ఉత్పత్తులు

నమ్మకమైనవి
పొదుపు అయినవి
మరియు
నాణ్యతగలవి

ఉత్పత్తిదారులు:
ఫార్గో మెటల్ ప్రోడక్ట్సు
343-బి, ఘోడ్‌బందర్ రోడ్, బాంద్రా, బొంబాయి-50.

TEL./RPC

చికిత్సల అవధులు

ప్రెషర్ ఎక్కువగా ఉంటుంది. ఆధునిక ప్రపంచంలో జీవిత గమనం వేగంగా సాగిపోయి, వత్తిడి ఎక్కువగా ఉండటం చేత గుండెజబ్బు (కా. థ్రాం) కూడా ఎక్కువ అవుతుందంటారు. ఇది అంత నమ్మతగ్గ మాటగా కనుపించదు. బీద ప్రజలు కష్టపడినట్లు ధనవంతులు కష్టపడరు కదా? వత్తిడి ఎవరికి ఎక్కువ?

అందుకనే కొరోనరి థ్రాంబోసిస్‌ని కొందరు 'యజమానుల జబ్బు' అంటారు. 'డాక్టర్ల జబ్బు' అని కూడా అంటారు. ఈ రెండు తెగల వారిలోనూ ఇది అధికం. ఎందుకని? ఇద్దరూ శరీరానికి ఎక్కువ కష్టం కలిగించని జీవితాలు గడుపుతారు కాబట్టి. బస్ కండక్టర్లలో కన్నా ఇది బస్ డ్రయివర్లకే అధికంగా సంక్రమిస్తుంది కాబట్టి.

అసలు ఈ వ్యాధి పరిశోధనలో అర్థం కాని సమాచారం, లెక్కలు ఎన్నో బయట పడతాయి. మొత్తం మీద మాత్రం ఆహారానికే దీనిలో ఎక్కువ సంబంధం ఉండవచ్చు.

ఈ అభిప్రాయంతో కొందరు ఏకీభవించరు.

కొంత కాలం ముందు హాలండ్‌లో కొందరు క్రైస్తవ ఖైదీల మీద కొన్ని పరిశోధనలు జరిపారు; వీరిలో సగం మందికి మామూలు భోజనాలు పెట్టారు; తక్కిన సగం మందికి పళ్ళు, కూరగాయలు మాత్రం ఆహారంగా ఇచ్చారు. కాని ఇద్దరిలోనూ వ్యాధి పొడచూపే సూచనలు సమంగానే ఉన్నాయట.

"ఇదొక్కటే కదా ఆహారం— సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉన్నది. మొత్తం మీద ఆ సిద్ధాంతమే సరయిన దనిపిస్తుంది." అంటాడొక నిష్పక్షపాతి అయిన శాస్త్రవేత్త.

ఇది ఎప్పటికయినా కుదిరే వ్యాధేనా?

'కట్టిగా ఇటువంటి సన్నగిలం [illegible] ఉంటాడా' పైన చెప్పిన నిపుణుడు "కారణం ఇదమిత్థం స్పష్టంగా కనుక్కొంటే చికిత్స ప్రయత్నాలు సవ్యంగా జరుగుతాయి. గుండె ఒకసారి జబ్బు తింటే పూర్తిగా కోలుకోదు. అందుకనే నివారణ ఉత్తమం. దీనికి, రక్తనాళాలకి సంబంధించిన పరిశోధన చాలా జరగవలసి ఉంది. ఆహారాంతరంగా ఏదీ కనిపెట్టలేము. నిర్విరామ కృషే దీనికి సమాధానం.

"ఒకవేళ ఆహార పద్ధతులు మార్చవలసి వస్తే దానికి తగిన ప్రచారం చెయ్యటం చాలా అవసరం. అంటే, ఆస్పత్రి పత్రికలు ప్రజానీకానికి తెల్పాలన్న మాట!

"జంతువుల కొవ్వుకన్నా శాకాహారాల్లోని కొవ్వు మంచిది. ఇదంతా కొంత ఊహించి చెప్పేది. నిజం నిలకడ మీదనే బయట పడుతుంది. అంతదాకా శ్రద్ధతో పని చెయ్యటం అవసరం!" ఇవీ వాళ్ళు ఒక వైద్య పరిశోధకుడు చెప్పిన మాటలు.



గోధుమలతో రకరకాలు...

టి. ప్రభా కృష్ణమూర్తి

ఉత్తరాది వారు వాడినట్లు దక్షిణాదివారు గోధుమ అంతగా ఉపయోగించరు. అంతగా ఏమిటి అసలు ఉపయోగించరనే చెప్పొచ్చు. కారణం ఏమైనా—అలవాటులేకనో, వేడిచేస్తుందనే ఉద్దేశంతోనో—అదే ముఖ్య ఆహారంగా ఉపయోగించినా లేకపోయినా, మనంకూడ వరిబియ్యంతోపాటు గోధుమకూడ ఉపయోగించొచ్చు. అందులోను బియ్యం కరువుగాఉన్న ఈ రోజుల్లో ఇది మరీ ముఖ్యం. ఒదీకాక శీతకాలంలో గోధుమ ఉపయోగం శరీరానికి చాలా మంచిది కూడా. గోధుమని ఎన్ని రకాలుగానైనా ఉపయోగించొచ్చు.

గోధుమపిండితో రకరకాల రొట్టెలు, పూరీలు, గోధుమ రవ్వతో అనేక రకాల ఉప్మాలు, హల్వాలు ఇలా ఎన్నివిధాలుగా నైనా ఉపయోగించొచ్చు.

మొదట గోధుమపిండి చక్కగా, మెత్తగా వేయించి ఉంచుకోవాలి. అవసరమైతే అంతా ఒకసారే జల్లించి ఉంచుకోవచ్చు. జల్లించగా మిగిలిన పొట్టు పశువులకి ఆహారంగా ఉపయోగిస్తుంది. పాత్రలు కూడా తోముకోవచ్చు. ఆ పొట్టులో విటమినులు పోతాయనుకునేవారు, పిండి వేయించే ముందే గోధుమలు బాగా శుభ్రం చేయించుకుంటే జల్లించవలసిన అవసరం ఉండదు.

పరోటాలు, చపాతీలు, పూరీలు, పుల్కాలు వీటన్నిటికీ పిండి ఒకే రకంగా కలుపుకోవాలి. పిండిలో కొంచెం మెత్తటి ఉప్పు కలిపి నీళ్లలో బాగా కలపాలి. పిండి బాగా కలిసిన తర్వాత కొంచెం నెయ్యి కాని, నూనె కాని చేతికి రాసుకుని పిండిని ఇంకోసారి బాగా కలుపుతే మన చేతికి, గిన్నెకి అంటిన పిండి అంతా బాగా కలిసిపోవటమే కాక రొట్టెలు కూడా బాగా మృదువుగా వస్తాయి. పిండి ఎప్పుడూ బాగా వెడల్పుగా ఉన్న గిన్నెలో కలుపుతేనే మంచిది. బాగా కలపటానికి వీలవుతుంది. కలిపిన పిండిని మూతపెట్టి ఓ గంట నాననిచ్చి పూరీలు చేసేముందు మళ్లీ ఇంకోసారి రెండు చేతులతోను మెదాయించటం కాని, పీటమీద పూరీల కర్రతో బాదటం కాని చేయాలి.

పూరీలు:—చిన్న చిన్న నిమ్మకాయలంత ఉండలు తీసికొని పూరీల పీటమీద పల్చగా వత్తాలి. రేకుమీద కొద్దిగా నూనెవేసి, వేయికాని రెండు వైపులా అంటేలా వేసి కాల్చాలి.

ఈ పల్చగా వత్తిన పూరీలను రేకుమీద కాల్చకుండా మూకుడులో ఎక్కువ నూనె పోసి కాగిన ఆ నూనెలో రెండు మూడు చొప్పున వేయించుకోవాలి.

పుల్కాలు:—పల్చగా ఒత్తిన ఈ పూరీలనే నూనెలో కాల్చటం కాని, వేయించటం కాని చేయకుండా వట్టి రేకుమీద రెండు వైపులా కాల్చి, రేకు తీసి, నిప్పుమీద పెడితే పుల్కా పూరీలా చక్కగా బుసబుస పొంగుతుంది. వెంటనే రెండవ వైపు కూడ ఒకసారి నిప్పుని చూపి, కొద్దిగా నెయ్యి వేసి రెండు వైపులా అంటేటట్లు పోయాలి. నిప్పుమీద వేసినప్పుడు కొంచెం జాగ్రత్తగా గమనిస్తూ పొంగిన వెంటనే రెండవ వైపు నిప్పుకి చూపి తీసెయ్యాలి. ఏమాత్రం అశ్రద్ధగా ఉన్నా మాడిపోతుంది. ఇవి నూనె లేను, నేతిలేను వేగవు కనుక క్రొవ్వు పదార్థాలు తినకూడ దనుకునే స్థూలకాయులకి బాగా పనికివస్తాయి. స్థూల శరీరం తగ్గటానికి ఒక రకంగా ఉపయోగిస్తాయన్నమాట.

ఈ పుల్కాలనే ఇంకో రకంగా కూడా చేసుకోవచ్చు. పల్చగా ఒత్తిన పూరీలను వట్టి రేకు మీద కొంచెంసేపు కాలనిచ్చి ఏో చిన్న గుడ్డతో చుట్టూ మెమ్మదిగా నొక్కాలి. నొక్కిన ఒత్తిడికి పుల్కా చక్కగా బూరెలా పొంగుతుంది. రెండు వైపులా నొక్కి తీసేసి కొంచెం నెయ్యి రాయాలి.


ఏరకం పూరీలైనా, చపాతీలైనా ఏో వెడల్పు గిన్నెలోకో, అల్యూమినమ్ డబ్బాలోకో తీసి ఎప్పటి కప్పుడు మూత పెడుతూ ఉంటే వేడి చల్లారదు సరికదా, వేడికి మెత్తబడి చక్కగా ఉంటాయి. లేకపోతే చల్లారిపోయి గట్టిపడతాయి.

చపాతీలు :—దీనికి కొంచెం పిండి ఎక్కువ తీసికోవాలి. ఒక్కొక్క పూరీ పిండికి రెట్టింపు పిండి తీసుకుని ఉండలు చేసుకోవాలి. ఒక్కొక్క [illegible] కాని, నెయ్యి నూనె కలిపికాని (రెండూ ఒక గిన్నెలోకి కలిపి దగ్గర పెట్టుకోవచ్చు) రాసి మధ్యకి మడవాలి. మడిచినదానిమీద మళ్లీ కొంచెం నెయ్యి రాసి మధ్యకి మడిచి మళ్లీ వత్తాలి. మరీ పల్చగా కాకుండా, మరీ దళసరిగా కాకుండా ఉండేలా వత్తాలి. త్రికోణం ఆకారంలో వస్తుంది. చివరలు దళసరిగా లేకుండా, అంతా సమానంగా ఉండేలా వత్తి రేకుమీద నూనెలో కాని, నెయ్యిలో కాని కాల్చుకోవాలి. కేవలం నెయ్యి, నూనె కంటె రెండూ కలిపిన మిశ్రమం మైతేనే బాగుంటుంది. (కేవలం నేతిలో చేసినవి వేడిమీద బాగున్నా, చల్లారిన తర్వాత నెయ్యి తిరిగి పేరుకుని, చపాతీలు కూడ గట్టితనం వస్తాయి. కేవలం నూనెతో చేసినవి నూనె వాసన వస్తాయి.)

పరోటాలు :— వీటికి కూడా చపాతీలంత పిండి ఉండలే తీసుకోవాలి. మొదట పూరీలా వత్తిన తర్వాత నెయ్యి రాసి మధ్యకి మడువకుండా చక్కలు మడుస్తూ రావాలి. చుట్టూ చిన్నదైనా గుండ్రటి దళసరి పూరీలా తయారవుతుంది. అప్పుడు దానిని కొంచెం పలుచగా వత్తుకుని రేకుమీద నూనెలోనో, నేతిలోనో కాల్చాలి.

వెజిటబుల్ చపాతీలు :—వీటికి కాలీఫ్లవర్, కాబేజి, బంగాళాదుంప బాగుంటాయి.

కాలీఫ్లవర్, కాబేజి ఇవి బాగా విరివిగా వచ్చే



రోజులు. కాలీఫ్లవర్ శుభ్రంగా కడిగి, తడిని తుడిచేసి తెల్లగా ఉన్న పువ్వు భాగంలో మాత్రం సన్నగా తరుక్కొని ఉంచుకోవాలి. పైన పువ్వు భాగం చేత్తో పట్టుకుని కత్తిపీటమీద తరుగుతే సన్న సన్నగా సగ్గుబియ్యంలా వస్తుంది. ఆ సన్నటి పువ్వు చాలు చపాతీలకి. మిగిలిన భాగంతో కూర వండుకోవచ్చు. కాబేజీ అయితే లోపలి భాగంలో ఉన్న లేత ఆకుల్ని సన్నగా తరుక్కోవాలి. బంగాళాదుంప చెక్కుతీసి దాని సన్నగా తురగాలి.

పరోటాలు కాని, చపాతీలు కాని మామూలుగా వత్తి, నెయ్యి రాసిన తర్వాత ఈ తరిగిన ముక్కలు పల్చగా దానిమీద చల్లి, మధ్యకో, ప్రక్కలో మడచి, మళ్ళీ పల్చగా వత్తి రేకు మీద నేతిలో బాగా వేగనివ్వాలి. మామూలు చపాతీల కంటే ఇవి కొంచెం దళసరిగా ఉంటాయి కనుక వేగటం కొంచెం టైము తీసికొంటుంది. ఆవిరికి, వేడికి చపాతీతో పాటు లోపల ఉన్న ముక్కలు కూడా చక్కగా ఉడికి ఇవి తినటకు చాలా రుచిగా ఉంటాయి. గట్టి పెరుగు ఉంటే కొంచెం పెరుగుతో వంచుకుని తింటే కూడ చాలా రుచిగా ఉంటాయి. కూర ముక్కలు లోపలే ఉంటాయి కనుక ఈ చపాతీలకి ప్రత్యేకం కూర ఏమీ అక్కరలేదుకూడా.

గోధుమ నిల్వపూరీలు : గోధుమ పిండిలో తగినంత ఉప్పు, కొద్దిగా కారం, కొంచెం జీలకర్ర వేసి బాగా గట్టిగా కలపాలి. కొంచెంసేపు నానిన తర్వాత కొద్దిగా నూనె వేసి బాగా మెదపాలి. తర్వాత చిన్న ఉసిరికాయలంత ఉండలుగా చిదిపి, అటూ ఇటూ వత్తి నూనెలో బాగా ఎర్రగా వేగనివ్వాలి. ఇవి కరకరలాడుతూ అప్పచ్చులులా చాల రుచిగా ఉంటాయి. చాలా రోజులు నిల్వ ఉంటాయి. నూనె పీల్చవు కనుక ఎన్ని రోజులు నిల్వ ఉంచినా నూనె వాసనరావు.

అయితే ఇవి కొంచెం పిండికి ఎక్కువ అయినట్లు కనిపించినా, పిల్లలు పెద్దలు కూడా అదే పనిగా కరకరలాడించటంలో డబ్బాలు ఇట్టే ఖాళీ అయి పోతాయి.

గోధుమలడ్డు : గోధుమలు ఎర్రగా వేయించాలి. సేరు గోధుమలకి ఒకపావు బియ్యం కూడా వేరే ఎర్రగా వేయించాలి. రెండూ కలిపి మరలోకాని ఇంట్లో తిరగట్లో కాని మెత్తగా పిండి చేయించాలి. చక్కెరను కొంచెం ఎండలో పెట్టి మెత్తగా దంపుకోవాలి. అంత గోధుమ పిండిలోను, ఒకసేరే చక్కెర పొడి అంతా కలిపెయ్యకుండా రెండు వేరు వేరు డబ్బాలలో కాని, సీసాలలో కాని ఉంచుకొని, అవసరమైనప్పుడల్లా గోధుమ పిండి, సరిపడ చక్కెర పొడి కరిగిన నేతిలో కలిపి మినప పిండి ఉండలు లా చేసుకోవటమే. మినపపిండి ఉండలులా ఇవి నోరంతా అంటుకోవటం, కొంత తినగ పోవటం ఉండదు. అజీర్ణం చేస్తుందేమో, కడుపు పొంగుతుందేమో అనే భయం కూడ ఉండదు. కమ్మని సువాసనతో చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకి కూడా చాల ఆరోగ్య కరమైనవి. అయితే ఒక్క జాగ్రత్త— మినప పిండికి ఉన్నజిగి గోధుమకి ఉండదు కనుక ఉండ ఎంత గట్టిగా పిక్కి కట్టినా, చేత్తో తీసుకొని తినబోయేటప్పటికి విడిపోయి

వనితాలోకం

బట్టనిండా, క్రిందంతా పడిపోయే అవకాశం ఉంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, అందుకు కొంచెం జాగ్రత్తగా తినాలి. తినాలని చెప్పాలి. చుట్టాలొచ్చినా, స్నేహితులొచ్చినా అప్పటి కప్పుడు స్వీటు తయారయి పోతుంది.

గోధుమ హల్వా : హల్వా రేపు చేస్తామనగా ఈ రోజు రాత్రే నీళ్లలో నానబెట్టాలి. మర్నాడు సాయంత్రానికి నీళ్లు కొంచెం పులిసిన వాసన వస్తాయి. కనుక బాగా కడిగి గోధుమలు నీటిలో బాగా రుబ్బాలి. నీటిలో రుబ్బుతూ ఉంటే చక్కగా చిక్కని పాలువస్తాయి. గిన్నె పైన పల్చటి గుడ్డ వేసి ఈ వచ్చిన పాలని ఆ గుడ్డ మీదకి పిండాలి. పైన పిప్పి ఉండిపోయి క్రిందకి పాలు దిగుతాయి. మళ్ళా ఆ పిప్పిని నీటిలో రుబ్బాలి. అలా పాలన్నీ వచ్చేసేవరకూ (అఖరుకు పట్టే నీళ్ళులా వస్తాయి— అప్పుడిక ఆ పిప్పిని ఏ పశువులకో వెయ్యవచ్చు) రుబ్బి, గిన్నెలోని పాలని కదపకుండా కొంచెం సేపు ఉంచాలి. క్రింద బాగా చిక్కగా ఉన్న పాలు ఉండిపోయి, పైకి నీళ్ళు తేలిపోతాయి. మెల్లిగా గిన్నె కదల్చకుండా ఆ నీళ్ళని వంచి పారబోయాలి. ఓ కళాయిలో తగినంత చక్కెరకి కొద్ది నీటిని చేర్చి పాకం పట్టాలి. పాకం కొంచెంముదిరిన తర్వాత చేత్తో కలుపుతూ, మరో చేత్తో గిన్నెలోని చిక్కటి పాలని పొయ్యాలి. కొంచెం సేపటికి బాగా చిక్కపడుతుంది. ఓ కప్పు నెయ్యి తీసుకుని కొంచెం మైసూరుపాక్‌కి పోసినట్లు పోస్తూ, అడుగంటకుండా బాగా కలుపుతూ ఉండాలి. కొంచెం సేపటికి హల్వా గరిటకి, గిన్నెకి అంటకుండా తయారవుతుంది. చేత్తో పట్టి చూసినా కూడ చేతికి అంటదు. అప్పుడు దానిలో నేతిలో వేయించి ఉంచుకొన్న కిస్‌మిస్, జీడిపప్పు, పిడికొట్టి ఉంచిన ఏలక పొడి చేర్చి నెయ్యిరాసిన పళ్ళెంలోకి తీసి ముక్కలు కోయాలి. ఇది చెయ్యటం కొంచెం శ్రమ, డబ్బు కొంచెం ఎక్కువే అయినా చాలా రుచిగా ఉంటుంది. మంచి పుష్టికరమైనది. సరియైన పాకం వచ్చి సరియైన పాళ్లలో నేతిలో బాగా వేగినట్లయితే చాలా రోజులు నిల్వఉంటుంది. రంగు కావాలనుకున్న వారు మిఠాయి రంగు కొద్దిగా పాలలో కరిగించి గిన్నెలోని చిక్కని పాలలో కలపాలి.

గోధుమరవ్వతో ఉప్మా : రోజూ చపాతీలు పూరీలుతింటే మొహంకొట్టేస్తుంది. కొంచెంమార్పుకి ఉప్మా చేసుకుంటుండొచ్చు. గోధుమ రవ్వ ఉప్మాలు కూడ చాలారకాలు చేసుకోవచ్చు. గోధుమ రవ్వతో అన్నం వండుకోవచ్చు. బొంబాయిరవ్వ ఉండకట్టినట్లు ఇది ఉండకట్టదు. ఉప్మా చాల రుచిగా ఉంటుంది.

వెజిటబుల్ ఉప్మా: మామూలు ఉప్మా పోపు వేసిన తర్వాత (ఈ రకాల ఉప్మాలకి కొంచెం నూనె ఎక్కువ పొయ్యాలి), తరిగి కడిగి ఉంచుకున్న చిన్న బంగాళాదుంప ముక్కలు వేసి, [illegible] ముక్కలు కాని, కాబేజీకాని, కాలీఫ్లవర్ కాని, [illegible] కొంచెం వేగనిచ్చి సరిపడినన్ని నీళ్ళుపోసి [illegible] ఉప్పు వేయాలి. నీళ్ళు మరిగిన తర్వాత మామూలుగానే సరిపడినంత రవ్వ పోస్తూ బాగా కలపాలి. పిరు ఇదిన తర్వాత దింపి మూత పెట్టి ఉంచి, తినే ముందు పైన కొద్దిగా నెయ్యి వేసుకుంటే బాగుంటుంది. పైన చెప్పిన కూరల ముక్కలు ఏ ఒక్కటికాని, అన్నీ కాని, రెండు మూడు రకాలు కాని కలిపి చేసుకోవచ్చు. పచ్చని బఠాణీ గింజలు కూడ వేయొచ్చు.

టమోటా బాత్ : పైన విధంగానే పోపు వేసిన తర్వాత కడిగి తరిగిన టమోటా ముక్కలు వేసి కొంచెం వేగనిచ్చి, నీళ్ళు, ఉప్పు వేసి, రవ్వవేసి ఉడకనివ్వాలి. పైన కొంచెం నెయ్యి వేసి తింటే రుచిగా ఉంటుంది.

ఏ ఉప్మాకైనా ఎండుమిరపకాయలకన్నా పచ్చిమిరపకాయలే బాగుంటాయి. రుచికీ, అందానికీను.

రవ్వ పోసేటప్పుడు ఉండ కట్టకుండా ఒక గరిటతో కలుపుతూ పొయ్యాలి.

అల్లం ముక్కలు, కరివేపాకు మర్చిపోకండి.★

వనితావాణి

శ్రీమతి మగుణగారి 'ఆదివారం'గురించిన వ్యాసం నాలుభిమాన పంచికలో చదివేసరికి నాకు చాలా నిరాశ వేసింది. అందులో స్త్రీలకు యేమైనా సూచనలూ లేవు, పతితలకు ఉపయోగమూ లేదు. ఆమె తన దిన చర్యలను, వంటచెయ్యడం, శ్రీవారి చతుర్ముఖ పారాయణం, అతిథి వస్తే అయన గడ్డం పట్టుకో పోగా విదుల్చుకోవడం మొదలైన వాటి గురించి వ్రాయడంలోగల ఉద్దేశం ఆమెకే తెలియాలి. ఆది వారం ఉద్యోగస్తులైన మగవారికీ, ఆడవారికీ విశ్రాంతి దినమేగాని, గృహిణికి విశ్రాంతిదినం కానేకాదు. పిల్లలు స్కూళ్ళకి వెళ్ళకుండా యింటిదగ్గర వుండడంతో మామూలు రోజుల్లోకన్నా పండడి యెక్కువే వుంటుంది. అదీ అందరికీ తెలుసు. దయచేసి నా మాట నను సహృదయంతో అర్థంచేసుకోమని కోరుచున్నాను.

టి. లక్ష్మీ ప్రసన్న (జమ్మలమడుగు)

* * *

27—11—64వ తేదీ వారపత్రికలో ''వనితాలోకం'' శీర్షికలో ప్రచురించిన ''ఎంతమాట!'' (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్త ఆధారంగా) చదివి మూసవాళ్ళు అంతా ''ఆడదానిని (ముఖ్యంగా చదువుకున్న) నమ్మరాదురా''అన్న పంథుం పిపీవాలో పాటతో వ్యాఖ్యానించడానికి పూనుకున్నారు. అది నిజమే అంటూ తీర్మానింపబడినది. అంతే వారితో మీ రెంత వరకూ ఏకీభవిస్తారో?! ఇంకా యీ ''ఉన్నత విద్యః కుటుంబ జీవితంమీద దాని ప్రభావం'' ఎంతవరకూ ఎలావుంటుం విషయాలు పర్చేచేసే వారి వ్రాతలు [illegible] ఉంటువంటివి ప్రచురిస్తూ స్త్రీ జనాభ్యుదయానికి తోడ్పడతారని ఆశ.—

కాళిదాసు (పాలూరు)

* * *

[illegible]—11—64 వనితాలోకంలో ప్రచురించిన ''క్యాన్సర్‌సెల్లోకి'' చదువుతుంటే త్వరగా పెళ్ళి చేసుకుని తాతయ్యత్రిగారు వ్రాసినవన్నీ వండించి [illegible]ంది.

[illegible] (సికిందరాబాదు)

పుష్పలత సౌందర్య రహస్యం • లక్స్

నాచర్మసౌందర్యమునకు దివ్యమైనది!'



ప్రముఖమైన సినీమాతార పుష్పలత ఇలా చెప్పుచున్నది:
లక్స్ ఎంతో శుద్ధమైనది, ఎంతో సౌమ్యమైనది...దాని మీగడవంటి నురగ
నా చర్మసౌందర్యమునకు అద్భుతమైన గుణకారి. దాని పరిమళం
ఆకర్షణీయం. నా సౌందర్య పోషణలో ఎప్పుడూ లక్స్‌కు ప్రథమ
స్థానాన్నిస్తున్నాను. మీరు కూడా ఎందుకు అట్లా చేయగూడదు?



లక్స్ టాయిలెట్ సబ్బు • సినీమాతారలకు సౌందర్యము నిచ్చే సబ్బు

తెలుపులోను, నాలుగు పావెళ్ళ రంగులలోను వున్నది

హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి



శ్రీపతి

తీర్పు చెప్పిన రోజు

ఆకాశంలో బరువైన ఆషాఢ మేఘాలు ప్రియుని ముందర స్మృతుల్లా లేచి ఊట్లా వ్యాపిస్తున్నాయి. శిశువు బుల్లి చేతులతో గిలిగింతలు పెట్టినట్టు మాతృభక్తిలాంటి వర్షపు చలిగాలి పరవశం కలిగిస్తున్నది. వారం దివాలి క్రితం పడ్డ వర్షానికి పొలాలు నిండి అద్దాలై అనుభూతుల మేఘాలని తమలో చూపిస్తున్నాయ్. దానికి తోడు ఉదయం వర్షం పడింది. ఆ వర్షంతో పేదవాడి బ్రతుకులాగ గట్లు జారు జారుగా, బురద బురదగా అసహ్యంగా ఉన్నాయ్. అడుగు వేయడమే కష్టమవుతోంది. పరవశంగా నృత్యం చేస్తూ పరిచేసి కనుచూపుమేర లేతాకు పచ్చరంగులో కన్నుల పండువుగా కనబడుతోంది. పొలం నించి పొలంకి గంగమ్మ తల్లి వియోగ బాధతో పరుగులు తీస్తోంది. అంతా తానే అయిపోయింది. ఎక్కడో అనంత దూరంలో వేడి నిట్టూర్పులతో, విరహ వేదనతో, తన ప్రియుడు అనురాగ సముద్రుడు తన కోసం సహస్రకోటి హస్తాలు చాచి పిలుస్తున్నాడు. కళ్ళు కాయలు కాసేట్టు చూస్తున్నాడు. ఐనా తను వెళ్ళలేదు. మాతృప్రేమ విజయము. ఈ పైరు పెండాలి. ఈ పంట పండాలి.

సీతమ్మ చూసి చూసి అడుగు వేస్తోంది. అడుగు జారితే కిందికి పడిపోతుంది. బతుకు బురదయిపోతుంది. అందుచేత మెల్లగా నడుస్తోంది. పొరుగూర్లో ఉన్న చెల్లెలు ప్రసవించిందన్న కబురు తెలిసింది. చూడ్డానికి వెళ్ళింది. తిరిగివస్తూ చెల్లెలి కూతురు గురించి ఆలోచిస్తోంది. 'చెల్లి కడుపు మంచిది. పోనీ అదన్నా సుకంగా ఉన్నాది. అదే పదేలు' అనుకుంది సీతమ్మ.

మేఘాల కొండల్లో బంధీ అయిపోయాడు సూర్యుడు. మేఘాల వల భూమినీ ఆకాశాన్నీ ఆవరించి పడిపోయింది. గూడు విడిచిన పిట్టలాగ ఆవలలో చిక్కుకొంది సీతమ్మ. ఇంకా జాలరి వల తీయడంలేదు.

మేఘాల మీదించి ఇంద్రరథం దేవతల మహా సైన్యంతో రాక్షస మూకలని తరమడానికి పరుగులు తీస్తోంది. వజ్రాయుధాలు మెరుపుల్లా జారి పడిపోతున్నాయి. ఇంకా అరమైలు నడవాలి ఊరు చేరుకోటానికి. పాదం తీసి పాదం వేయటం పద్మవ్యూహం ఛేదించినట్టుగా ఉంది. ఏ క్షణాన వర్షం మీద ముట్టేస్తుందో అనే భయానికి ప్రతిధ్వనిగా ఆ ఘన మేఘాలు ప్రతిధ్వనిస్తున్నాయి. దగ్గర్లోనే ఉంది బాబుగారి తోట. తడవకుండా తలదాచుకోటానికి తోటకన్నా చేరిపోతే బాగుండును!

తోటలో పంతులు కనబడ్డాడు. పంతులు వెనక కొడుకు కనబడ్డాడు సీతమ్మకి. కొడుకు చేతిలో... కొడుకు చేతిలో కోడి కనబడ్డది.

సీతమ్మకి పంతులు గద్దలా కనబడ్డాడు. మేఘం గద్దలా వచ్చి తనని తన్నుకు పోతున్నట్టు అనిపించింది. అప్పుడే ఆమె బాబుగారి తోటలో అడుగుపెట్టింది. పంతులు ముక్కు గద్ద ముక్కులా ఉంది. పంతులు కళ్ళు గద్ద కళ్ళులా ఉన్నాయి. ఆమెని చూస్తున్నట్టున్నాయి. ఆమె పంతులుకి దగ్గరయింది.

'నాయన్నాయినా, చిన్నోడివి నీ కాలు పట్టుకుంటాను. దాన్నొదిలేవాయినా పిల్లలాగ పెంచి

కుంటున్నానని. నీకు దిరిపిమ్మారితాది వారుగో? తెలిదీ జాలివూలుతో పంతులు కళ్లల్లోకి చూసి సీతమ్మ.

కొడుకు పురుషోత్తం చేతుల్లో కోడి వేలాడుతోంది. ఆ కోడి మీదే సీతమ్మ ప్రాణమంతా ఉంది. కొడుకు వేలాడదీసి పట్టుకోవడం సీతమ్మ చూసి సహించలేక పోయింది. వెళ్లి తీసుకొంది. గుండెల మీద హత్తుకొంది. రెక్కలు విదిలించింది.

పంతులుకి ఆమె భాష అర్థం కాలేదు.

'ఇవాళ చలిగా ఉందమ్మా. కావాలిడి వారి' అన్నాడు పంతులు.

దోమ కాటుల్లాంటి చిన్న చినుకులతో వర్షం ఆరంభమయింది.

తల్లి తన చేతుల్లోంచి తీసుకొంటే ఏమీ అన లేక పోయాడు పురుషోత్తం. బట్టలు మార్చుకోవ డానికి గదిలోకి వెళ్లిపోయాడు పంతులు. అంత సేపూ తోటలో మొక్కల అమాయకత్వం మధ్య పావురాల పాటలతో ఆడుకొన్న బాబుగారు అప్పుడే తన గది పంచలోకి వచ్చారు. పావురాలు కొన్ని గూళ్ల లోకి వెళ్లిపోయాయి. సరదాగా క్రీడగా తడిసి వెళ్ళాయి కాంతి లాంటి తెల్లటి పావురాలు రెండు. మిగిలిన పావురాలన్నీ నీలంవి. పాలిక పైగా ఉన్నాయ్. కటలికలో గులాబీ రంగు మెరుస్తోంది వాటి మెడమీద. వర్షం ఇంకా చిన్నగానే ఉంది.

వర్షంలో తడుస్తున్న సీతమ్మని చూసారు బాబుగారు.

'సీతమ్మా, ఇంచకిరా' అని పంచ చూపించి పిలిచారు బాబుగారు.

తోట మధ్యలో తాటాకమ్మలతో పడమటికి ఎదురుచేసి రెండు గదులున్నాయి. ఆ గదుల చుట్టూ మానవ జీవితాన్ని చూడాలనే కోరికతో వచ్చిన దేవతలు పరిమళ మాధుర్యమూ, అనంత వర్ణ మార్దవమూ మోసే పూపొదల అవతారం దాల్చారు. యుగాల ప్రియుల భక్తి సుగంధం మూగ గానం చేస్తోంది. ఓ పక్క పార్వతి సమాధి ఉంది. రెండు జన్నని ఫలసంపంగి పొదలు వింజామరలు వీస్తున్నాయ్. సన్న జాజులు, రాధా మాధవాలు, మల్లియలూ, మాలతీ, మందారాలూ అలసట నెరగని అమర నాట్యం చేస్తున్నాయ్. నవ్వుల పూల వర్షం కురుస్తోంది. కొబ్బరి మొక్కల కోట బురుజుల్లా లేచాయ్. సిపాయిల్లాగ అరటి మొక్కలు కాపలా కాస్తున్నాయ్. అన్ని అందాలతో బాబుగారు తన భార్య సమాధిని శ్యామ ప్రసాద్ చెప్పినట్టుగా అలంకరించారు.

ఆయన ఎవరినీ అక్కడికి రానివ్వరు. కాని ఓ రోజు పంతులు వచ్చిన ప్రాధేయ పడ్డాడు. ఆ వూళ్లో కొత్తగా మిడిల్ స్కూల్ పెట్టారు. ఇళ్లు లేవు. హోటళ్లు లేవు. మిగతా టీచర్లు ఎలాగో సర్దుకున్నారు. కొన్నాళ్లు పంతులు పొరుగు వూళ్లో ఉండి రోజూ ఉదయం నడిచి వచ్చి సాయంత్రం ఈసురో మంటూ వెళ్ళేవాడు. ఆ బాధ పడలేక బాబుగారిని బతిమాలు కొన్నాడు. కాళ్లా వేళ్లా పడ్డాడు. బాబుగారు పిల్లలకి విద్యాభిక్ష పెట్టే పంతులుగదా అని దయతలచి ఉండనిచ్చారు.

సీతమ్మ పంచలోకి వెళ్లి నుంచొంది.

వర్షం హోరుతో హెచ్చింది. పావురాలన్నీ గూళ్ళల్లోకి వెళ్ళిపోయాయ్.

'సీతమ్మా, పురుషోత్తం చేతుల్లో కోడి రెక్కల్ని [illegible] జీతం బాకీఉన్నావ్. ఇది ఇచ్చేవంటేయింకో నెలది బాకీ ఉంటావే. తరువాత ఇద్దువ్ గాన్లే. నీకు నష్టం లేదు. నేను ఒత్తినే తీసుకోవటం లేదు. ఇంకోరి దయితే రెండ్రూపాయిలకే తీసుకొనేవాడిని. మరేం కోపిరించి బేరం చెయ్యకు. అక్కడ పెట్టే పెయ్యి. 'పూ, మరి—' ఇంకేదో చెప్పబోయి ఆగిపోయాడు పంతులు. కాలుదువ్వి రంకెవేసే ఆంబోతులా కన బడ్డాడు పంతులు.

'నాయిన్నాయినా, ఆ మాట అనకు నాయినా. కన్న పిల్లలాగ పెంచికుంటన్నాను.' అంది సీతమ్మ. ఆమె కళ్ళు తన గుండెమీద దాచుకొన్న కోడి మీదే ఉన్నాయ్. కోడి దీనంగా దిక్కులేని దానిలాగ, తల్లిలేని పిల్లలాగ చూస్తోంది.

బాబుగారు సీతమ్మని చూసారు. పాంచని పట్టుకొన్న సిద్ధార్థుడిలా ఉంది సీతమ్మ. బిడ్డని కావలించుకొన్న మాతృదేవిలా ఉంది సీతమ్మ.

ఒక్కసారి తటిల్లున పార్వతి గుర్తుకు వచ్చింది బాబుగారికి. పార్వతి పావురాలని అలాగే పట్టుకు ముద్దులాడేది.

తల్లి చేతుల్లోని కోడిని తీసేసుకోవాలని పురుషోత్తంకి ఉంది. కోటి అంటే తల్లికి ప్రాణం అన్న సంగతి తెలుసును. కాని పంతులుకి కావాలిపుడు. 'ఇచ్చియ్యమ్మా పంతులు గారికి. రెండు నెల్ల జీతం ఎప్పుడు తీరుమకుంటామే' అన్నాడు. పంతులంటే భయంగా ఉంది. రేపు బడిలో ఏం చేస్తాడో !

కొడుకుని ఈ పదిహేనేళ్ళు ఎంతో ముద్దుగా పెంచుకొంది. ఈ రోజు కొడుకు మాటలు ముద్దుగా లేవు. నొప్పించాయ్.

'నీకు తెలదురా ? దాన్నిలాగ పెంచినానో ! ఏ పేతుల్తో పట్టికొచ్చినావురా ? అది లేకిరిపూటు తప్పిపోతే వచ్చి మంచి నీళ్లేనా పోట పోసుకున్నావా?' అని కొడుకుని తిట్టింది. అంతలోనే కొడుకు తప్పేముంది అనుకొంది సీతమ్మ. ఆ పంతులు తెమ్మంటే తెచ్చినాడు. లేకపోతే పంతులు చదువు చెప్పడేమో ! పరీక్షలు ఫేలు చేసేస్తాడేమో ! కొడుకు పెద్ద చదువు చదివి గొప్పవాడవాలని ఆమెకి ఉంది. అందుచేత కొడుకుని మరేమీ అనలేక పోయింది.

బయట వర్షం హెచ్చిందే గాని తగ్గలేదు. కోరికల చలి హెచ్చుతోంది. పురుషోత్తం తల్లి ముఖం నేపు చూస్తున్నాడు. ఆమె కళ్ళల్లో నీళ్లు తిరిగిపోతున్నాయ్. పంతులుకి ఆమె మాట నచ్చలేదు. వెధవ పేద బతుక్కి పిల్లలాగ పెంచుకోవడ మొకటా ?

'అది కాదమ్మా, బాగా బలుబు లేసేసింది. దానికి తోడు ఈ వర్షం. ప్రయత్నించాను. కోడి యెవరి దగ్గరా దొరకలేదు. రేపు పోపి మరో కోడి కొనుక్కుందువ్ గాన్లే. ఈ రాత్రికి కావాలి మరి. గొడవేం చెయ్యకు. అక్కడ ఉంచేసి వెళ్ళు' అని కొంచెం ఆగి పంతులు మళ్ళీ, 'నీ కొడుకు గురించి బెంగొద్దు. వాడు చాలా గొప్పవాడవుతాడు. వాడి చదువు పూచీ నాది. ఈ కాలం చదువు లేకపోతే చిల్లిగవ్వకి చెల్లడు' అన్నాడు.

కొడుకు తెలివి తేటలు గురించి చెపితే ఒళ్ళు [illegible] సీతమ్మ పూర్వం. కులదేవతల్ని [illegible] ఆ దేముడే ఉంటే నాకీ కష్టాలా అనుకొనేది. [illegible] వొచ్చుకొని విచారించేది. అలాంటిది ఈ రోజు కొడుకు యోగ్యత ఆమెకు నచ్చలేదు. తనకి కోడి కూతుర్లాంటిది. తన కూతుర్ని ఎవరో ఎత్తుకు పోతుంటే చూడలేదు. తన చేతులతో అక్కడ మరచి పోయినట్టు పెట్టి వెళ్ళిపోలేదు. మరొకటి కొనుక్కో మంటున్నాడు పంతులు. తాతా బాధ అనిపించింది. మరొకరి పిల్లలని తన పిల్లలనుకొని ఏ జీవి అయినా పెంచుకోగలదా ? వెర్రి మాటల్తో ఏం ప్రయోజనం ?

'పంతులూ, నీ డబ్బులు నీకు ముట్ట చెప్పుతాను. ఈ కోడి ఇయ్యలే న్నాయినా' అని బాబుగారివేపు తిరిగింది.

"చూడు బాబూ, ఇది కోసం రోజూ పిల్ల—కాకెత్తుకెళిపోతూ వార ఒదిలేసింది. కొంట పదికే మందూ మాకూ పెట్టి బతికించాను. పట్టుని పది వెల్లు కాలేదు. . . గుడ్లు కొస్తాది బాబూ" అంది.

సీతమ్మ ఇంత పట్టుదల చూపడం నచ్చలేదు బాబుగారికి. కో అంటే కోట్లు వస్తాయి. పాపం పంతులు పేదని దయతలచి కుర్రవాడికి ప్రవేటు చెపుతున్నాడాయె ! ఒక్కో పూట పంతులు తిండి కూడా పెడుతుంటాడు. మరి అలాంటి పంతులు అడుగుతోంటే ఇవ్వకపోవటం బాబుగారికి నచ్చలేదు.

'సీతమ్మా, పంతులెప్పుడైనా అడిగాడా ? ఎందుకొచ్చిందో ఇచ్చెయ్ ఏది జరిగినా మన మంచికే అది ఎవరో దొంగలాడేసారనుకో. ఏం చేస్తావు ? ఎవరి పడుగుతావు ? ఎవరు తీసారంటావు ? మొన్న దండాశిగాడి కోడిపుంజు ఆ రాఘవులుగాడు దొంగలాడేసి లేదనలేదా ? ఏం చేయగలిగినాడు దండాశి ? పద్దినాల క్రితం వెంకడి కోడి పుంజు ఏమయింది ? నక్కెత్తుకెళిపోలేదా ? ఎవర్నడుగాడు?'

-కోత దగ్గరకు తీసుకువెళ్ళి తీర్పు చెప్పమన్నట్టుగా ఉంది సీతమ్మకి.

బాబుగారు ఈ ప్రపంచంలో తన అనుభవాళ్ళ అనుభవంతో ఆ మాటలు చెబుతోంటే చచ్చిపోతామే అన్నప్పుడు కలిగే వైరాగ్యం లాంటి బాధ కలిగింది. అంతేకాని చచ్చిపోతున్నాం గదా అని చచ్చిపోతున్నామా ? బతకడం లేదా ?

'మీరన్నా ఆ మాటే అనేసినారా బాబూ, పెంచిన నేను బాబూ' అని నోరు కదపలేక పూరుకొంది. ఆమె తల్లి. ఆమెకి పదిమంది పిల్లలని ఇంటి నిండా చూడాలని ఉంది. పెంచుకోవాలని ఉంది. కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చెయ్యాలి. కోడళ్ళను తెచ్చుకోవాలి. పచ్చతోరణాలతో ఇల్లు నిత్యకళ్యాణంగా ఉండాలి. తన కూతుళ్ళూ, తన కోడళ్ళూ, తన కొడుకులూ, తన అల్లుళ్ళూ, వాళ్ళ బంధువులూ అంతా తన ప్రాణం. అంతా తన బలగం. వారంతా తనకి అండ. మనవలూ, మనవల బతుకులూ అన్నీ చూడాలి. తనకి జబ్బు చేస్తే అంతా వస్తారు. వైద్యులని తెస్తారు. పళ్ళు తెస్తారు. పలకరిస్తారు. తను చచ్చిపోతే అంతా శోకాలు పెట్టి ఏడుస్తారు. దిక్కు లేని వాళ్లు [illegible] ఉంటేయుటేం. తలో కర్ర

[illegible]
నాయుడుగారి పద్మమ్మకి పదిహేను గురు పిల్లలని
తిద్దమ్మ పూర్వజన్మలో పాతిక పువ్వులు దొయ్యని
వేసి పూజించింది. చంద్రమ్మకి పదమూడుగురు
పుట్టారు. ఎంత భాగ్యవంతురాలు ఆ తల్లి! ఎవరి
కేలిక ఏ పని అందితే అది చేసేస్తారు పిల్లలంతా.
తల్లికి అయినా ఎంతో పన్ను! ఎంతో విద్యా!
అన్ని ప్రేమ పిల్ల కొట్టుకుంటుంటే అన్యాయంగా?

మంచి
కారట్
CARAT
HIGH QUALITY GERMAN STEEL
బ్లేడులు
తక్కువధర
4 న.పై
మాత్రమే
అన్నిచోట్ల దొరకును
ఓరియంట్ కాస్మెటిక్సు
ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు

తీర్పు చెప్పిన రోజు

తల్లి తల్లే. పంపపదే. ఎంత పెద్దదయితే అంత ఎక్కువ కాస్తుంది చెట్టు. చెట్టుకి బరువా? ఆ దేవుడే ఉంటే తన కడుపున కూడా పడకాయలు వేసేవాడు— పడవు. ఎంతటి ప్రేమ ఇరద్దికి లోనవుతుంటా? పడదు. ఆమె కళ్ళు కన్నీటి బొట్లుగా వర్షించాయి. ఆ కన్నీటి స్పర్శ ఎవరికీ తెలీదు. గుండెల మీద ఉన్న కోడికి మాత్రమే ఆ కన్నీటి బరువు తెలిసింది.

సీతమ్మ మనసులో పూర్వా దుఃఖం బయకం చేసే వర్షం. ముసురుకొస్తున్న ఆలోచనల మేఘాలు, తుఫానులా కోపం ముంచుకొస్తోంది. 'బాబుగారూ, మీరు పావురాలని ఎవరికన్నా ఇచ్చేయగల్రా? లేపోతే ఆ పావురాలని ఇవ్వకూడదూ పంతులుకి' అనేయాలనుకొంది. కాని పెదవి దాటితే పూరిది దాటుతుంది. ఒకనాటి మాట కలకాలం ఉంటుంది. పెద్దోళ్ల దగ్గర ఆటికి సమాధి ఉండాలి. అంటారు ముల్లు మీద పడినా ముల్లు, అంటారు మీద పడినా అంటాకే చిరుగుతాది. నెయ్యి మీద పాల కుండ ఎందరోయి నెయ్యి కాలిపోతున్నాదని దొంక్తే పిస్తామా? ఎక్కిస్తే ఏం పెరుగుతాది? పాలుపట్టే కలిపినా? కోరిమి కావాలి, కోరిమి. అనుకుంది సీతమ్మ తనలో తాను.

పావురాలు మౌనగానే యున్నాయి.

ఎక్కడో పాము పోటిలో పడ్డ కప్ప అరుస్తోంది. ఆ ఆక్రందన అప్ప ఇంకెవరూ వినిపించుకోలేదు. వర్షం వర్షం.

'మాదమ్మా, ఇలా అలా నిలబడటమేం? కుంపటి మీద బియ్యం పెట్టేశావు. దాన్ని దించి ఇచ్చేయ్' అన్నాడు పంతులు. బాబుగారి మాట పట్టించుకోకుండా పోతుందా అన్న ధైర్యంతో. గుట్టు ఉగిపోయి ప్రవహిస్తోంది వరద నీరు. పాపం పెంట తెగిపోయింది. మబ్బు యూట్ల తిప్పేస్తోంది వరద. ప్రమాదపు మంటా కుళ్ళు కుళ్ళు కుళ్ళి పోయింది. కరిగిపోయ్యాది గంజిప్పల్లి.

కొడుకుని ఆమ ఎదుట పెట్టి, కత్తి తన చేతి కిచ్చి, అది ఇవ్వమన్నట్టుగా వినిపించింది సీతమ్మకి పంతులు మాట. 'ఏంత మాటన్నావూరా' అనుకొంది లోలోన. అయితే ఏమీ అనలేదు. వెళ్ళింది కూతురు కూడ్చు కొన్నింది. తాన్ని ఇలాంటి వాళ్ళ చేతుల్లో పెడితే ఏం చేస్తార్!

మిగిలిన కొద్ది వెలుతురు తొలగిపోతోంది వర్షం కారణ పట్టుకొన్న అమావాస్య చీకటి.

వర్షం జోరు.

'సీతమ్మా, చీకటి పడుతున్నాది. అదేదో చేసిచ్చి, ఇచ్చేసి వెళ్ళు. కొడుకునిస్తాను తీసుకెళ్ళు. రేపు పురుషోత్తం చేత పంపిద్దువుగానిలే. అది చేసేయ్' అన్నారు బాబుగారు.

ఇంత వరకూ గౌరవమూ మర్యాదా ఉన్నాయని అవి పాటించాలని ఆలోచించుకొనే స్థితిలో ఉంది సీతమ్మ. బాబుగారి మాటలు విన్నాక ఆ స్థితి పోయింది.

'చాలా మంచి మాట చెప్పినావ్ బాబూ, నీవి ముక్కలెందుకు పెంచినావు? ఆ. ముక్కలని ఏ బక్క కొన్ని తినేస్తారూ అని ఈ పెంచి

[illegible]
కి పేగులో. చెరిపేస్తావా బాబూ?'

బాబుగారిని ఎదిరించి మాటాడడం పురుషోత్తం వినలేక పోయాడు. 'ఏ మ్మాటాడుతున్నావే'న కసురుకొన్నాడు.

పంతులంటే పురుషోత్తంకి భయమూ, భక్తి విశ్వాసమూ ఉండక పోలే 'కోడిని పట్టుకు రావడో' అన్నప్పుడు పట్టుకొనే వాడేదాడు. అయితే ఇంట్లో ఆ మాత్రం స్వతంత్రం లేకపోలేదు అనుకొన్నాడు. కోడి మీదయితే తల్లికి ప్రేమ ఉంది కాని తనా ఇచ్చేస్తే ఏం చేస్తుంది? ఎవరికో ఉత్త పుణ్యానికి ధారపోయటం లేదు కదా! పైగా రెండేళ్ళగా ప్రవేటు చెపుతున్న పంతులుకి గదా ఇస్తున్నాడు. ఆ రకంగా సమర్థించుకొన్నాడు. తీరా తల్లిసమ్మ అంగీకరించక పోయేసరికి అభిమానం దెబ్బతింది. అవమానం కలిగినట్టయింది. కోటి కొంత మాట వస్తే అంత మాట పేలేస్తోంది తల్లి. వెధవ కోడి కోసం మనిషీ మనిషీ చూడకుండా తోలు వాలేసుకోవడం పురుషోత్తంకి నచ్చలేదు. తల్లి ఎప్పుడయితే బాబుగారి మాటకి ఎదురు చెప్పిందో అప్పుడే పురుషోత్తంకి పెద్దరికపు శక్తి వచ్చేసింది.

తోటలో పెద్దగారిది ఓ అరటి చెట్టు పడి పోయింది.

'పోయి మమాయకో, దాసు' అని తల్లి పోటి మాట మీద చెయ్యేసి వెనక్కి తోశాడు. ఆ తోపుకి ఆమె వర్షంలో పడిపోయింది. పదిహేనేళ్ళ కుర్ర వాళ్ళకి పెంపగా పురుషోత్తంకి ఆ శక్తి వచ్చింది. ఆ శక్తితో తల్లిని వర్షంలోకి తోసేసి, ఆమె చేతుల్లోని కోడిని తీసుకొన్నాడు. క్రూరుని చేతిలో పక్షి మరోలా అరిచింది కోడి.

పురుషోత్తం అలా ప్రవర్తించడం, సీతమ్మ పడిపోవడం, ఈ రెండూ, తన వాళ్ళ కళ్ళ ముందు పేరు నంచోన్నంతలో జరిగిపోవడం, బాబుగారిని ఎంతో బాధించాయి. పురుషోత్తంని బాదిందారు.

ఆమె పది నిముషాలు అచంచలం గాని తేరుకో లేక పోయింది.

'పడిపోయినంతవకు ఈ మాత్రం పెంచుకున్నాను నాకు కొడుకు' అని నిట్టూర్చింది.

కొడుకుని అంతకంటే ఏమనగలదు? తన్ని కంఠంతో 'నాకే వెరపో పదిరోజులు ఆ దేవుడు ఎత్తి పోయినాడు' అని పుత్రప్రేమని అనుకోలేకపోయింది. భర్త మరణించినప్పటికి ఆమె దుఃఖం ఆగలేదు. ఎంత అణచుకొంటున్నా ఏడుపు ఆగి పోలేదు. ఆమెలో ఆ దుఃఖంతో కూడా కోడిని ఎక్కడికి తీసుకు పోయాకో అనే బెంగ ఉండనే ఉంది ఆమెలో.

తల్లి మీదికి పురుషోత్తం ఉరకడం పంతులుకి ఆగ్రహాన్ని కలిగించింది. 'నువ్వు మనిషివేనా వెధవా? ఇవేళ తల్లి మీద పడ్డావ్. రేపు నా మీద పడతావ్, వెధవా బాగా బాగుపడతావ్. దుష్టపోతు లాగ పెరిగిపోతే సరికాదు. కొంచెం బుర్రపెట్టి ఆలోచించాలి. ఇవ్వనంది— లేదు, అంతే. కాని మీద పడడంరా ఏ పని? అదృష్టం బాగా ఉండి దెబ్బతేం తగల్లేదు. లేకపోతేనో!'

పంతులు గొంతులో కాఠిన్యత ఉంది. ఆమాటలు వింటూ ప్రతిష్ఠ ఉన్నవాడిని పందమంటిలో తిట్టినట్టుగా ఉన్నాయి సీతమ్మకి. దున్నపోతులా

పెరిగిపోతే సరికాదు అన్నమాట ఆమె మెదడులో … వాళ్ళ … విసిరిన బాణంలాగ గుచ్చుకొంది. చిన్నకొడుకు కాకపోతే ఇంకెవరు అవి ఎత్తుకో గలరా ?

సీతమ్మ ఏమీ చెప్పలేదు. అంతలో బాబుగారు పురుషోత్తం చేతిలోని ఆ కోడిని తీసుకొని సీతమ్మకి ఇచ్చేసారు. సీతమ్మ తీసుకొంది. ఆ కోడి మరి మామూలుగా తల్లి ఒడిలో చేరిన … పిల్లలాగ వెళ్ళిపోయింది.

'సీతమ్మా, వెళ్ళి, … ఈ గొడుగు పట్టుకొని వెళ్ళు, … ' అన్నారు బాబుగారు.


వంటలు 'వెళ్ళరా' అన్నాడు.


'ఆ గుమ్మడికాయ బాబూ, … [illegible] … కాదుగదు ? అదీ … ' అని కొంతసేపు ఊరుకొని 'ఇంకెక్క … ఎందుకు ? … వద్దు. … ఎంత … అంటే … ? … ? లేదులేదు. …

35 వ పేజీచూడండి

ప్రారంభం నుంచి, చందన్-నిర్మితం అనగా, "ఉత్తమ నిర్మాణం"… [illegible]

చందన్ జీవితకాలపు ఉపయోగమునకు నిర్మితం





'చందన్'వారి … స్టీల్ ఫర్నిచరయందు … ఎక్విప్మెంట్ మరియు ఆఫీస్ … కుర్చీలు … గల … ఉత్తమ … మొదలైనవి గలవు.

('చందన్': గృహములకు, ఆఫీసులకు, సంస్థలకు)

దక్షిణ సామానులో క్రొత్త విశిష్టతకు నిరత గుర్తు
చందన్ మెటల్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లి.
బరోడా

CMP1008 A, EVEREST TEB)

అన్ని ముఖ్య కేంద్రములలో అధికారము పొందిన డీలర్లు గలరు.

18-12-1964 శుక్రవారం మొదలు
24-12-1964 గురువారం వరకు.

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం అంత బాగా ఉంటుందని ఆశించ డానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో ఆందోళన కలిగించే పరిణామాలు కలుగవచ్చును. వ్యాపారంలో పోటీవారితో కలహప్రసంగం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో నూతనావకాశాల కోసం ప్రయత్నం చేయడంవలన ప్రయాస తప్ప ప్రయోజనం ఉండదు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు మాత్రం కొంచెం బాగా ఉంటాయి. ఉద్యోగంలో యథాతథ స్థితిని కాపాడు కొనడానికే శ్రమ పొందవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం గత వారంలో కంటే బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారంలో గతవారం కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా అందువల్ల ఏ కార్యక్రమమూ ఆగిపోదు. వృత్తిలో మీరు ఇదివరకు ప్రయత్నించిన అవకాశాలు ఇప్పుడు లభించగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మీకు ఆందోళన కలిగించిన సమస్యల తీవ్రత ఇంతవరకు తగ్గిపోతుంది. స్థిరాస్తి వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ముమ్ముందు మీకు లాభించగల మార్పులు రావచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. దూరప్రయాణాలు చేయడం మంచిది కాదు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే కొన్ని చికాకులు ఏర్పడడంవలన వృత్తి వ్యాపారాల్లో ప్రస్తుతం ఉన్న స్థితిని కాపాడుకోవ డానికే శ్రమ పొందవలసి వస్తుంది. భారీయెత్తున చేసే వ్యాపారాల్లో నష్టంరాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో పోటీవారితో పోటీ పెరగ వచ్చును. మీకు డబ్బు ఇవ్వవలసినవారికి ఇబ్బం దులు కలగడంవలన మీ ఆర్థిక వ్యవహారాల్లో కూడా ఒడుదుడుకులు కలుగుతుంది. ఉద్యోగంలో పై అధికారులతో భేదాభిప్రాయాలు కలుగ

మీ	మే	వృ	మి
	గు	చం రా	
శ	వారఫలం		
	మహేష్		కు
ర	బు శు కే		

వచ్చును. వారం ప్రారంభంలో కంటే వారాంతా నికి కొంచెం అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉన్నా కొంచెం బలహీనత కలగవచ్చును. శుభకార్యాల విషయంలో అనుకూలమైన వార్తలను వింటారు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాల్లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోవడం వలన భవిష్యత్తుపై విశ్వాసం లభిస్తుంది. ముమ్ముందు మీ అభివృద్ధికి తోడ్పడే దీర్ఘకాలిక ప్రణాళికలు అమలుజరపడానికి అనువైన సమయం. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే స్వంతంగా చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉన్నా పూర్తిగా అనుకూలతను ఆశించడానికి వీల్లేదు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో మార్పులు రావచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఆదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో ఖర్చులు మాత్రం అధికంగా ఉంటుంది. అధికారులవలన జరుగవలసిన పనులు కొంచెం ఆలస్యం కావడంవల్ల వ్యాపారంలో ఒడుదుడుకులు కలుగవచ్చును. వ్యాపారరీత్యా మీరు చేసే ప్రయాణాలు అంతగా ఫలవంతం కాకపోవచ్చును. వృత్తిలో నూతనావకాశాలు లభించకపోయినా ఇప్పటి వ్యవహారాల్లోనే వారాంతంలో తగిన అభివృద్ధిని సాధించ గలరు. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అమలు జరపడానికి అవకాశం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయరాదు.

ఈవారం ధరలు

అపరాల ధరలు కొంచెం తగ్గడానికి అవ కాశం ఉంది. నూనె, నువ్వుల ధరలు ప్రారం భంలో కొంచెం పెరిగినా, వారాంతానికి నిల కడగా ఉంటాయి. పసుపు ధరలో మార్పులు రావు. బెల్లం ధరలో ఒడుదుడుకులు వచ్చి వారాంతానికి కొంచెం తగ్గుతుంది.

స్త్రీలకు—సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో సామాన్య వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసిన పరిస్థితి ఏర్పడడంవలన ఈవారం అంత సంతృప్తి కరంగా ఉండదు. సాహసముతో కూడిన వ్యాపారాల్లో నష్టం రావచ్చును. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఇదివరకటికంటే ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మీ కార్యక్రమాలకు కొన్ని మార్పులు రావచ్చును కాని నష్టం వచ్చే సూచనలు లేవు. ఉద్యోగంలో మెప్పుకులాని శ్రమకు గురి కాగలరు. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం తీవ్రంకాగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా)

మీ ప్రయత్నం లేకుండానే వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఇంత వరకు ఏర్పడిన ఆటంకాలు తొలగిపోతాయి. వ్యాపారం భారీయెత్తున చేయడంవలన ఆర్థికంగా తాత్కాలికమైన ఒత్తిడికి గురికాగలరు. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలించడంవలన అధికాదాయమే కాకుండా విజయాన్ని సాధించాననే సంతృప్తి కూడా లభిస్తుంది. ఉద్యోగంలో అధికారులతో ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోయి అను కూల వాతావరణం ఏర్పడుతుంది. మీకు అంతగా ఇష్టంలేకపోయినా ఇతర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానా నికి కించిదనారోగ్యం చేయవచ్చును.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇప్పుడు చేసే

ప్రయత్నాలవలన వెంటనే విశేషమైన ప్రయోజనం లేకపోయినా ముస్ముందు చాలా ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో మీ కార్యక్రమాలకు చిన్న చిన్న ఆటంకాలు రావడంవలన నిరుత్సాహం కలగవచ్చును. వృత్తిలో పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలవలన కొంచెం శ్రమమీద కార్యసాధన జరుగుతుంది. ఉద్యోగంలో మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన అనవసరమైన శ్రమకు గురి కాగలరు. ఆర్థిక వ్యవహారాల్లో పూర్తిగా అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ప్రోత్సాహం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. మాలిన విషయాలను తెలుసుకొంటారు. మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడగల సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో నష్టం రావచ్చును. స్వంతంగా చేసే వ్యవహారాల్లో వారాంతానికి కొంచెం అనుకూలత లభిస్తుంది. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నం చేయవచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో పోటీవారు కొంతమంది మీ మీద నిందా ప్రచారం చేయవచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందగల సూచనలు ఉన్నాయి. స్థిరాస్థి వ్యవహారాలు మాత్రం బాగా ఉంటాయి. స్వల్ప అనారోగ్యం చేయవచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. శుభసూచకంగా ధనవ్యయం జరుగుతుంది.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉన్నా వారాంతానికి మాత్రం చికాకులు ఏర్పడడం వలన కొంత శ్రమ కలుగుతుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును. వృత్తిలో నూతనావకాశాలు లభించినా ఫలితం మాత్రం అంత సంతృప్తికరంగా ఉండదు. ఉద్యోగంలో మార్పులకోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలించవచ్చును. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో వ్యయప్రయాసలకు గురి కాగలరు. రాజకీయ వ్యవహారాల్లో మీ పక్షంలోనే భేదాభిప్రాయాలు రావచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీరు శ్రమపడినా నిష్ఠూరం వస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

ఆదాయం పెరగకపోయినా వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరడంవలన ఈవారం సంతృప్తికరంగా ఉంటుంది. సాహసమ్ముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభించగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. వృత్తిలో క్రమాభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నాయి. ఇదివరకు మీరు చేసిన వాగ్దానాలవల్ల ఇప్పుడు ఇబ్బంది కలగవచ్చును. సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. సంతానానికి చెందిన సంతోషాలు లభిస్తాయి. విలువైన వస్తువులు కొంటారు.

మీనం :

(పూ. భా. ద, 4 పా, ఉ. భా. రేవతి.)

ఈవారం గడచిన కొన్ని వారాల కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన పరిణామాలు ఏర్పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే స్వంతంగా చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో ఇతరుల కోసం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు చాలవరకు తొలగిపోవచ్చును. కోర్టు వ్యవహారాల్లో ప్రతికక్షుల వాదం బలహీనం కాగల సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు అధిక వ్యయం జరుగుతుంది. ★

జన్మదిన ఫలం

డిశంబరు-18

ఈ సంవత్సరం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీరు గత సంవత్సరము ప్రారంభించిన వ్యవహారాలను ఈ సంవత్సరం మీరు పూర్తిచేసి తగిన ప్రయోజనాన్ని పొందగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రానురాను అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీకు అంతగా ఇష్టంకాని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసి వస్తుంది. ఉద్యోగంలో మీకు అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆర్థిక వ్యవహారాలు గత సంవత్సరం కంటే బాగా ఉన్నా ఈ సంవత్సరం మీరు జరిపే వ్యవహారాల్లో కొంత డబ్బు చిక్కుబడిపోయే ప్రమాదం ఉంది. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలత ఏర్పడుతుంది. గృహనిర్మాణాది ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

డిశంబరు-19

వృత్తి వ్యాపారాల్లో మీరు చివరకు విజయాన్ని సాధించినా, మీరు పొందిన వ్యయప్రయాసలతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. వ్యాపారంలో సామాన్య వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ముస్ముందు విశేషంగా ఉపయోగించగల అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అవస్థ మీద అనుభవం మరొకరిది కాగల పరిస్థితి ఏర్పడవచ్చును. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. శుభ సూచకంగా ధనవ్యయం జరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

డిశంబరు-20

అప్పుడప్పుడు కొన్ని అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడినా వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలించడం వలన ఈ సంవత్సరం బాగానే ఉందనే భావం ఏర్పడుతుంది. వృత్తి వ్యాపారాల్లో గౌరవం బాగా ఉంటుంది. ఇంతవరకు మీపట్ల ఉదాసీనంగా ఉన్నవారు కూడా వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు మాత్రం రాణించగల సూచనలు లేవు. వృత్తిలో ఇంతవరకు ఉన్న పోటీ చాలవరకు తగ్గుతుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది కాని విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. సాంఘిక వ్యవహారాల్లో బాధ్యతతో కూడిన పదవిని నిర్వహించగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. పుణ్యకార్యాలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కావచ్చును.

డిశంబరు-21


ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మీరు మొదట వూహించిన దానికంటే చురుకుగా సాగడంవలన ఆదాయం పెరుగుతుంది కాని పోటీవారితో తీవ్రమైన భేదాభిప్రాయాలు కలగడంవలన మానసికాందోళన కలుగుతుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో మిత్రుల తోడ్పాటు వలన అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ప్రయాణాల ద్వారా కార్యసాధన జరగగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో స్థానచలనము కలగవచ్చును. గాని మారబోయే స్థానం కూడా అనుకూలమైనదే కాగలదు. ఆర్థిక వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు చాలవరకు తొలగిపోతాయి. కోర్టు వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండకపోవచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో మార్పులు రావచ్చును. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

30 వ పేజీ చూడండి

నేషనల్ ఎక్కో

రేడియోలు

ట్రాన్సిస్టర్‌వైనా లేక మామూలు సెట్లు అయినా బహుమానముగా యిచ్చుటకు దివ్యమైనవి!




మోడలు విటి-775 :
7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 3 వేవ్ బ్యాండులు, ప్రత్యేకమైన లౌడ్‌స్పీకరు. ఫెరైట్ రాడ్ ఏరియల్ మరియు ఫ్రేమ్ ఏరియల్ కలవు. పై ఏరియల్ పెట్టుకొనుటకు ఏర్పాటు కలదు. రు. 328.00


తోలు కేసు రు. 20.00 అదనము

మీకు ట్రాన్సిస్టర్ రేడియో కావాలన్నా లేక మామూలు రేడియో కావాలన్నా నేషనల్-ఎక్కో 'మాన్‌సూనైజ్డ్' రేడియోను కొనుక్కోండి. ఇలాచేస్తే మీరు ఒక విశిష్టమైన రేడియోను కొన్నారన్నమాట.


నేషనల్-ఎక్కో 'మాన్‌సూనైజ్డ్' రేడియోలు—ట్రాన్సిస్టర్ మరియు మామూలు సెట్లు రెండూ—ఉష్ణదేశములకై ప్రత్యేకముగా అభివృద్ధిచేయబడిన ఒక పద్ధతి ప్రకారము తయారైన భాగములతో తయారుచేయబడుతున్నాయి. ఈ పద్ధతి వలన యీ రేడియోలు శీతోష్ణస్థితులను ఎదుర్కొనుటకు మామూలుగా కంటె 18 రెట్లు ఎక్కువ రక్షణను కలిగి ఉంటాయి.



మోడలు విటి-792 టేబుల్ మోడలు :
7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 3 వేవ్ బ్యాండులు.
అందమైన క్యాబినెట్ రు. 365.00




హై-ఫై మోడలు ఎ-830:
ఎసి సెట్. 8 వాల్వులు. 8 వేవ్ బ్యాండులు.
హై-ఫై స్పీకర్లు. పొడుగైన, తక్కువ ఎత్తుగల
కర్ర క్యాబినెట్. రు. 735.00



మోడలు యు-756:
ఎసి/డిసి సెట్. షార్ట్ మరియు మీడియమ్ వేవ్
బ్యాండులు. శ్రద్ధాపమైన ధ్వనికి 6" స్పీకరు.
పొగసైన ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 125.00

నేషనల్ ఎక్కో

రేడియోలు మాత్రమే
మాన్‌సూన్‌ప్రూఫ్
రేడియోలు!




మోడలు యు-819:
ఎసి/డిసి సెట్. 6 వాల్వులు, 3 వేవ్ బ్యాండులు
బేకలైట్ క్యాబినెట్. రు. 298.00


జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

..., న్యూ క్వీన్సు రోడ్, బొంబాయి-4
..., మదన్ స్ట్రీట్, కలకత్తా-13
.../18, మౌంట్ రోడ్, మద్రాసు-2
7, నేతాజీ మార్గ్, దర్యాగంజ్, ఢిల్లీ-6
...032/1-2, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు-3
...ఫ్రేజర్ రోడ్, పాట్నా-1
.../77, విల్సన్ గార్డెన్ పార్క్ రోడ్, బెంగుళూరు సిటీ-2


...లో వసతులు ఏర్పాటుచేయబడి ఉన్నాయి; సమ్మతి అవసరము




మోడలు ఎ-829:
ఎసి సెట్. 8 వాల్వులు, 4 వేవ్ బ్యాండులు.
పెర్మనెంట్ మేగ్నెట్ స్పీకరు. బేస్, ట్రెబుల్
మరియు మీడియమ్ టోన్‌కు 3 పుష్ బటన్
టోన్ కంట్రోల్లు. పియానో కీ బ్యాండ్ సెలెక్షన్.
బేకలైట్ క్యాబినెట్. రు. 481.00



...డలు బిటి-757 టేబుల్ మోడలు:
...ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 4 వేవ్
...డులు. పొగసైన క్యాబినెట్. రు. 415.00




మోడలు 806:
8 వాల్వులు, 3 వేవ్ బ్యాండులు. క్రొత్త రకపు
పొగసైన కర్ర క్యాబినెట్. మోడలు యు-806 ఎసి/డిసి
సెట్. మోడలు ఎ-808 ఎసి సెట్. రు. 395.00



హై-ఫై మోడలు ఎ-786:
ఎసి సెట్. 8 వాల్వులు, 5 వేవ్ బ్యాండులు
2 పెర్మనెంట్ మేగ్నెట్ ఎలెక్ట్రికల్ స్పీకర్లు
పొగసైన కర్ర క్యాబినెట్. బేస్ మరియు ట్రెబుల్
కంట్రోల్లు. పియానో కీ బ్యాండ్ స్విచ్. రు. 575.00

...భారతదేశములోకెల్ల పెద్ద రేడియో ఫ్యాక్టరీలో తయారవుతున్నాయి



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

వెన్ను విరిగే భారం



కుటుంబ నియంత్రణకు ప్లానిటాబ్



క్షేమ్యకము * సులభము * చౌక

డాక్టరు సంప్రదించండి లేక వివరములకు మాకు వ్రాయండి

HIND CHEMICALS LTD., KANPUR

ప్రముఖ కెమిస్టులందరివద్ద దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు: మోహన్‌లాల్ & సన్స్, (మద్రాస్)

107/109, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు—3.

జన్మదినఫలం

డిశంబరు-22

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్న సంవత్సరం మధ్యలో ప్రముఖ వ్యక్తుల అండదండలు మీకు లభించడంవలన వృత్తి వ్యాపారాల్లో తగిన అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. వృత్తిలో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో ఆందోళన కలిగించే సంఘటనలు జరగవచ్చును. ఉద్యోగంలో అధికారులు మీపట్ల అనుకూలంగానే ఉన్నా సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. ఆదాయం సామాన్యంగానే ఉన్నా సమయానికి డబ్బు అందక తొట్రుపాటు కలగవచ్చును. మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది. కాని కుటుంబంలో ఇతరులకు అనారోగ్యం చేయవచ్చును. విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం అవసరం.

డిశంబరు-23

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మీరు అనుకొన్నట్లుగా జరగకపోవచ్చును. గాని జరిగినది కూడా మీకు అనుకూలంగానే ఉండడం వలన ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మీకు అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేయడానికి ప్రయత్నము చేస్తారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రయాసకు తగిన ప్రయోజనం ఉండకపోవచ్చును. వృత్తిలో స్నేహితుల సహకారం వలన కొంత అభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. మార్పుల కోసం ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కావచ్చును.

డిశంబరు-24

గడచిన కొద్ది సంవత్సరాల కంటె ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో భవిష్యదభివృద్ధికి తోడ్పడే మార్పులు జరగగల సూచనలు ఉన్నాయి. సాహసముతో కూడిన వ్యవహారములు కూడా లాభించవచ్చును. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాలు యిప్పుడు నెరవేర్చవలసిన అవసరం ఏర్పడడంవలన ఆర్థికంగా కొంచెం ఒత్తిడి రావచ్చును. వృత్తిలో మీ స్వంత వ్యవహారాల్లోకంటె యితరుల పనుల్లో శ్రమకు గురి కాగలరు. ఉద్యోగంలో మీరు ఎదురుచూసిన మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల్లో చీలికలు ఏర్పడడంవలన మీ బలం పెరుగుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగల అవకాశం ఉంది. ★

అజీర్ణము వల్ల ఎందుకు బాధ పడతారు?

హ్యూలెట్స్ మిక్స్చర్

వాడి త్వరగా నివారణను పొందండి


ఎడతెరిపిలేని పని మరియు చింత జీర్ణశక్తిని చెడగొట్టి ఆకలిని పోగొట్టి మంద కొడితనాన్ని కలిగిస్తాయి. హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా చిర నివారణను కలిగించును. కడుపులో ఇది రక్షణపూతగా ఏర్పడుతుంది. బాధ కలిగించే అమ్ల రసములను సరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును. హ్యూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణాశయ రోగములకు కూడా మంచిది. విరేచనములకు వల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చర్ను వాడండి.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును.

C. J. హ్యూలెట్ అండ్ సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 86/A నయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3



JWT/CJH/2828



9

మైదానానికీ, కొండవకీ నడుమనున్న నీలి కొండల మీద ఒక ఎత్తైన, విశాలమైన భూమి ఉంది. ఆ పీఠభూమిలో ఎప్పుడూ చిక్కని పచ్చిక మొలిచి ఉంటుంది. నీటిబుగ్గలు పైకి చిమ్ముతూ ఉంటాయి. అక్కడ అందమైన జింకలు కొన్ని నివసిస్తున్నాయి. ఆ జింకల దొరపేరు సుందరాంగం.

సుందరాంగం, తక్కిన జింకలూ కూడ బంగారు భక్తులే! బంగారు అన్నా, అతని పేరన్నా వాటికెంతో ఇష్టం. అవి రోజూ మధురవాణి అనే చిలుక, శాంతి అనే పావురము చెప్పే కబుర్లను, దూరంగా ఎక్కడో మైదానంలోంచి సన్నగా వినవచ్చే వేణుగానాన్ని విని మైమరచి పోతుంటాయి. అయితే— అంత దూరం నుంచి అవి బంగారును మాత్రం స్పష్టంగా చూడలేక పోయేవి.

ఒక రోజు సుందరాంగం కడుపార మేసి, నీటిబుగ్గ ప్రక్కన పడుకొని ఉండగా— ఆకాశంలో కొండని దిక్కుగా ఎగిరిపోతున్న పావురం కనిపించింది. సుందరాంగం ఉత్సాహంతో పావురాన్ని నిలువరించింది. "ఒకసారి ఇటువచ్చి పోరాదటమ్మా శాంతి! ఎక్కడికో ఆ పరుగు?"

శాంతి వచ్చి సుందరాంగం పక్కన వాలింది. "తొందర పనిమీద వెళ్తున్నానయ్యా సుందరాంగం! కొండనిని ఏలే సర్వమంగళ మహారాణులకు బంగారు వర్తమానం అందజేసి రావాలి." అన్నది.

"ఏమిటో ఆ వర్తమానం?"

"నీకన్ని సంగతులు తెలిసే ఉంటాయి కదా?.. సర్వమంగళం గారు బంగారునీతి ప్రభావం చేత ఇప్పుడు నీకు మల్లేనే సాధువై పోయారు. కేవలం గాలి, నీటితోనే జీవిస్తున్నారు. వారు మన బంగారును వారి ప్రాంతాలకు ఆహ్వానించి సన్మానించడం, శాంతిదూత అన్న బిరుదాన్ని ఇవ్వడం, తరువాత విశ్వశాంతికి ఆధారభూతమైన శాంతి సూత్రాలని సంయుక్తంగా ప్రకటించడం మొదలైనవన్నీ జరిగాయి కదా!... ఇప్పుడు బంగారు సర్వమంగళానికి ఆహ్వానం పంపుతున్నాడు." అన్నది శాంతి.

"మేలు మేలు! శాంతి విహంగానికి ఆ ఇరువురూ రెండు రెక్కల వంటివారు. ఇక వారి మీదే లోక కళ్యాణం ఆధారపడి ఉంది" అన్నది సుందరాంగం.

శాంతికపోతం రెక్కలు టపటపలాడిస్తూ గాలిలోకి దూసుకు పోయింది.

ఆ మరునాటి రోజు పులిరాజు తంబూరా మీటుకుంటూ నీలికొండల మీది ఆ పీఠభూమికి వచ్చాడు. అకస్మాత్తుగా అతని దర్శనం లభించినందుకు జింకలు సంతోషంతో ఉక్కిరి బిక్కిరై పోయాయి. "పులిరాజా! నీ వంటి మహాత్ములో అభిమానమున్నా— నీకు ఆతిథ్య మివ్వలేని దురదృష్ట వంతులమైనాము మేము. అయ్యో! నీవు తినదగినది, మేము అర్పించగలిగినది ఏమున్నది?" అంటూ విచారించింది సుందరాంగం.

సుందరాంగం మీద నిలిపిన చూపుల్ని మరల్చుకోలేక పోయింది పులి. "జింకల దొరా! ఇప్పటి కేమీ వద్దు. రెండు పీతులు, రెండు గుక్కల నీరు మాత్రమే చాలు. సమయం వచ్చినప్పుడు— మీవద్ద ఉన్నదేదో నేను తీసుకోకా తప్పదు, మీరివ్వకా తప్పదు."

పీతులతో, నీటితో కడుపునింపుకోగలిగిన పులిరాజు మహిమకు జింకలు ఆశ్చర్యపోయాయి.

పులి వాటివద్ద సెలవు పుచ్చుకుంటూ— "జింకల దొరా! నేను ఇప్పుడు నా ప్రియమిత్రుడు బంగారు కోరిక మీద అతని ఆతిథ్యం స్వీకరించుటానికి వెళ్తున్నాను. మళ్ళీ ఎప్పుడైనా మిమ్మల్ని చూడాలనిపించినప్పుడు తప్పక వస్తానుగా!" అన్నది.

పులి నీలికొండలు దిగింది. చిట్టడవి దాటి మైదానం ప్రవేశించింది. బంగారు దానికి ఎంతో ఘనంగా స్వాగత మిచ్చాడు. పులికి కళ్ళు తిరిగి పోయాయి. అహో ఎన్ని ఆవులు! ఎన్నిదూడలు!... నీలికొండల మీద జింకలు, ఇక్కడ ఈ ఆవులు!.. దేవుడు చల్లగా చూడాలి గానీ, తన శేషజీవితం తృప్తిగా, హాయిగా గడిచిపోదూ?...

... తన్ను చూసి తొక్కిసలాడుకొని గుర్రు మన్నాయి. పాపం అమాయకాలు! పిల్లలు మాత్రం తన కళ్ళల్లోకి చూస్తూ మూతులు సాగదీసి నవ్వాయి.

బంగారు పులికి ఆవుపాలిచ్చాడు. ఇంటి నుంచి ఫలహారం కూడ తెప్పించాడు. పులివద్దంది. పాలను మాత్రమే తాగింది.

10

సర్వమంగళం తన గుహలో పడుకొని నిద్ర పోతున్నది. నిద్రలో దానికి కలవచ్చింది. నీలికొండల మీది జింకలూ, బంగారు మేసే ఆవులు గుంపులు గుంపులుగా వచ్చి తన గుహ ముందర నిలబడ్డాయి. "పులిరాజా!" అని పిలిచాయి. దూరంగా నిలబడి ఉన్న జింకలను, ఆవులను చూసి లొట్టలు వేసింది— పులి. "ముందు మమ్మల్ని తిను!" అన్నాయి జింకలు. "పులిరాజా! ముందు మమ్మల్ని చంపాలి!" అన్నాయి ఆవులు. మేము ముందంటే మేము ముందంటూ అవి పోట్లాడుకోసాగాయి. "శాంతి! శాంతి! పోట్లాట తగదు!" అన్నది పులి బిగ్గరగా. "ఆగండి! మీ తగాదా న్యాయంగానే పరిష్కరిస్తాను. తినటమున్నా, చంపటమున్నా ఇంతమందిని ఒక్కసారిగా! ఇద్దరికీ మధ్య మార్గంగా ఒక పని చెప్తాను. ఆవులారా! ముందు మిమ్మల్ని చంపుతాను. జింకలారా! ముందు మిమ్మల్ని తింటాను" అన్నది పులి. జింకలు, ఆవులు చప్పట్లు కొట్టాయి. పులి ఆవును చంపబోయింది...

పాపం, పులికి మెలకువ వచ్చింది...

అయ్యో రాత! ఇదంతా ఒట్టి కలేనా?...

బయట ఎవరో పిలుస్తున్నారు. జింకలూ, ఆవులూ కాదు గదా!?

"గురూ!" అని కేక వేసింది టక్కుటమారం బయట నుంచి.

"ఏమిటో— పోవోయ్ శిష్యా! విశ్రమించిన వంటి కలను వికలం చేసేశావు" అంటూ ఆవేశం వెలిబుచ్చింది పులి.

"అది కాదు గురూ! ముక్తి కోసం ఒక జీవుడు ఇక్కడ తపించిపోతున్నాడు."

ఆనందంతో ఎగిరి గంతువేసింది పులి. తనకు మంచి శిష్యుడే దొరికాడు. టక్కుటమారం వల్ల తనకు లాభం, తనవల్ల దానికి లాభం! ఇది ఇద్దరికీ లాభసాటి బేరం!...

పులి బయటికి తొంగి చూసింది. నక్క వెనుక ఒక దుప్పిపిల్ల నిలబడి ఉంది. "లోపలికి రమ్మను" అంది పులి. నక్క దుప్పిపిల్లను లోపలికి నెట్టింది.

"నీకు ముక్తి కావాలా?" అన్నది పులి దుప్పితో.

దుప్పి బదులు పలుకలేదు.

"నన్నే! నీకు ముక్తి రావాలా?"

దుప్పి ఉలకలేదు, పలకలేదు.

"నీకు చెవుడా ఏమిటి?"

సందేహం లేదు. దానికి చెవుడే!

పులి దాన్ని దగ్గరకు రమ్మని సైగ చేసింది.

అది రాలేదు.

"శిష్యా! చెవుణ్ణి మరికాస్త లోపలికి పంపించు" అన్నది పులి నక్కతో. నక్క దుప్పిని ఇంకొంచెం లోపలికి నెట్టింది. దుప్పి ముందుకు పరుగెత్తి

[illegible] ఏమిటి ? ! దీనికి కళ్ళు కూడా కనిపించవా ! . . . భలే ! తిమ్మడు బలిష్ఠైన వాడు. దీనికి కళ్ళు కూడా కనిపించవు.

పులి ఇప్పుడు 'ముక్తి ప్రదాత' అన్న పేరుతో చెలామణి అవుతున్నది. ముక్తి కోరి లోనకు వెళ్ళిన వాళ్ళెవరూ మళ్ళీ కనిపించలేదు. అవి పేరుగ్గా ఒంటితో కైలాసం వెళ్ళిపోయాయని అనుకున్నాయి అడవిలోని జంతువులు.

గుహలో— దుప్పి ఒంటితో కైలాసానికి ప్రయాణమవుతుండగా— గుహ బయట కొన్ని అడుగుల దూరంలో ఒక చెట్టు కొమ్మమీద చిట్టి కోతి కూర్చున్నది. దాని చుట్టూ మరి కొన్ని కోతులు కూర్చున్నాయి. ఈ మధ్య పులిని అనుసరించడం ఒక సరదా అయిపోయింది చిట్టికోతికి. ఎక్కా దుప్పిని తీసుకుపోవడం కోతులు చూశాయి. పులి బయటికి తొంగి చూచినప్పుడు చిట్టికోతి కూడ గుబురు కొమ్మల్లో నుంచి అలాగే తొంగి చూచింది. "లోపలికి రమ్మను" అన్నది. "నీకు ముక్తి కావాలా ?" అన్నది అచ్చం పులిలాగానే. కోతులన్నీ నవ్వుకున్నాయి. ముక్తి ప్రసాదించడం ఎలాగో చిట్టికోతికి తెలియదు. అందువేత ఆ ఆట అంతటితో ఆగిపోయింది.

గుహ ముందర దాపరి ఉన్న చెక్క పాటుకున్న లోపలికి చూసింది. లోపల ఏం జరుగుతున్నదో చూడాలనుకున్నది కోతి. అది చెట్టు దిగుతుండగా— ఆకాశంలో గ్రద్ద కనిపించింది ఆ గ్రద్ద కూడ పులిరాజుకు చాల అంతరంగికుడు. కనుక జాగ్రత్త అవసరం అనుకున్నది కోతి. చెట్లోంచి ఆకులు, రెమ్మలు త్రుంచి తెచ్చి పెట్టుకొన్నది. చిన్నగా గుహను సమీపించింది. ఊపిరి బిగబట్టి, లోపలికి, ఇంకా లోపలికి తొంగి చూచింది. ఆశ్చర్యంతో దాని కళ్ళు మిణుగురు పురుగుల్లా మెరిశాయి. భయంతో, ఒళ్ళు గగుర్పొడిచింది. అంతే ! ఆకులు, రెమ్మలు అక్కడే పారవేసి ఒక్క పరుగున వెళ్ళి చెట్టెక్కి కూర్చుంది.

దాని గుండె దడ తగ్గడానికి చాలసేపు పట్టింది. తరువాత అది ఏం చేస్తున్నదా ? లేదు ! కాలి మోడు బారిపోయిన వెదురు చెట్ల వద్దకు వెళ్ళి ఒళ్ళంతా బూడిద పూసుకుంది. నిప్పుల్లో బొగ్గు అరగదీసి ఒంటి మీద చారలు గీసుకొంది. పులివేషం బాగానే కుదిరింది దానికి. కోతి తమ్ముళ్ళ నందరినీ వెంట పెట్టుకొని గుహముందరి చెట్టు ఎక్కింది. వీధి నాటకం ప్రారంభమైంది.

చిట్టి కోతి : వెడలె పులిరాజు ఇదిగో
వెడలె. . .
వెడలెను దెబ్బతి
పుడమి వడంకగ
వెడలెను. . .
కోతులు : దెబ్బతి
చిట్టి : పుడమి
కోతులు : వడంకగ
చిట్టి : వడివడి నడుగిడి
కడు వేగముతో
కోతులు : వెడలెను దెబ్బతి
పుడమివడంకగ
వడివడి నడుగిడి
కడు వేగముతో
[illegible]
సభాంగణమునకు.
కోతులు : సభాంగణమునకు
చిట్టి : చిన్నెల చూపుచు
రంగున గెంతుచు.
కోతులు : వెడలె పులిరాజు
వెడలె. . .
వాలం దెబ్బతి
సభాంగణమునకు
చిన్నెల చూపుచు
రంగున గెంతుచును వెడలె. . .

చిట్టికోతి ఎత్తైన కొమ్మ మీద కూర్చున్నది. మిగిలిన కోతులు క్రింది కొమ్మ మీద కూర్చున్నాయి.

చిట్టి : ఆఁ ! శిష్యా ! టక్కుటమారం ! నీవు రాజ్యములోని విశేషములేమి ?. . .

ఒక కోతి పైకెత్తి చేతులు జోడించి ఇలా అడిగింది. అది— టక్కుటమారం !. . .

టక్కుటమారం : గురూ ! ముక్తి కోసం [illegible]

పులి : అయితే— వెంటనే లోపలికి [illegible] పెట్టుము.

టక్కుటమారం కొమ్మమీద కూర్చున్న ఒక చిన్న కోతిని చేయి పట్టుకొని తెచ్చి రాజా ముందర పెట్టింది.

పులి : చెప్పరా ! నీ పేరేమి ?

"నా పేరు కోతి !" అంది ముద్దుగా కోతి.

"ముద్దొస్తుంది కోతి కాదు. నీది దుప్పి వేషం !" అంటూ సవరించింది చిట్టికోతి.

పులి : చెప్పరా ! నీ పేరేమి ?

"నా పేరు దుప్పి !"

పులి : నీకేం కావాలి ?

దుప్పి : నాకు ముక్తి కావాలి.

పులి : అయితే కళ్ళు మూసుకో !

దుప్పి కళ్ళు మూసుకున్నది.

పులి : అంతే ! ఇక ముక్తికి వెళ్ళిపోతావు. కైలాసంలోకి వెళ్ళి కళ్ళు తెరిచి చూడు.



ఎతేరియా
అనెల్ జెసిక్ అనోడైన్ క్రీమ్
అన్ని నొప్పులను, బాధలను
వినారించును.
EUTHERIA
బెంగాల్ కెమికల్

డాక్టర్ వృత్తి చేయండి
విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.
ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:
Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY

పెప్స్ గొంతు మరియు
గుండె బిళ్లలను
మీరు
సేవించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును
ఉండలో వాడినా ఉపయోగ పెప్స్ పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు
గొంతు నొప్పి
పడిశెము, అధిక
శ్వాసము బలుబులు
దగ్గులను
త్వరితంగా నివారించును
ఏ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
డిస్ట్రిబ్యూటర్లు : ఆంధ్రప్రదేశ్ : మిస్సర్స్ వినోద్ & కం., పి. బి. బాక్స్ 148 హైదరాబాద్-12

బంగారు నడచిన బాట

— అంటూ పులి రెండు చేతులతో దుప్పి గొంతు పట్టుకుంది. దుప్పి వేషం వేసిన కోతి చచ్చినట్టు కొమ్మ మీద బోర్లగిలా పడుకొంది.

చిట్టికోతి దుప్పి నెత్తురు త్రాగుతున్నట్టు, మాంసం తింటున్నట్టు అభినయించింది. నక్క వేషం వేసిన కోతి కూడా అలాగే చేసింది. తరువాత రెండూ కలిసి ప్రేవుమన్నాయి.

పులి : శిష్యా ! ఈ నాటికిక సభ చాలింతము.
"పులిరాజు కొలువుకిక సర్వమంగాళం !
చిట్టికోతి భాగోతానికి సర్వమంగాళం !. ."
అని పాడి నాటకం ముగించాయి కోతులు.

చిట్టికోతి నాటకం జట్టు ఈ వీధి భాగోతాన్ని అడవిలో ప్రతిచోటా, మారుమూలల్లోనూ ప్రదర్శించి, జంతువుల మన్ననల్ని పొందింది. వాటి కళ్ళు తెరిపించింది. వాటికీ, పులిరాజుకు మధ్య క్రమంగా అంతరం ఏర్పడిపోసాగింది. మునుపటి వలె ఇప్పుడు అవి నక్కను గాని, పులినిగాని నమ్మటం లేదు. సర్వమంగళం, టక్కుటమారం ఇరువురూ ఆహారం సంపాదించుకోవటానికి ఇడుములు పడ వలసి వచ్చింది.

"శిష్యా ! ఇంత గడ్డు రోజులు దాపురిస్తాయని కలలో కూడ అనుకోలేదు" అన్నది పులి టక్కుటమారంతో.

"గురూ ! రోజులు మారాయి ! చిట్టికోతి అంటే ఏమోననుకున్నాను. అది చాలా గడుసు పిండంలా ఉంది. మన తెరమరుగున నాటకమంతా అది తెరమీది కెక్కిస్తూ ఉన్నది. ఇక జంతువుల విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవడం అసాధ్యం !" అంది టక్కుటమారం.

ఒకనాడు పులి కోతుల నాటకాన్ని ప్రత్యక్షంగా కూడ చూచింది. చిట్టికోతిపైన దానికి చాల కోపం వచ్చింది. అయినా, తన కోపాన్ని దిగమింగు కొన్నది. అది చిట్టి కోతిని అడవిలో నుండి బహిష్కరించింది. ఆ బహిష్కార శాసనాన్ని ఆకాశవాణి ఇలా చాటింపు వేసింది.

"కారడవిలో— శ్రీశ్రీశ్రీ సర్వ మంగళ చక్రవర్తి గారి ఏలుబడిలో నున్న సర్వులకు ఇందు మూలముగా తెలియజేయడ మేమనగా— ధర్మాలలో కెల్ల అహింస పరమధర్మం. అహింసయే మన సిద్ధాంతం. ఇటీవల కొన్ని రోజుల నుండి చిట్టికోతి అహింసకు వ్యతిరేకమూ, శాంతికి భంగకరమూ అయిన ప్రదర్శనలిస్తూ దేశద్రోహ నేరానికి పాల్పడింది. కనుక, ప్రజల శాంతి భద్రతలు, రాజ్య శ్రేయస్సుల దృష్ట్యా చిట్టికోతిని అడవిలో నుండి బహిష్కరించడం అవసరమైంది. ఈ శాసనాన్ని ఉల్లంఘించి చిట్టికోతి రాజ్యం వదలిపోక తన విద్రోహ చర్యలను కొనసాగిస్తున్నా, ప్రజ లెవరైనా ఆ విద్రోహ చర్యలలో పాల్గొన్నా, లేక సహకరించినా— అట్టి వారు కఠినముగా శిక్షింప బడుదురు. అంతా ప్రజా క్షేమం కోసమే ! ఇది రాజాజ్ఞ !. . ."

పాపం ! చిట్టికోతి రాజ్యం వదలి వెళ్ళి పోయింది.

అయినా గురుశిష్యులు మాత్రం జంతువుల అభిమానాన్ని మళ్ళీ సంపాదించుకోలేక పోయారు. తిండికి కరువు ఏర్పడింది. నాలుగైదు రోజులు కడుపుకు తిండిలేక, ప్రేగులు మలమల మాడి పోగా— ఇక బాహాటంగా వేటాడవలసిన అవసరం ఏర్పడింది.

అయినా, పులి తొందరపడక, దూరమాలోచించి ఒక నిశ్చయానికి వచ్చింది. అడవిలోని జంతువులతో శత్రుత్వం కొని తెచ్చుకుంటే— సర్వం నాస్తి ! తన ఆంతర్యం బట్టబయలై పోతుంది; పీలి కొండల మీద జింకలకు తనపట్ల ఉన్న సదభిప్రాయం చెరిగి పోతుంది; వైదాసంలో మన్న బంగారు తనను దరిదాపులకైనా రానివ్వడు; జింకలను, గోవులను గురించి తాను కనిన కల కలగానే ఉండి పోతుంది.

కాబట్టి మంచిగానే ఇక్కడి నుంచి మకాం మార్చివేయడం ఉత్తమోత్తమం ! తరువాత— పీలి కొండల మీద జింకలు ఉండనే ఉన్నాయి. పనిలో పని— ఏదో ఒక నెపంతో బంగారును కయ్యానికీడ్చి, అతని గోవుల్ని కాజేయవచ్చు.

పులి ఇలా ప్రకటించింది. "సోదరులారా ! నా శక్తి వంచనలేక న్యాయాన్ని, ధర్మాన్ని అనుసరిస్తూ నేటిదాక ఈ రాజ్య భారాన్ని వహించాను. కాని, ఈ నాడు ఒక్కటే చింత నా మనస్సును పీడిస్తున్నది. నాకు చావైనా రాదు. ఈ పాపిని తేరి పార చూడడానికైనా మృత్యువు భయపడుతున్నది గాబోలు ! చేయరాని పాపాలెన్నో చేశాను. తప్పు తెలుసుకున్నాను. తపస్సు కోసం ఎదురు చూస్తూ కేవలం వాయు భక్షణతో, భగవన్నామ స్మరణతో జీవయాత్ర కొనసాగిస్తూ ఉండగా— పిడుగు పాటులా ఇన్ని అపనిందలా ?. . . అందులోనూ— నా మంచితనాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకున్న మీరే నన్ను అనుమానించవలసిన దుర్గతి నాకు సంప్రాప్తమైనది గదా ! అయ్యో ! ఇక ఈ జన్మ లేల ? తపములేల ?. . ఈ శరీరమేల ?. . వెళ్ళిపోతున్నాను. నేను ఇక్కడ జీవించటం మీకు ఇష్టం లేనప్పుడు, మీకు ఇష్టంలేని పని నేను చేయలేను. మీ ఇష్టమే నా ఇష్టం ! మీ శ్రేయస్సే నా శ్రేయస్సు !. . . ముమ్ముందు— మీరు నా నిజాయితీని గుర్తించి, మళ్ళీ మన మధ్య అనురాగబంధం ఏర్పడగల శుభదినం తప్పక వస్తుంది. ఆనాడు వచ్చి మళ్ళీ మీ దర్శనం చేసుకోగలను. సెలవు !" అంటూ కన్నీళ్ళతో సెలవు పుచ్చుకొన్నది పులి.

టక్కుటమారం మాత్రం జంతువులను దుమ్మెత్తి పోసింది. "ఛీ ! మీవి గుండెలు కావు. రాతి బండలు ! ఇంతటి సుగుణరాశికి, పుణ్యశీలికి, పరమ పవిత్రునికి ఘోరమైన కళంకాన్ని అంట గట్టారు. అతని కడుపుకాలితే మీకు పుట్టగత్తు లుండవు ! మీరు సర్వనాశనమై పోతారు !. . వంశం లేకుండా పోతారు !. . ." అంటూ శాప వాక్యాలతో అది గురువుగార్ని అనుసరించింది.

(ఇంకావుంది)

నాయనా నా కర్మేనా ఆ దేముడే ఉంటే ఈ పాటులా నాకు ?' అని మరోసారి తన ఈశ్వరుడయిన భర్తని స్మరించుకొంది.

'తడిసి యొల్తాది, యెల్లపి. పి వెల్లను' అనేసి తిరిగి పోయాడు పురుషోత్తం. చదువూ వద్దు సామూ వద్దు అన్నమాటతో నాటి మనసు పాలలా విరిగిపోయింది.

బతిమాలి పిలిచింది కొడుకుని. అలిగిపోయాడు. నాను గాక రానసేసాడు. దుఃఖం దిగమింగుకోలేక ఏడిచాడు. తల్లి ఎప్పుడూ అన్ని మాటలు అనలేదు. తల్లి నెప్పుడూ ఎదిరించలేదు. ఈ రోజు తన ప్రవర్తన తనకే సిగ్గు అనిపించింది. తల్లి నోరు మూయాలి అనుకొన్నాడే గాని తోసేయాలని తోసేయలేదు. పడిపోయింది. తల్లిని అవమాన పరచాడు. పంతులు తిట్టాడు, బాబుగారు కోప్ప డ్డారు. ఎప్పుడూ తిట్టి ఎరుగని తల్లి కూడ తిట్టింది.

'మా నాయినంతానూ పదరా' అని చెయి పట్టుకుని లాగింది.

'పి వెక్కడో చస్తాను. పి వెళ్ళు' అని చెయ్యి విదలించుకొన్నాడు పురుషోత్తం.

కొడుకు అనకూడని మాటలు అనేస్తున్నాడు. వినలేకపోయింది 'నాయనా ఎవరికోసం ఈబటకు సెప్పు ఆడికోసం కాకపోతే, ఆడి నోట ఆమాట రావచ్చునా— విండునూరేళ్ళు బ్రతకాల్సిన బ్రతుకు. నాకెందుకు ఈ బతుకు సెప్పుబాబూ ? తల్లున్నాదనా తండ్రు న్నాడనా ?—ఆ దేముడు సర్గానున్నాడు, నాకే చెర. ఎలాగ బతుకుతున్నానో మీకు తెలవందేమున్నది బాబు. ఆ ఒక్క ఎకరం ఇచ్చిపోయినాడు ఆమారాజు. అదే కూడు ఒదే గుడ్డ. ఈడు ఇలా గంతేయె లాగ బతుకు తానుబాబు?' అని గొంతు నిండా ఏడుపుతో మొర పెట్టుకొంది. పంతులు ఆమె మాత్ప్రేమని వింటున్నాడు. బాబుగారు లోపలికి వెళ్ళి లాంతరు వెలిగించారు. ఆ లాంతరు వెలుగు ఆమె మీద పడుతోంది. తల్లి ఏడుపు, కొడుకు ఏడుపు వింత అంతర్వేదనని రేకెత్తించయ్.

'సీతమ్మా, చీకటవుతోంది. వర్షం కొంచెం తగ్గినట్టుంది. వెళ్ళిపో. వాడు ఇక్కడ ఉండేవాడే గదా ?' అని చెప్పి, 'కన్న తల్లి కడుపుతీపి అలాం టిది', అని పంతులుతో, 'వీడిక్కొంచెం బుద్ధి చెప్పండి. పెద్దవాళ్ళ మీద చెయ్యి చేసుకోవడం నేర్చుకున్నాడు. ఏ దిక్కూలేని ఆడది పాపం సీతమ్మ' చెప్పారు బాబుగారు.

బాబుగారి మాటలు ఓదార్చాయి. పంతులు కూడా మంచోడే అనుకొంటూ కోడిని పట్టుకు వెళిపోయింది సీతమ్మ వర్షంలో వానుతో.

బాబుగారు తన గదిలో యోగాసనాలు వేసు కొంటున్నారు. ఆ తర్వాత ఓ అరగంట ప్రార్థన. తర్వాత వంట మరో గంట. చివరికి పదికి పడు కుంటారు.

'బాబుగారూ, పురుషోత్తంని పంపించాను. పత్యం నాలుగు దినాల క్రితం ఓ కోడిని ఇస్తానన్నాడు. అందుకు ఎందుకో ఈ రోజు తినాలని ఉంది'' అన్నాడు పంతులు.

అప్పుడే బాబుగారు ఆసనాలు ముగించారు. విశ్రాంతి తీసుకొంటున్నారు. పంతులు మాట

తీర్పుచెప్పిన రోజు

25 వ పేజీ తిరువాయి

విన్నారు. ఆయనకి కోడి తినాలని ఉంది. వారానికి మూడు నాలుగుసార్లన్నా తినలేకపోతే సహించదు తిండి. చిన్నప్పటి నించీ అలవాటయిపోయింది మరి !

'పంతులు గారూ, తిండికి తొరకోళ్ళండి. నాకు గఫూర్ అని ఒక స్నేహితుడుండేవాడు. మేము లారీ తీసుకొని వెళ్ళామంటే ఏదో ఒక పల్లె దగ్గర ఆపి రెండు కోళ్ళు కొనేసేవాళ్ళం. మా దగ్గం పాత్రలు, పిండి అన్నీ ఉండేవి. ఓ చెట్టు కింద మూడు రాళ్ళు వేసేసి నేను శుకారొట్టె రెండు డజనులు చేసేసే సరికి గఫూర్ రెండు కోళ్ళని ఏ కీలుకి ఆ కీలు విడ గొట్టి తెచ్చేవాడు. అర్ధశేరు నూనెవేసి నూనెలోనే ఉడికించేవాళ్ళం. వాడా ? వాడు వండాలి మాంసం. పట్టుకొన్నాడా రెండు కోళ్ళు వూదేయగలడు.'

ఆ రోజులు జ్ఞాపక మొస్తే గుండ్రని మొగంతో మెరిసే రాగిరంగుతో, పగడ మంత కుంకను బొట్టుతో, కాశీ విశాలాక్షి లాంటి కళ్ళతో, తీపి మనసుతో, మనసు నిండా వెన్నెల్లా తానే అయి పోతుంది పార్వతి. వయసులో పార్వతిని లేవదీసుకొని ఉత్తర దేశం వెళిపోయాడు. పదే రాల అస్థిని గడ్డి పోచలాగ చూసాడు. కులం పరువు మట్టి కలిపిన

వాడు బతికితేనేరం చస్తేనేం అనుకొన్నారంతా. ఒక లారీ కంపెనీలో క్లీనర్‌గా చేరాడు. డ్రైవ రయాడు. ఒక ఇల్లు కట్టించుకొన్నాడు. ఒక లారీ జాయింట్‌గా కొన్నాడు. ధనవంతు డయాడు. కొడుకులు నలుగురూ ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడ గలిగారు.' వచ్చిన పిల్లలని చేసుకొన్నారు.

అంతలో పార్వతి చనిపోయింది. బ్రతికి నన్నాళ్ళూ ఆమెకి పుట్టిన వూళ్ళో బ్రతకాలని ఉండేది. ఆ వూరిలోని చెట్లూ, దేవాలయాలూ, నూతులూ, తోటలూ, పొలాలూ, పెద్ద చెరువు గట్టూ అవన్నీ ఆమెకి గుర్తుకి వచ్చేవి. వెళిపోదా మంది. తను ఐశ్వర్యానికి విలువ ఇవ్వక పోతారా అనుకొంది. వద్దన్నాడు. మానిండి మంటు బతి కింది వూరు — అన్నాడు. చనిపోయిన తర్వాత అస్థికలని గంగలో కలపడానికి కాశీ వెళ్ళాడు. పంత కర్ణికలో కర్మ చేయిస్తుంటే శ్యామ ప్రసాద్ కనబడ్డాడు. శ్యామప్రసాద్ చెప్పాడు. 'పి భార్య కోరిక తీర్చు. ఎందు కొచ్చిన ఆర్భాట ఇది ? పోయి మీ వూళ్ళో ఒక సమాధి కట్టించు. చుట్టూ పూ.తోట వెయ్యి అక్కడే ఒక చిన్న గుడిసె కట్టు కొని ఈ మిగిలిన నాలుగు రోజులూ రామా కృష్ణా అనుకొంటూ గడిపెయి' అని. ఆ మాటలు ఆకర్షించాయి. ప్రతిధ్వనించాయి. బాధ్యతా బరువూ కొడుకులకు అప్పజెప్పి వచ్చేసాడు.



ఆంధ్రసచిత్ర వారపత్రికలో

ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడును.



ఉత్తమ చికిత్స

ఏకారణముల చేతనైనా నరముల బలహీనత కలిగినచో వెంటనే 15 నయాపైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి:

డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F-U. (Ceylon)
సెక్సుస్పెషలిస్టు, నాగేశ్వరరావు పంతులురోడ్,
పూర్ణాపిక్చర్సువద్ద, గాంధీనగరం, విజయవాడ-3

తామరకు లిచెన్‌సా

సుప్రసిద్ధమైన
జర్మన్ నివారిణి
ప్రతిచోటా డాక్టర్లు
సిఫారసు చేస్తారు
ఈ క్రిందివాటికి నివారణకరము
అమోఘము అగు క్రిమినివారిణి

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పుళ్లు
- మడమపగుళ్లు
- చాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి ఇండియాలో [illegible] తయారు చేయబడును

ది డాలర్ కంపెనీ

337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1

పెద్ద కెమిష్టుల అందరివద్ద లభించగలదు

3DOL-1 TG

తీర్పున చెప్పేసరోజు

ఇక్కడ వూర్లో అన్నయ్యలిద్దరూ చనిపోయారు, ఒక తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. వాళ్ళు తమ దగ్గరే ఉండమన్నారు. కాని ఇష్టంలేదు. ఈ చిన్న మెట్ట భూమి కొనుక్కొని, తోటవేసి, సమాధి కట్టించి, రెండు గదులు వేయించి ఉంటున్నాడు పార్వతితో.

బాబుగారు జ్ఞాపకాలు చదువుకు పోతున్నారు.

పురుషోత్తం వెళ్ళి చాలా సేపయింది. ఇంకా రాలేదు. కుంపటి కోని బొగ్గులు ఆరిపోతున్నాయి. మరి కొంచెం వేయాలి అని పంతులు గదిలోకి వెళ్ళాడు.

ప్రార్థనకి వేళయిందనుకున్నారు బాబుగారు.

* * *

అర్ధరాత్రి దాటింది. వర్షపు చలిగాలికి వొళ్ళు కుప వస్తోంది. ఆకాశమనే సముద్రపు గట్లు తెగిపోయి లోకాన్ని ముంచెత్తేస్తున్నట్టుగా హోరున వర్షం కురుస్తోంది. చీకటి దట్టమయిన మబ్బులతో ప్రతిమనిషినీ వూపిరాడనంత గట్టిగా చుట్టేసింది. పశువు లేమయి పోయాయో, పంట లేమయి పోయాయో, ప్రజలేమయి పోతారో అన్న బెంగతో ఆ వూళ్ళోని జనానికి కంటికి కునుకు పట్టడం లేదు. సాయంత్రం ఆరంభించింది మొదలుగా కుండలతో పోసినట్టు తెరిపి ఇవ్వకుండా కురుస్తోంది వర్షం. ఇళ్ళు కారిపోతున్నాయి. నిద్రలేదు. గోడ కానుకొని కూచొని కునుకుపాట్లు పడుతున్నారు. ఎప్పటికి తెల్లవారుతుందా ప్రపంచమేమయి పోయిందో, ఎప్పుడు చూస్తామా అనే ఆతృత ప్రతి హృదయంలోనూ కెరటాల్లాగ కొట్టుకొంటోంది.

గోడ కానుకొని కూచొన్న సీతమ్మ కొడుక్కి నిద్ర ఉందో లేదో ఆలోచిస్తోంది. ఆమెకి నిద్రలేదు. కారుతోంది ఇల్లు. అంతలో వూర్లో, యెక్కడెక్కడో, ఏవేవో, కేకలు, గోల, ఏడుపులు, అరుపులు అస్పష్టంగా వినబడుతున్నాయి. భయాన్ని గుండెల్లో రుబ్బుతోంది ఆ సంచలనం.

'అయ్యిమో! సీతమ్మా, జంగమయ్యా, కిష్టన్నా, సూరయ్యా, రాముడూ, సోమయ్యా లెగండ్రా. లెగండ్రా — పెద్ద చెరువు గట్టు కొట్టేసింది. లెగండ్రా లెగండి. వూరు మునిగి పోతన్నాది లెగండ్రా' వెంకన్న గొంతు వినబడుతోంది.

'మగోళ్ళు పారలు, ఆడోళ్ళు తట్టలు పట్టుకొని పదండి పదండి, పెద చెరువ్ గట్టుకాడకి పదండి పదండ్రా' ప్రెసిడెంట్ గొంతు వినబడింది.

గంగమ్మ తల్లి తనని కుమ్మేసి పాతాళానికి తొక్కేసినట్టయింది సీతమ్మకి. పెద్ద చెరువు గట్టునే ఆమె పొలమంతా ఉంది. గంగమ్మ తల్లి పొట్ట పెట్టుకొంది ఒక సంవత్సరం. బ్రతుకంతా నీటిపాలయి పోయింది. తట్ట అందుకొని బయటికి వచ్చింది. వర్షం కొరికేస్తోంది. అచ్చిమిని లేపబోయింది. అప్పటికే మనుష్యులు ఎవరికి ఏది దొరికితే అది పట్టుకొని పరుగులు తీస్తున్నారు. వీధులు నిండా నీరు పారుతోంది. పిలవట దొణికి అచ్చిమి గొంతు సీతమ్మ కళ్ళ దగ్గరే పలికింది. చీకటి.

టార్చిలైట్ల కాంతి దూసుకొంటూ అర్ధ దిక్కంగా పడేసిన వన్నెటి పిడుగాటి ముక్కల్లాగ పెద్ద చెరువు గట్టు మీద జనంతో పాటు కనబడుతోంది. వూర్లో జన మంతా చేరుకొంటున్నారు.

గజ ఈతగాళ్ళు కొంత మంది తెగిపోయిన గట్టు దగ్గర పనేలా ప్రారంభించడమా అనే ఆలోచనలో ఉన్నారు. తలకొక ఆలోచన తట్టుతోంది. స్కూల్ బిల్డింగ్ కోసం తెచ్చిన ఖాళీ సిమెంటు బస్తాలున్నాయి. ఇసిక ఒప్తా యున్నాయి. ఇసిక నింపి అవి వేసేస్తే పని జరుగుతుందని ప్రెసిడెంట్ అభిప్రాయ పడి పంపించాడు బస్తాలు తెమ్మని కొందరిని. ఇంకొందరు తల మీద రాళ్ళు పట్టుకు వంచొన్నారు. కుర్రాళ్ళు కొందరు మొగలి చెట్లు పట్టుకు వచ్చేసారు. మనిషి తట్టలతో ఎంతో మంది నిలబడ్డారు గట్టున. ప్రవాహాన్ని ఎలా ఆపడమన్నది ఇంకా తేలలేదు. పాతిక మంది కుర్రవాళ్ళు ఉరికారు ప్రవాహంలోకి. సరి. వంద మంది. మనిషిని పట్టుకు మనిషి. మనిషిని దాసు కొంటో మనిషి. భుజం భుజం కలిపింది. గోడలాగ. రొమ్ము నీటిలో దిగి కోటి గుర్రాల శక్తితో వరద. కోట్లకోట్ల ఆత్మల బలంతో కుర్రాళ్ళు తాండవ దహనం భంగపుచ్చటానికి వచ్చిన ఇంద్రుడి మేఘాల్లాగ ప్రవాహం. అర్జునుని అస్త్రచక్రంలాగ అడ్డుకొన్న యువ్వనం.

అంతలో దిగుపేట మునిచేసిందని ఎవరో అన్నారు. గుసగుసలు. ఎక్కడి తట్ట అక్కడే పడేసి అంతా పారిపోతున్నారు. ప్రెసిడెంట్ కేకలు వేస్తున్నాడు. 'ఊరు ముంచేస్తుందిరా ఉండండి' అని చాలా మంది ఆగిపోయారు. చూడాలని పరుగులు తీసారు కొందరు. ఈ చీకటిలో ఏం కనబడుతుంది ? ఎక్కడి కెళతారు ? ఏం చూస్తారు ?

గుండె కొట్టుకొంటూ సీతమ్మ కూడా పరుగెత్తింది.

* * *

ఎంత మేఘం ! ఎంత చీకటి ! ఎంత వర్షం ! ఎంత చలి ! అయినా ఎక్కడి నుంచో కాంతి కళ్ళల్లోకి వస్తోంది. మేఘాలు దొంగల్లాగ పట్టుబడిపోతున్నాయి. వేశ్యల్లాగ తెల్లబోతున్నాయి. దూరంగా చెరువు దగ్గర గోల బాబుగారికి వినబడుతోంది. ఇంకా వర్షపు తెరలు దట్టంగా. ఏం జరుగుతుందో, ఏమిటో !

లేచి ప్రార్థనకి కూచొన్నారు. కాని మనసు మనసులో లేదు. మనిషి మనిషిలా లేదు. ఆయన మనసంతా దేవుడి మీద లేదు. రాత్రి తృప్తిగా తిన్నాడు. పంతులు ఎలాగయితేనేం మాంసం కూర వండాడు. మత్తుగా నిద్రపోయాడు. చలేస్తే దుప్పటి కప్పుకొన్నాడు. ఇల్లు కారింది. కాని తన పక్క మీద కాదు ఎక్కడో. అంతేలే సుఖంగానే ఉంది. కాని ఎక్కడో ఎక్కడో చెరువు దగ్గర జనంలాగ మనసు కుంచించుకు పోతోంది. మనసులో చైతన్యం తెరల వెనక మంద మందంగా గజ్జెల ఘల్లుఘల్లు సవ్వడి వినబడుతోంది. మెల్లగా బహుళ పంచమి చంద్రుడు ఉదయించి

చిట్టిగా కల జ్ఞాపకానికి వస్తోంది. పిల్ల తర్వాత పార్వతి కనబడింది. గుండె మీద తెల్లని పావురాన్ని నిమురుతోంది. ఆ పావురాన్ని నేనూరా పెంచు కొంటానని అడిగాడట! తను ఇవ్వనన్నాడు. పార్వతి ఏడుస్తోంది. అంతలో పెద్ద పందికొక్కు వచ్చింది. ఆ పావురాన్ని కరచుకు పారిపోయింది. పార్వతి లేదు. ఆ స్థానంలో సీతమ్మ ఉంది. పిచ్చిగా నవ్వుతోంది. సీతమ్మ ఎప్పుడూ అలా నవ్వదు! మరి కలలో ఎందుకలా నవ్విందో!

పావురాలని చూడాలనిపించింది బాబుగారికి. లేచారు ప్రార్థనసుంచి. బయటికి వచ్చారు. పావురాళ్ళు గూళ్ళు విడిచి రావడంలేదు. వర్షం తీవ్రత తగ్గిందేకాని కురుస్తూనే ఉంది. పెరుగుగదిలోని వంతులుకోసం వెతికారు. వంతులూలేడు. పురుషోత్తమూ లేడు. బయటికి గడియ వేసివుంది.

* * *

మునారు పదిగంటలవేళ వంతులు వచ్చాడు. బట్ట లు, ఒళ్ళు బురద బురదగా ఉన్నాయి. బాగావర్షంలో తడిసి పోయాడు. ఆశ్చర్యంగా ఉంది బాబుగారికి. ఏ మిటిదంతా? ఏమయింది? సందేహాలు, ఆలోచనలు వంతులు పురుషోత్తంతో కూడా ఉన్నాడు. వాడి బట్టలూ తడిసాయి. బురదకొట్టుకు పోయాయి.

'ఏమిటి? తెల్లారే ఎక్కడికెళ్ళారు?'

'పెద్దచెరువు గట్టు పోయింది కదా!'

'అయ్యయ్యో!'

'ఊరంతా వెళ్ళి, రాత్రంతా గట్టువేస్తూనే ఉన్నారు పాపం'

'ఊర్లో నష్టమా?'

'దిగువ పేటంతా మునిగి పోయింది. పాతిక ఇళ్ళు కూలిపోయాయి. పిల్లలవెత్తుకు రాత్రంతా మంచా న్నారు. గింజలు, కుండలూ గట్రా అటుకమీద పెట్టుకున్నారు కొందరు. అవి కూడా పోగొట్టుకు న్నారు కొందరు. ఇళ్ళునిండా, ఊరినిండా పాములు. పాపం సగం చచ్చి ఉన్నాయి, లేకపోతే— రాజయ్య గొర్రెలు పాతిక యేమయాయో!'

'పాపం కరువులో అధిక మాసం!'

వరదలు కొట్టుకు పోయిన గడ్డిపోచలా ఉంది మనసు. వంతులు పంటనష్టం గురించి చెప్పాడు. బడికి వరద సెలవు ప్రకటించారట. వరదలో కూలి పోయిన ఇళ్ళవారందరూ బడిలో తలదాచు కుంటు న్నారట! ప్రెసిడెంటు మరికొందరు పెద్దలూ భోజనాలు ఏర్పాటు చేస్తున్నారట!

'వరదలో కోడిపోయిందని ఏడుస్తోంది సీతమ్మ పాపం' అన్నాడు.

వంతులుమాట అర్థంకాలేదు బాబుగారికి.

'రాత్రి చివరికి మన పురుషోత్తం తెచ్చాడు —తల్లికి తెలికుండా'

"అయితే పత్యం ఇవ్వలేదన్నమాట!" ఆశ్చర్యం మునుగు కప్పింది. కుర్రాడుగట్టివాడే అనుకొన్నారు బాబుగారు. తనపట్టుదల ఎలాగయితేనేం సాధించాడు.

'గొప్పరుచిగా వండారు. బావుంది. లేతది కదా? మహారుచిగా ఉంది' అన్నారు బాబుగారు.

బాబుగారి ప్రశంస పురుషోత్తం విన్నాడు. ఆ తులువమాట పురుషోత్తం మనసులోని పువ్వులమీద తక్కెడు తడిమన్ను పడేసి కప్పేసి నట్టయింది. ఎక్క డికో అనంతంలోని విర్మలత్వంలోకి ఎగిరిపోతున్న చిట్టి కాళ్ళకి తాళ్ళుకట్టి క్రిందికి లాగుతున్నట్టుంది. వంతులు తనని దోషిని చేశాడనే బాధ వెన్ను పూస లని పట్టుకుని తుంచేస్తున్నట్టు అవుతోంది.

ఆ కోడి వరదలోపోయిందో లేక ఎలాపోయిందో తనకి తెలీదు. దొంగలాడి తీసుకురాలేదు తను. ఆ బాధతో తలదించుకున్నాడు.

"ఘటికుడివే" అన్నారు బాబుగారు.

క్రమంగా వర్షం విడిచిపెట్టింది. గాలి తగ్గింది. పావురాలన్నీ మేతకి బయటికి వచ్చాయి. బాబుగార్ని మాకలుతెచ్చి చల్లాడు. అన్నీ గంతులు వేసుకొంటూ రెక్కలు విదుచుకుంటూ వేసుకుంటున్నాయి. బద్ధ కాన్నంతటినీ వదిలించుకుంటున్నాయి. చిన్నగంతు లతో ఆడుకుంటున్నాయి.

పిలం పావురాలే అన్నీ కనబడుతున్నాయి. తెల్లని రాలేదు ఎందుకు రాలేదా అని చూశారు. గూళ్ళ దగ్గరికి వెళ్ళాడు. ఒక్కపావురం కనబడింది గూట్లో రెండోది గుడ్లమీద ఉందేమోనన్న సందేహం కలిగింది. ఎంతవెతికినా కనిపించలేదు. పిలం పావురాలని వెతికార్ని లెక్కపెట్టారు. ఆ పావురాల్లో ఒకటి తక్కువ రాత్రంతా వర్షం. పందికొక్కురాలేదు. ఏమిటో, ఏమిటో!

బాబుగారికి మరోసారి రాత్రికల స్మృతిలో తటిల్లు మంది.

బాబుగారి తొందరగానే గదిలోకి వెళ్లి వెతికారు తన గదిలోకి పోయాడు. పురుషోత్తంని ఇంటికి పొమ్మన్నాడు. వినిపించగానే పురుషోత్తం తన దారిన తాను వెళ్ళిపోయాడు కాని వంతులని చూడ డానికి భయంగా ఉంది. అసహ్యం కలుగుతోంది. ఏదేశమేనా పోతే బాగుండు ననుకొన్నాడు. అంతలోనే తల్లికన్నీరు గుర్తుకొచ్చింది. ఉహూ చదువు యింక వద్దు. ఇకొద్దు. అనుకొన్నాడు.

బిక్కుబిక్కుమంటూ చూస్తున్న ఒంటరి తెల్లటి పావురం గూటిలో కనబడుతోంది. అంతే ఇంకేమీ కనబడటంలేదు బాబుగారికి.

మనసులో పురుగులు ప్రాకుతున్నట్టుయింది. అనుమానుని తనే పురుగులతో, కంపుతోవున్న మురికి లోకి తొక్కేసినట్టయింది. ఇంగ్లీషువే ధ్వనులు విన వస్తున్నాయి. తన గుండెమీద ఎవరో ఉలిపెట్టి సుత్తితో కొడుతున్నారు.

ధ్వనులు......ధ్వనులు....ప్రతిధ్వనులు.

'ఏది జరిగినా మనమంచికే. ఎవరో దొంగలాడే చేశాడాకో. ఏం చేస్తావు? ఎవర్నడుగుతావు? ఎవరు తెస్తారంటావు?'

సీతమ్మ కనిపించింది పార్వతిలాగ.

శంకరాచార్యులకి, యోగదృష్టిలో, అనాగ్ర్యంలో ఉప్పు కనుడు కనబడ్డాడు. ★




వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎల్లి లేబిలు

త్రాగి దగ్గును ఎదుర్కొండి








విడవకుండా వచ్చే దగ్గు మొదలైన రోగములను ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది, దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది. వాటర్‌బరీస్ కాంపౌండ్ మూడు విధములుగా పనిచేస్తుంది: దానిలోని క్రియోసోట్ మరియు గయెకోల్ దగ్గునుండి ఉపశమనము కలిగించును. దానిలో చేరే ఇనుముయొక్క తత్త్వము, బలవర్ధక పదార్థములు, మాల్ట్, స్లీహా సారములు ఆకలిని పుట్టించును. కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును.

ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎల్లి లేబిలుగల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.




వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయెకోల్ కఫమును విడదీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు కుళ్లటను అడ్డును. అవి ఊపిరితిత్తులను శుభ్ర పరచును, దగ్గు, జలుబు, ఉబ్బసవు అసౌఖ్యము, శ్వాస నాళవు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

వాటర్‌బరీస్ కాంపౌండ్

దగ్గు, జలుబు, శ్వాసనాళవు అస్వస్థతలు, ఉబ్బసవు అసౌఖ్యములను
నివారించుటకు శక్తిని కలిగించును

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్, బొంబాయి



జ రి గి న క థ.

విభిన్న మనస్తత్వాలు గల ఐదుగురమ్మాయిల తండ్రి రామయ్యగారు. ఆయన స్నేహితుని కొడుకు సుధాకర్ మద్రాస్ నుండి వచ్చి కళను ప్రేమిస్తాడు. పెద్దలంతా కళను వాళ్ల బావ శేఖర్‌కిచ్చి వివాహం చేయాలనే సంకల్పంతో ఉంటారు. అందుకు భిన్నంగా శేఖర్ శారదచే ఆకర్షింపబడ్డాడు. శేఖర్‌తో సినిమా కెళ్లిన కళను సుధాకర్ స్నేహితుడు మోహన్ చూసి బయటికెళ్ళిపోతాడు. మోహన్ సుధాకర్ విషయాలేవైనా చెప్తాడేమో తెల్సుకోవచ్చనుకున్న కళ చాలా నిరుత్సాహపడుతుంది. కళ సుధాకర్‌ను మరచిపోయిందని భావించి మోహన్ చాలా బాధ పడ్డాడు. వైజాగ్ నుంచి తిరిగి వచ్చి గీతని కల్సుకుంటాడు. కళనైతే వివాహం చేసుకుంటానని తల్లికి తెలియజేస్తాడు. కొంత వాగ్వివాదం జరిగిన మీదట సుధాకర్ తండ్రి రామయ్యగార్కి ఆ విషయాన్ని తెలియజేస్తూ ఉత్తరం వ్రాస్తాడు. మరదలితో మళ్ళీ కనబడితే ప్రాణాలు దక్కవని శేఖర్‌కు రామన్న ఉత్తరం వ్రాస్తాడు. తనకు కళను చేసుకోవటం ఇష్టం లేనట్లు కళ బలవంతంమీద రామయ్యగార్కి వ్రాయటానికి విశ్వ్రయత్నిస్తుంటాడు శేఖర్.

(గత సంచిక తరువాయి)

"అరె! నువ్వా అన్నయ్యా ? ..... పద ! ఇంటికిపోదాం !" చుట్టూ ఉన్న గుంపును తోసుకుంటూ వెళ్లి ఒక రిక్షాను బేరమాడి తీసుకొచ్చింది ప్రియ. సారంగను అందులో కూర్చోబెట్టి తనూ ఎక్కింది. దారిపొడవునా సారంగ పడిపోకుండా మీద చేతులేసి గట్టిగా పట్టుకుంది.

త్రోవలో ప్రియ క్షమార్పణ చెప్పుకున్నది.

"నువ్వనుకోలేదురా అన్నయ్యా !.... బాగా దెబ్బలు తగిలాయా ?"

సారంగ మాట్లాడకుండా మూలిగాడు.

"ఆడపిల్లల జడలు గుంజటం ఎప్పటినుంచి ? అమ్మమ్మతో చెప్తానుండు !" అంది కోపంగా ప్రియ.

సారంగ బుగ్గలమీదినుంచి చేతులుతీసి దీనంగా ప్రియ రెండు చేతులూ పట్టుకున్నాడు,

"అమ్మమ్మతోకాని తాతయ్యతో కాని ఆమాట అనకే బేబీ ! నువ్వు ఎంతో మంచిదానివి !" అన్నాడు నెమ్మదిగా ఆగి ఆగి మాట్లాడుతూ.

సారంగ కళ్లలో కనబడుతున్న దిగులును ప్రియ చూడలేకపోయింది. ఏం చేయలేక అరచేతులకేసి చూసుకుంది. పిత్తవకొద్దీ లాగి .... పాపం ! అన్నయ్యకు ఎంత బాధగా ఉన్నదో ?

రిక్షా గేటు ముందు ఆగేసరికి ప్రియ తన ఆలోచనలో నుంచి తేప్పరిల్లింది. వరండాలో మెర్క్యురీ బల్బు వెలుగులో అమ్మమ్మ మెట్ల కానుకుని కూర్చునిఉంది. సారంగకు ప్రాణాలు ఎగిరిపోయినంత పనయింది. అయినా చేతులు క్రిందికి దించుకుని ధైర్యంగా దాటుకుని పోబోతున్న సారంగను అమ్మమ్మ చెయ్యి పట్టుకుని ఆపింది.

"సారంగా! మీ ఫ్రెండెవడో ఇప్పుడే వచ్చి వెళ్ళాడు!" సారంగ 'ఊ' అనకముందే అమ్మమ్మ సారంగ ముఖం కేసి తేరిపార చూచి గబగబా లైటు క్రిందికి ఈడ్చుకొని వెళ్ళింది. ముఖం మీద కొట్టిన ఆనవాళ్ళు చూసి అమ్మమ్మ కంగారు పడింది.

"అయ్యో ! ముఖంమీద ఇవేమిటిరా ?..... అయ్యో ! అయ్యో !" అంటూ అమ్మమ్మ బుగ్గలు నొక్కుకున్నది.

రంభ తోకాడించుకుంటూ సారంగ దగ్గరకు వచ్చింది.

సారంగ బాధలేనట్టు నటిస్తూ గొంతుకని ప్రయాసతో పెచ్చిస్తూ అన్నాడు.

"బేబీని తమాషాచేద్దామని జడపట్టుకుని గుంజితే ఆ రోడ్డుమీదే వెంచోపెట్టి ఎడాపెడా వాయించింది అమ్మమ్మా !"

అమ్మమ్మ ప్రియకేసి మందలిస్తున్నట్టు చూసింది.

"అదేమిటే ? సరదాకు పట్టుకుని లాగితే దెబ్బట్టు కొట్టావ్ ?" ప్రియ దిక్కుముఖం వేసుకుని నిలబడింది.

సారంగ అడ్డుకున్నాడు.

"అదికాదు అమ్మమ్మా ! బేబి ఎవరో పోకిరి వెధవ అనుకున్నదట !........"

అమ్మమ్మ ముఖం వికసించింది.

ప్రియవంక ఆప్యాయంగా చూస్తూ "అది అల్లరి చిల్లరి పిల్లకాదురా— మన బేబీలాంటి బుద్ధిమంతురాలు లోకంలో కంటికాగడాపెట్టి వెదికినా కనబడదనుకో !" అంది.

సారంగ మూలుగు విని అమ్మమ్మ గబగబ సారంగను గదిలోకి తీసుకెళ్లి మక్కమీద పడుకోబెట్టింది. రంభ కూడా వెనకాలే వచ్చి దిగులుగా మంచానికెదురుగా పడుకుంది.

"కుక్క విశ్వాసం దేనికీ ఉండదు !" అనుకున్నాడు సారంగ అంత బాధలోనూ చిన్నబోయినా రంభ ముఖం చూసి.

"కొంచెం అరగదీసి పట్టువేస్తే సలుపు ఉండదురా !" అంటూ అమ్మమ్మ లోపలికెళ్లింది.

ప్రియ అపరాధిలా కళ్లనీళ్లు పెట్టుకుంటూ తొందరపాటు చేటు అని వూరికే అన్నారా ?.... ఒక్క క్షణం ఆగి ముఖంవంక చూస్తే ఏం టయ్యేది? అన్నయ్య నోరెత్తడానికి కూడా సందు ఇవ్వలేదు.. రోడ్డుమీద అందరూ నిలబడి తమాషా చూస్తుంటే తనూ, అన్నయ్య ఏం జరగనట్టు రిక్షాలో కూర్చుని వచ్చేశారు. ఇప్పుడా దృశ్యాన్ని తలచుకుంటే తల తీసేసినట్లుగా ఉంది......నడి రోడ్డులో 'తమాషా' ఏమిటి ? అన్నయ్య చెప్పిన మాటల్లో నిజం ఎంత ? ఎవరి జడ లాగబోయి తన జడ లాగాడో ?

సారంగ మెల్లిగా "బేబీ" అని పిలిచాడు.

ప్రియ కళ్ల నీళ్లు తుడుచుకుని మంచానికి దగ్గరగా వెళ్లింది.

"గట్టిగా కొట్టానా అన్నయ్యా ! నువ్వనుకోలేదురా ?.....కోపం వచ్చిందా ?" అంది మళ్లా నొచ్చుకుంటూ.

సారంగ లేచి కూర్చుని తలగడను ఒళ్లో పెట్టుకున్నాడు తలగడమీద మొడుకులాన్చి ముఖాన్ని చేతుల్లో దాచుకున్నాడు. కాస్సేపయ్యాక సర్దుకుని కూర్చుని "బేబి ! నాకో సాయం చేసిపెట్టవూ ?" అనడిగాడు దీనంగా చూస్తూ.

ప్రియ మౌనంగా సారంగ వంక చూసింది.

సారంగ గొంతుక సవరించుకున్నాడు.

"ఆ అమ్మాయిలేదు బేబి ?...... ఆ అమ్మాయిని మనింటికోమాటు తీసుకురావూ ?"

ప్రియ నవ్వింది.

"ఏ అమ్మాయంటే ఏ అమ్మాయో నాకేం తెలుస్తుంది ?"

సారంగ గుమ్మంకేసి అమ్మమ్మ రావటంలేదని ధైర్యం తెచ్చుకొని గొంతుక తగ్గించి చెప్పాడు.

"అదే!... ఆ రోజు నువ్వు వెంటబెట్టుకుని తీసుకురాలా ఇద్దరమ్మాయిల్ని?.. అందులో తెల్లగా ఉన్న అమ్మాయిగాక మరో అమ్మాయి..."

"చిత్రా?" అంటూ ఆశ్చర్యంగా చూసింది ప్రియ. మళ్ళీ "ఆ అమ్మాయితో నీకేం పని?" అంది గట్టిగా.


అమ్మమ్మ వింటుందేమోనని హడలుకున్నాడు సారంగ.


సారంగ క్రిందకు పెట్టిన కాళ్ళను మంచంమీది కెత్తి నీరసంగా పడుకున్నాడు.

"బేబీ!.. ఇది నా డెత్ బెడ్...!" అన్నాడు మెల్లిగా.

ప్రియకు నోట మాట పెగిలి రాలేదు... రెండు బుగ్గలూ ఇంతలేసి వాచి, సెప్టిక్ అయి అన్నయ్య

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం





అశోకా శాండల్ వుడ్
ఫేస్ - టాల్కం - ఆల్ పర్పస్ పౌడర్లు


ఉత్తమమైనమైసూరు చందనముతో తయారైనవి. వీటిని ఉపయోగించిన దినమంతయు దేహమునకు చల్లగా మంచి వాసన తాజాగా నిలుపును. ముఖ్యంగా చెమటకాయ, చెమటగుల్లలు వగైరా చర్మవ్యాధులను నివారించివేయును.




విజయా కెమికల్స్
మద్రాసు-7.

నలహరి
శరీరోత్పన్న ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు అత్యద్భుతమైనది. నరాల బలహీనతకు వైద్యులు వాడే శక్తి. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు. 27/- ఎడ్వాన్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
ఆజంపురామార్కెట్ వద్ద, మలక్‌పేట బిల్డింగ్స్
హైదరాబాద్-24 (ఆంధ్ర ప్రదేశ్)







రొట్టంతా ఏమైపోయింది?

పోల్సన్ వెన్న

పూయబడిన రొట్టె బల్లమీద ఎక్కువసేపు వుండదు. రుచికరమైన పోల్సన్స్' వెన్న కుటుంబములో అందరికీ ప్రీతి. అది ఆరోగ్యానికి చాలా మంచిది కూడా. కావలసిన పుష్టిని, శక్తిని, సమకూరుస్తుంది. మీ జీవితాన్ని అధికానందభరితమొనర్చుకోండి — పోల్సన్స్' వెన్న వాడండి!

పోల్సన్స్ వెన్నలో ప్రతిదానితోను మరియు శుద్ధి వున్నది

బహుమాన కూపన్‌లను కూడబెట్టండి.

పోల్సన్ — కాఫీ, నెయ్యి, పిండి మరియు టీ సందర్భమున ఇంట్లో వాడుకపడం కూడా.

పోల్సన్ లిమిటెడ్ — బొంబాయి • ఆనంద్ • పాట్నా

PL-1167 4 TEL 60

[illegible]గానీ...? [illegible]
ఉంటున్న మాటల్... అన్నయ్య వాళ్ళా మనుష్యుల్లో కడి తగ్గలేదా? ఏ ప్రాయశ్చిత్తం చేసుకుంటే ఈమ అన్నయ్యను రక్షించుకోగలదు ?

"అన్నయ్యా!" అంటూ [illegible] ప్రీతి.

[illegible] గంగారు వచ్చాడు.

"మేమ [illegible] [illegible]... [illegible] [illegible] [illegible] [illegible] తీసుకు వచ్చావంటే..."

ప్రీతి మనస్సు [illegible].

"అమ్మయ్యా! ఎంత [illegible] [illegible]?... [illegible] [illegible] తీసుకొచ్చాను."

అమ్మనన్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]!" అంటూ [illegible] [illegible] ప్రీతను [illegible].

[illegible] [illegible] [illegible] ఏ [illegible] [illegible] [illegible] ? [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible]. [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

* * *

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ఏడింటికి [illegible] [illegible] [illegible] ఏ [illegible] ఏడింటికో [illegible] [illegible]. ! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ఎందుకుంటాడు.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎందుకు [illegible] [illegible]?... [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] చేసినట్లవుతుంది.........

[illegible] [illegible] [illegible] [illegible] ప్రభాకర్‌కు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]... [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] 'మేమ' ఏం [illegible]?... [illegible] [illegible] [illegible] [illegible]..................

ప్రభాకర్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible], [illegible] [illegible] [illegible] [illegible]— [illegible] మీద [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—

ప్రభాకర్ [illegible] [illegible] "ఏం [illegible] ?" [illegible] [illegible]

ప్రభాకర్ [illegible].

"[illegible] [illegible] [illegible] [illegible] ప్రేమించాను... పెళ్ళి చేసుకుంటాను !"

తండ్రి అర్థంకాని మాట్లు చూశాడు.

"ఏమి ట్రా పిచ్చిగా తెల్లవారకముందే !..మాడ్ [illegible] [illegible] [illegible]!" [illegible] [illegible] [illegible] పరిశించి చూస్తూ.

ప్రభాకర్ చేతులు పట్టుకుని "[illegible]." అని నవ్వాడు.

కాల్గేట్ టూత్ బ్రష్

మీ దంతములను ఎక్కువ
శక్తివంతముగా శుభ్రపరచునట్లుగా
తయారైనది !





దంతక్షయమును నిరోధించే కాల్గేట్ విధానము

ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయినబాధలతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

MFRS:- SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు : మెసర్సు ... గంగరాజు & కంపెనీ
మెయిన్ రోడ్, తుని (తూ॥ గో॥ జిల్లా)

ఓం ! తత్ ! సత్ !

సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"



కె. టి. కృష్ణమూర్తి ఆచారి గారి

మేల్ మాయిల్ మందు

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

తెల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొక్కులు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పవడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తముతో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 7-50 తపాల ఖర్చు రు. 2/-
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 3/- తపాల ఖర్చు రు. 1-50

సిద్ధ డాక్టర్

కె. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు

6/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

అయిదు రెళ్ళు

"ముందర ఈ ఎమ్.డీ. గట్టెక్కు! తర్వాత పెళ్ళిసంగతి ఆలోచించవచ్చు—" అంటూ తండ్రి బద్ధకంగా మరోసారి ఒళ్ళువిరుచుకుని మంచం మీదినుండి క్రిందకుదిగబోయాడు.

"అదేనండి నేనుచెప్పేది !... ఆ అమ్మాయి దగ్గరుంటే చెవులుమెలేసైనా గట్టెక్కిస్తుంది !"

తండ్రి మంచంమీంచి దిగి నిలబడుతూ "ఇంతకీ ఎవర్రా ఆ అమ్మాయి ?" అన్నాడు చిరాగ్గా నిర్లక్ష్యంగా.

"రామయ్యగారమ్మాయి... ఉష.. మేమిద్దరం ప్రేమించుకున్నాం........"

తండ్రి ప్రభాకర్‌వంక పక్కచూపులు చూశాడు.

"నాకీ ప్రేమ గీమల్లో నమ్మకంలేదురా అబ్బాయ్"

"అయ్యోరామ ! ఇప్పుడు మిమ్మల్నెవరు ప్రేమించ మన్నారండీ !"

"ఏడిశావులే ! బుద్ధిగావెళ్ళి చదువుకో !.. తరువాత వాళ్ళని వొప్పిస్తే అడిగితే ఆలోచిద్దాములే !" అంటూ తండ్రి పెరట్లోకి దారితీశాడు.

ప్రభాకర్ సంతోషంతో కావలించుకోవాలనిపించినా తమాయించుకుని తండ్రిని వెళ్ళనిచ్చాడు... రామయ్యగారి అభ్యంతరం ఏముంటుంది ? శ్రీధరం గారి ఏకైక పుత్రుడు తను— పైగా ఎం.బి.బి.యస్. చదువుతున్నాడు. విశ్వాసంతో కళ్ళుకద్దుకుని తనను చేతిలో పెడతాడు... ఉషకీ సంగతి చెప్తే ఏం చేస్తుంది ? మురిసిపోతుందా ? సిగ్గుపడుతుందా ?.. రిస్టువాచీకేసి చూసుకుంటే టైం ఏడుదాటుతున్నది. నమ్మకోసం ఎదురుచూసి హాస్పిటల్‌కెళ్ళేవేళకు వేళాలేదన్న ఎనిపిస్తుంది. ఈ రోజు ఈ ఉడిపి డాక్టర్ వెళ్ళకపోతే బెంగపెట్టుకుపోయే రోగెవడూ ఉండడు.

ప్రభాకర్ సరాసరి ఉష ఇంటిదారి పట్టాడు. గేటు తీసుకొని లోపలికెళ్ళేసరికి డ్రాయింగ్‌రూంలో రామయ్యగారు కాఫీ త్రాగుతూ కనిపించారు. ప్రభాకర్‌ను చూడగానే రామయ్యగారు సంతోషంతో కుర్చీలోనుండి కదిలి, కాఫీ గబగబా త్రాగేసి, కప్పుకింద పెడుతూ ప్రభాకర్‌ను పక్కకుర్చీలో కూర్చోమని సైగచేశారు. ప్రభాకర్ కూర్చోగానే లోపలి వంకతో పలకరిస్తూ "కులాసా ? ఇటు పెంతమాట మాకోసమయ్యా !" అన్నారు.

"తీసుకుందాం లేదండీ" అంటూ సంకోచిస్తున్నాడు ప్రభాకర్.

"మంచి సమయానికే వచ్చావయ్యా ! అది వాళ్ళని చెప్పాలని... మా అమ్మాయికి సంబంధం కుదిరింది—"

ప్రభాకర్ గుండె ఆగినంత పనైంది. ఆయన తనసంగతి పసికట్టి వెక్కిరింతగా అనటం లేదుకదా?

"ఏ అమ్మాయికి ?" అన్నాడు రామయ్యగారికి అంతుచిక్కకుండా ఉండాలని ప్రయత్నిస్తూ.

రామయ్యగారు వింత విడ్డూరంగా చూశారు ఇదేంటన్నట్టు.

"మా పెద్దమ్మాయికి. సుధాకరని నా ఫ్రెండు కొడుకులే, లెక్చరర్ చేస్తున్నాడు... నిన్ననే అక్కడి నుండి ఉత్తరం వచ్చింది కబురు చేసుకుంటారని..."

ప్రభాకర్ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"చాలా సంతోషం ! రాకరాక వచ్చినందుకు మంచి శుభవార్త చెప్పారు !"

రామయ్యగారు సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

మొదట కళను మా మేనల్లుడికి ఇవ్వాలని కున్నానయ్యా .... అయినా వాళ్ళిద్దరికీ ఇష్టంలేదు కాబోలు మా మేనల్లుడు కళకు వేరే సంబంధం చూసుకోమని రాశాడు.... పోనీ మా రెండో అమ్మాయిని చేసుకోవాలని ఉందేమో కాస్త కనుక్కోవాలి....."

ప్రభాకర్ ఆసక్తిలేకుండా వింటున్నాడు....

"సుధాకర్ జాతకం పంపించమని రాయాలి... అన్నట్టు మీకు చక్రం చూడ్డం వచ్చునా ?"

"నన్ను తమాషా చేయడాని కడుగుతున్నారు. కాని, మీకు రాదా ఏమిటి ?" అన్నాడు ప్రభాకర్ ఉష పలుకులు జ్ఞాపకం వచ్చి.

రామయ్యగారు ఉబ్బిపోయారు.

"వచ్చునుకోవయ్యా ! అయినా ఇంట్లోవాళ్ళకి చూసేటప్పుడు భయంగా ఉంటుంది ...."

ఏదో జ్ఞాపకం వచ్చినట్టు చూసి. "ఇంతకీ నాకు వచ్చున్న సంగతి ఎలా కనిపెట్టా వయ్యా ?" అన్నారు.

"ఇందులో నేను కనిపెట్టిందేముందిలెండి నా మొహం ! ఉష చెప్పింది ..."

రామయ్యగారు పిడుగు పడినట్టు చూసేసరికి ప్రభాకర్ కంగారుపడ్డాడు. ఉష పేరెత్తినందుకు నిలువునా నీరైపోయాడు. ఎలాగూ ఉష ప్రస్తావన వచ్చింది కాబట్టి అసలు సంగతి మెల్లిగా రామయ్యగారి చెవిని వేస్తేనో ? అగ్గిరాముడై పోడుకదా ? .... ఆయన మాత్రం కరివేపాకు కోస్తున్న వాళ్ళావిడ్ని చూసి ప్రేమించలేదూ ? ఇప్పుడు ఉషకి, తనకు మధ్య అడ్డం ఎందుకు వస్తాడు ?

"మరి .... మరి .... మీ మూడో అమ్మాయి జాతకం, నా జాతకం ఫస్టుగా కలిశాయి .... మీ కిష్టమైతే ఉషని నేను చేసుకుంటాను...."

ఇంత ధైర్యంగా చెప్పగల్గింది తనేనా ఆశ్చర్య పోయాడు ప్రభాకర్ తర్వాత.

రామయ్యగారు కుర్చీలో నుంచి లేచారు. ప్రభాకర్ రెండు బుగ్గలూ ఛెడేలుమనక తప్ప దనుకున్నాడు గాభరాగా. విరసంగా ఒక్క నిమిషం కళ్ళు మూసుకున్నాడు. రామయ్యగారు వెనక్కి చేతులు కట్టుకుని పచార్లు చేస్తూ "ఏమిటి ?" అన్నారు.

ప్రభాకర్ మెల్లిగా కళ్ళు విప్పిచూశాడు. రామయ్యగారు కొట్టలేదు. అంతవరకూ నయం! వారే ! ధైర్యే సాహసే లక్ష్మీ .... కాదు కాదు ఉష !—

"మీరు కరివేపాకు చెట్టు గురించి చెప్పారు కదండి. అలాగే నేను, ఉష బస్సు స్టాపింగులో..."

కరివేపాకుచెట్టు మాట వినగానే రామయ్య గారు మెత్తబడ్డారు. ముఖం ప్రసన్నంగా మారింది.

"ముందు మా రెండో అమ్మాయి పెళ్లి కానియ్యవయ్యా ! దాని పెళ్ళయాక అలాగే చేసుకుందురుగా కాని .... మా మేనల్లుడు వప్పు కుంటే సరేసరి ! లేదా దానికి వేరే సంబంధం చూడాలి ...."

చుక్క తోకను తొక్కి రాలేదుకదా అను కున్నాడు. ప్రభాకర్ పట్టలేని సంతోషంతో. ఆనందాతిశయంతో గుండె ఆగిపోతుందేమో అను కున్నాడు కాని అలా ఆగకుండా టకటకా కొట్టు కుంటూనే ఉన్నది. తమ్మయ్యా ! ఉషకి తాను కట్టబోయే మంగళసూత్రం గట్టిది !

రామయ్యగారి దగ్గర నుంచి సెలవు తీసుకుని వెళ్లాడు ప్రభాకర్. రామయ్యగారు గుమ్మం దాటేంత వరకు నాలుగు వీధులూ తిరిగి మళ్ళా వచ్చాడు. తలుపు తట్టేసరికి గీత వచ్చి తలుపు తీసింది. ప్రభాకర్‌ను పలకరించి డ్రాయింగురూంలోకి తీసు కెళ్లింది గీత.

దిగులుగా కనబడుతున్న గీతను చూసి ప్రభాకర్ "అలా ఉన్నారేం ?" అడిగాడు సోఫాలో కూర్చుంటూ.

"తల నొప్పిగా ఉంది. ఉషను పంపిస్తానుండండి." అంటూ లోపలి కెళ్ళింది గీత.

పాల నురగలాంటి తెల్లని వాయిల్ చీర, తెల్లని జాకెట్టుతో చెవులకున్న బెంగాలీ రింగులు ఆడించు కుంటూ మౌనంగా నడిచివస్తున్న ఉషను చూసి ప్రభాకర్ దేవలోకం నుండి దిగివస్తున్న ఈ అప్స రస ఎవరా అనుకుంటూ విస్మయంగా చూపులు సారించాడు.

"మీరు .... మీరు .... ఉషేనా ?"

సోఫాకు ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ ఉష చిరుకోపంతో మూతి ముడుచుకుంది.

"మీ కెప్పుడూ ఇంతే ! నేను మీ కెక్కడ జ్ఞాపకం ఉంటానులెండి ! .... ఉషనంటూ ఎవరు దగ్గర కొచ్చినా నిజమే అని నమ్మేస్తారనుకుంటా ..."

ప్రభాకర్ సోఫాలోనుంచి ఉష దగ్గర కొచ్చాడు. కుర్చీమీద నుంచి ఉష ఒళ్ళో చేతులు వేస్తూ "అవున్లెండి ! అందుకే యిప్పుడొచ్చి మీ నాన్న గారి కాళ్ళు పట్టుకున్నాను.... కోరినవాడిని పెళ్లి చేసుకోవటం కోసం పార్వతి తపస్సు చేసింది .... మీరు నాకోసం ఏం చేశారు చెప్పండి ?"

ఉష ప్రభాకర్ చేతులను మెల్లిగా విడిపించు కుంటూ నవ్వింది.

"శివుడు నాట్యం చేస్తాడు..... మరి మీ కెంత మాత్రం వచ్చో చూడనివ్వండి !"

ప్రభాకర్ నవ్వేశాడు.

"మనం పార్వతీ పరమేశ్వరులం కానక్కర్లేదు లెండి— ఉషా ప్రభాకర్లంగానే ఉండిపోదాం ! .... మరి మన పెళ్లికి మీ నాన్నగారు ఒప్పుకున్నారు.... మరో రెండు, మూడు నెలల్లో ..."

ఉష గంభీరంగా చూస్తూ నిట్టూర్చింది.

"గాలిమేడలు కట్టకండి !"

ప్రభాకర్‌కు ముఖంమీద ఉమ్మి పెట్టి తన్నిన ట్లనిపించింది.

"గాలిమేడలేం కాదులెండి. మీ నాన్నగారు, మా నాన్నగారు వప్పుకున్నారు...."

ఉష నెమ్మదిగా పెదాలు కదిపింది.

"గీతక్క పెళ్లి కానివ్వండి. అప్పుడు ఆలో చించుకోవచ్చు మన పెళ్లిమాట !"

ప్రభాకర్ నిర్లక్ష్యంగా నాలిక చప్పరించి అన్నాడు.

"అదా మీ బెంగ ! మీ బావకు ఉత్తరం రాస్తా నన్నారు ...."

"గీతక్క బావనేం చేసుకోదులెండి !"

ప్రభాకర్ నిర్లక్ష్యంగా ఈల వేశాడు.

"ఆవిడకు ఇష్టమైనవాడినే చేసుకోనివ్వండి.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17

తెల్ల వెంట్రుకలను పోగొట్టును
వెంట్రుకలకు రంగుకాదు. ఆయుర్వేదము ప్రకారము అనేక భారతీయ మూలికలచే తయారుచేయబడిన "శ్యామ్ కాంతి" తెల్ల వెంట్రుకలను శాశ్వతముగ వాటి సాధారణ నలుపురంగునకు మార్చుటలో అసాధారణ శక్తి కలిగియున్నది. వెల: రూ. 10/-
Shyam Ayurved Bhawan,
No. 114, P.O. KatriSarai (Gaya)



ఐటెక్స్ కాటుక
ఐటెక్స్ బిందీ
శాస్త్రీయముగా తయారైనది
అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.



మీకు నమ్మకం ఉందా?

సమ్మోహనకరంగా వున్నారు, నిజమే. అందంగా అలంకరించుకొన్నారో లేదో చూసుకోకూడా
మీరు ముందే. కాని మీరు ఇతరులకు అంగీకారమైన వ్యక్తా?

శరీరంపై దుర్గంధం గొలిపే క్రిములు లేకుండా మీరు చేయలేరు. కాని, క్రమం తప్పకుండా
సింథాల్ వాడకంద్వారా వాటిని మీరు తప్పక నిర్మూలించగలరు. మహాద్భుతంగా
క్రిముల సంహార కారిణిగా పేరొందిన జి-11* కలిగివున్న సబ్బు ఇండియాలోకెల్లా
ఇది ఒక్కటే కోట్లాది వాడి, పరీక్షించి అంగీకరించిన సత్యం.
మీ పేరు చాలావరకు దీనిమీదే ఆధారపడి వుండగలదు.

సువాసనగొలిపే సింథాల్ దుర్గంధం గొలిపే క్రిములను
సంహరించి, మీ శరీరచ్ఛాయను వన్నె తెస్తుంది.



సింథాల్ సబ్బుతో స్నానంచేసిన అనంతరం అతి
కమ్మని వాసనలీనుతూ, క్రిమి సంహారక గుణం
కల జి-11 కలిసివున్న సింథాల్ టాయిలెట్
పౌడర్‌ను వంటిమీద చల్లుకుంటే
మరింత రక్షణ.

* ఎల్. జివోడా కంపెనీ యొక్క ట్రేడ్ మార్క్.

* "జి-11-ఏమిటి?" అనే ఉచిత సలహా పుస్తకం కోసం
'గోద్రెజ్, బొంబాయి-12'కు వ్రాయండి.

అందం
ఇనుమడింపజేసే
సబ్బుమాత్రమేగాక
క్రిమి సంహారిణికూడా



Godrej గోద్రెజ్ సబ్బులలో మేలైన దానిపేరు

CT. 10A. TEL.

మా సింథాల్ సబ్బు కొనేవారికి ప్రత్యేక సదుపాయం!

సబ్బుపైన చుట్టబడివున్న పల్చని కాగితములోపున డిస్కౌంట్ కూపన్ మీకు కనిపిస్తుంది. ఈ కూపన్‌తో సింథాల్ టాయిలెట్ పౌడర్‌ను మీరు అసలు ధరలో 30 పైసలు తగ్గించి కొనవచ్చు.

"ందులో దిగులుపడాల్సిందేం ఉంది ?"

ఉష కుర్చీలో ఇబ్బందిగా కదిలింది. ప్రభాకర్ కుర్చీ చెయ్యిమీద కూర్చున్నాడు.

"మోహన్ మీకు తెలుసుగా ? నాన్నగారికి అతని పొడంటేనే గిట్టదు ! ...."

ప్రభాకర్ ఆశ్చర్యపోయాడు.

"ఎందుకని ? వాడేం అనాకారి కాదే ?"

"సినిమావాళ్ళంటే చాలు నాన్నగారు భగ్గుమంటారు ...." అని చెప్పింది ఉష జాలిగా చూస్తూ.

"పోనివ్వండి ! వాడిని సినిమాలు వదిలిపెట్టే మరో ఉద్యోగం చూసుకోమంటే తీరిపోతుంది.... ఈ పనికిమాలిన వేషాలవల్ల వాడికి ఏగానీ కూడా రావటంలేదు—"

ఉష కుర్చీలోనుంచి లేస్తూ "ఏమో ! నాకు నమ్మకం చాలటంలేదు !" అంది.

మోహన్ సినిమాలు వదిలిపెట్టాడా ? వదిలిపెట్టినా ఉష నాన్న వప్పుకోడా ? మరి వాళ్ళిద్దరి పెళ్లి ఎలా అవుతుంది ? వాళ్ళ పెళ్లి కాకపోతే తను పెళ్లి కాదు .... ఇదెక్కడి చిక్కు వచ్చి పడిందిరా బాబూ ! ఏదో ఎత్తు ఆలోచించకపోతే లాభంలేదు అనుకున్నాడు ప్రభాకర్ తను కూడా లేస్తూ.

11

సాయంత్రం నాలుగు గంటలవేళ. ఆకాశంలో మబ్బులు తారట్లాడుతున్నాయి. ఇల్లు కదిలి వెళ్తే దారిలో వానలో చిక్కుకోవచ్చు. చిత్ర సాలోచనగా ఆకాశంకేసి చూస్తూ వరండాలో నిలబడింది.

పడకకుర్చీ బర్రుమని లాగిన చప్పుడు విని చిత్ర అటుకేసి చూసింది. పెర్రీమేసన్ నవల చేతిలో పట్టుకుని బావ కనబడ్డాడు.... బావ ఈమధ్య హుషారుగానే కనబడటంలేదు. పూర కుక్కకోసం అంత బెంగపెట్టుకు పోవాలా ? కావాలంటే ఇంకో పూరకుక్కను తెచ్చి పెంచుకో వచ్చును.... బావ నోటివెంట అన్నీ అబద్ధాలే ! నాలుగైదు రోజుల్లో ఫ్రెండ్ పూరినించి వస్తాడని చెప్పాడు. వారమైనా ఇంకా ఆమాటే ఎత్తటం లేదు !

"బావా ! మీ ఫ్రెండ్ ఇంకా పూరినించి రాలేదా ?"

శేఖర్ పుస్తకంమీదినించి దృష్టి మళ్ళించి చిత్ర వంక చూశాడు ....

చిత్ర తను చెప్పినవన్నీ నిజమే అనుకుంటున్నది .... ఎంత అమాయకురాలు ! వాడు మధుర దాకా ఎందుకు పొరుగూరికైనా వెళ్లలేదు. చిత్రకు కావల్సింది నవరమే కదా ? అది వాడిస్తానన్నాడు. నిన్న వాళ్ళింటికి వెళ్తే వాడు ఇంట్లో లేడు... మరి ఏం చేయటం ?

"వాడింకా రాలేదు చిత్రా !" అనేసి తొందర తొందరగా పుస్తకంలో తల దూర్చేసుకున్నాడు శేఖర్.

"ఏమండీ ? చిత్రా ! కులాసా ?"

చిత్ర తలెత్తి చూసేసరికి ఖరహరప్రియ నవ్వుతూ కనపడింది. చిత్ర ఎదురువెళ్ళి ప్రియను లోపలిగదిలోకి తీసుకువెళ్ళింది.

అయిదు రెళ్లు

కాస్సేపు అంతా కలసి మాట్లాడుకున్నాక చిత్ర, తను తప్ప మరెవ్వరూలేని సమయం చూసుకుని ప్రియ కోపగించుకున్నట్టుగా అన్నది.

"మీరు మా యింటికి రావటమే మానేశారు ! అమ్మమ్మ మిమ్మల్ని ఇప్పుడు వెంటబెట్టుకుని తీసుకురమ్మంది—"


చిత్ర సిగ్గుపడినట్టుగా నవ్వింది.

"ఇంకోమాటు వస్తాంలెండి. ఇప్పుడు వానొచ్చేట్టుగా ఉంది ...."

ప్రియ వూరుకోలేదు.

"వానేం రాదులెండి. ఒకవేళ వచ్చినా మీరు తడవకుండా జాగ్రత్తగా తీసుకెళ్తానుగా ? ...

దాని ఆనందమైన భవిష్యత్తుకు



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుయొక్క రెక్కరింగ్ డిపాసిట్ దిట్టపు నిల్వ తప్పక తోడ్పడును...

కనీసం రూ. 5/- నుండి అదనంగా దాని గుణములలో రూ. 500/- వరకు డిపాసిట్లు పుచ్చు కొనబడును

ప్రతినెలా డిపాసిట్ చేయబడు మొత్తమైన

	రూ. 5/-	రూ. 10/-	రూ. 50/-	రూ. 100/-	రూ. 500/-

క్రింద కనపరచినట్లు పెరుగును:

12 నెలలలో	రూ. 61.00	రూ. 122	రూ. 610	రూ. 1,220	రూ. 6,100
24 నెలలలో	,, 124.50	,, 249	,, 1,245	,, 2,490	,, 12,450
36 నెలలలో	,, 192.00	,, 384	,, 1,920	,, 3,840	,, 19,200
48 నెలలలో	,, 262.00	,, 524	,, 2,620	,, 5,240	,, 26,200

పూర్తి వివరములు బ్యాంకు యొక్క ఏ శాఖ కార్యాలయములోనూ దొరకును

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము: 151, మౌంట్ రోడ్, మద్రాస్-2

ఎమ్. సిటి. ముత్తయ్యా, చేర్మన్ — కె. ఎం. నంజప్ప, జనరల్ మేనేజర్

IOB 16-6A

అయిదు రెళ్ళు

మీరు లేకుండా నేనెక్కడికైనా వెళ్తే అమ్మ నన్ను ఇంట్లోకి రానివ్వదు....'' అంది ప్రియ ప్రాధేయపడుతున్నట్టు.

చిత్ర ప్రియమాట తీసెయ్యలేక పోయింది.

ఇంతలో కళ కాఫీపట్టుకుని గదిలోకి వచ్చింది.

''కళా ! ప్రియ వాళ్ళింటికి రమ్మంటున్నది. వాళ్ళ అమ్మమ్మ మరీ మరీ చెప్పారట.......''

ప్రియగుండెలు దడదడలాడాయి. కళ యెక్కడ వస్తానంటుందో అని. ''మీరు మరోలా అనుకోకండి. నేనుయింకోరోజు వస్తాను..చిత్ర వస్తే తీసుకెళ్ళండి'' అందికళ ప్రియకుకాఫీ కప్పు అందిస్తూ. ప్రియ తేలికపడి కాఫీ ఒకగుక్కలోతాగేసి లేచి నిలబడింది.

ఆకాశంలో మబ్బులు చెల్లాచెదురవుతున్నాయి.

''వాన వస్తుందని భయపడ్డారు ! చూడండి ! మననిచూసి మబ్బులెలా పారిపోతున్నాయో ?''అంది ప్రియ త్రోవలో.

చిత్ర నవ్వి వూరుకుంది.

''అన్నయ్యనునేను నిష్కారణంగా కొట్టాననుకుంటున్నారు... రెండు బుగ్గలూ ఇంతెత్తున వాచి వాడు మంచం దిగటంలేదు...'' అంది ప్రియ విచారవదనంతో.

చిత్ర ఉలిక్కిపడింది.

''అరె ! అదేమిటి ? ఎందుకుకొట్టారు ?'' అంది ఆశ్చర్యపోతూ.

''అన్నయ్య ఎంతమంచి నవరం తెచ్చిపెట్టాడనుకున్నారు ? నాకు చూపెట్టకుండా డ్రాయర్లో దాచేశాడు.. నేను కనుక్కోలేననుకున్నాడు.....''

చిత్ర మరీ ఆశ్చర్య పోయింది. అన్నయ్యకు వంట్లో బాగుండ లేదంటున్నది. ఇంతట్లోనే నవరం సంగతి చెపుతుంది...ఈ అమ్మాయికి స్మృతి ఏమైనా చెదురుతోందా అనుకుంది చిత్ర.

'' ఇప్పుడు వేసుకున్నారా ?'' అంటూ చిత్ర ప్రియ జడకేసి చూసింది.

ప్రియ తల అడ్డంగా తిప్పింది.

''ఇంకా ఏం వేసుకోను ? ఆనవరంమూలంగానే అన్నయ్య చెప్పుదెబ్బలు తిన్నాడు... అదివేసుకుని వెళ్తాంటే అన్నయ్య తమాషాచేద్దామని గుంజాడు. నేను ఎవరో అనుకుని చెప్పుతో...................''

చిత్ర తెల్లగా పాలిపోయింది... తెలిసింది ! తను నిష్కారణంగా మోహన్‌గారిని అనుమానించింది.

ఇల్లుచేరుకున్నాక ప్రియ అన్నది—

''అన్నయ్య మంచం ఎక్కటంచూసి రంభకూడా దిగులుపెట్టుకున్నది. అదివాడి గదిదాటి బైటకు రావడమే లేదు.......''

చిత్రకు పానుభూతికలుగ లేదు సరిగదా వళ్ళు మంగళగామండింది.

ఇంతలో ప్రియవాళ్ళ అమ్మమ్మవచ్చి పలకరించింది. కొంతసేపయాక ప్రియ ''అన్నయ్యను చూస్తారా ?'' అనడిగింది.

ప్రియ అమ్మమ్మ ''చూసిరా అమ్మా ! మేడ మీదున్నాడు. నిన్నటిరోజు లేచినవేళావిశేషం అలాంటిదమ్మా !'' అందివేదాంత ధోరణిలో.

చిత్ర కాదనలేక ప్రియవెంట మేడమీదికి బయలుదేరింది.

మెట్లకొనకువిడున్న గదిలో కిటికీకి దగ్గరగా ఒక మంచం మీద సారంగ మట్టిరంగు శాలువా కప్పుకుని మెలకువగా పడుకున్నాడు. రెండుబుగ్గలమీదా శోంఠి పట్లు.... మంచానికి దగ్గర్లో నిద్రపోతున్న రంభ...

సారంగను చూడగానే చిత్రపోల్చుకోలేక పోయింది. మంచానికి దూరంగాఉన్న రెండుకుర్చీల్లో ఒకదానిని దగ్గరగాలాగి చిత్రను కూర్చోమన్నది ప్రియ. ఏదో పనిమీద ప్రియ క్రిందికి వెళ్ళింది.

సారంగ ఎదురుగా కూర్చోవటం ఇష్టంలేక చిత్రలేచి కిటికీ దగ్గరిక వెళ్ళింది. కిటికీలోంచి సముద్రం కొద్దిగా కన్పిస్తున్నది. మెల్లిమెల్లిగా చీకటులు ముసుకు వస్తున్నాయి. సముద్రపు హోరు మరీ స్పష్టంగా వినిపిస్తున్నది. చీకటిని చూస్తే సముద్రానికి సైతం గాభరాయేమోననుకుంది చిత్ర.

''మీరు నన్ను క్షమించరూ ?''

జాలిగా అస్పష్టంగా అర్థిస్తున్న కంఠస్వరం.....

చిత్రతలపులకు అంతరాయం కల్గింది. జాగ్రదావస్థలోకి జారుకుని కోపంగాచూస్తూ ''నా జడెందుకు గుంజారు ?''అనడిగింది.

సారంగ నీరసంగా జవాబిచ్చాడు.

''నాకేం తెలుసు ? ఆడవాళ్ళకు మూరెడు జడలో బారెడు నవరం ఉంటుందని !''

చిత్ర హుంకరించింది.

''ఆడవాళ్ళజడల సంగతి మీకెందుకు ?...నిక్షేపంలాంటి మీసంగ్ రిగి మీరెందుకు నల్లపెన్సిల్‌తో మీసాలు దిద్దుకుంటారు?'' అనడిగింది ఉక్రోషంగా.

తనమీసాల సంగతి ఎత్తేవరికి సారంగ కంగారుపడి లేచి కూర్చున్నాడు.

''మీజడజోలికి రానుగాని నామీసాలసంగతి ఎత్తకండి... తాతయ్యవిన్నాడంటే చర్మంవలిచేస్తాడు. తాతయ్యకు ఫేషన్లసంగతేం తెలుసు ? నిమ్మకాయలు నిలబెట్టేమీసాలు పెంచు కోమంటాడు. ఆయనవూళ్ళోలేనప్పుడు ఒకరోజుపెట్టుకున్నానంతే! దానికి ..మీరు...ఇంతకీ మీజడ గుంజటంలో నాకేలాంటి దురుద్దేశమూ లేదు.....నన్ను క్షమించరూ?

''దురుద్దేశం ఏం ఉంటుంది లెండి? కుక్కను దొంగిలించినట్టే మీచెల్లెలికోసం నవరాన్నికూడా దొంగిలించారు......'' అందిచిత్ర ఆగ్రహం పట్టలేక.

సారంగ మంచంమీద దిండునానుకుని సరిగా కూర్చున్నాడు. ''అలాంటే అనకండి ! నేను కుక్కను దొంగిలించలేదు. నవరాన్ని దొంగిలించలేదు.. ఆరోజు కూడా మీలాగే నాకు దొంగతనం అంటగట్టి ఎన్ని మాటలన్నారు ? అక్కడితో వూరుకున్నారా ? మళ్ళామాయింటికొచ్చి నానామాటలని వెళ్ళారు. మీరంటేనాకు చాలా కోపంవచ్చింది. మీమీద కసి తీర్చుకోవాలనుకున్నాను... అందుకేమీరు ఒంటరిగా వెళ్తుంటే జడపట్టుకులాగాను. కాని చేతిలోకి నల్లనిజడ వూడొచ్చేసరికి నాకుచెప్పలేనంత భయమేసింది. మీరువెనక్కి తిరిగి చూసేలోగా దాన్ని జేబులో పడేసుకుని పారిపోయాను...............''

అంతావిన్నాక చిత్ర నిట్టూర్చింది. తను బొత్తిగా మర్యాద లేకుండా ప్రవర్తించింది కాబోలు.. దొంగలకుకూడా మర్యాద ఇవ్వాలా ? దొంగను కానంటాడు, దొంగ దొంగనని ఒప్పుకుంటాడా ?

''ఇంక తెలిసిందిలెండి.. మీరుదాన్ని డ్రాయర్లో పడేస్తే ప్రియదాన్ని జడలోవేసుకున్నది..ఆ తర్వాత మీరు ప్రియజడ పట్టుకులాగటం, చెప్పు దెబ్బలు తిని మంచం ఎక్కటం.........''

సారంగ నిట్టూర్చాడు.

''సూక్ష్మంగా అదేఅనుకోండి........కాని...''

ప్రియమీద సారంగకు కోపమా ? ప్రియజడ ఎందుకు లాగినట్టు ? చిత్ర కిటికీదగ్గరనుండి కదిలి సారంగ ఎదురుగా కుర్చీలో కూర్చున్నది.

''ప్రియ నెందుకు భయపెట్టాలనుకున్నారు ?'' అంది సారంగకళ్ళల్లో గుచ్చిచూస్తూ.

సారంగ దిగులుగా చూశాడు. చిత్రకోపంగా చూస్తున్నది. సారంగ మరీ బెంబేలు పడిపోయాడు.


''చెప్తే క్షమిస్తారా?..మీనవరం డ్రాయరులో పడేశాను... నాకేమిటో ఆ సంఘటన మాటిమాటికీ జ్ఞాపకానికొచ్చి బాధగా ఉండేది. రెండో రోజుకాబోలు రోడ్డుమీద శేఖర్ కలిశాడు.....''

చిత్ర ఆశ్చర్యంగా చూసింది.

''ఎవరు ? మా బావా ?''

''అవును శేఖర్ మీబావని నాకు మొదట్లో తెలీదు వాడూనేనూ యూనివర్సిటీలో స్నేహితులం—ఈ మధ్య శేఖర్ కనబడగానే నాదుఃఖగాథ వాడిముందు వెళ్ళబోసుకున్నాను. వాడు అంతావిని నిర్ఘాంతపోయాడు.'మాచిత్రనవరంనువ్వు కాజేశావా? దానికోసం చిత్ర ఒకటే దిగులు పడుతున్నది...' అన్నాడు. నేనువాడిని బ్రతిమాలుకున్నాను నవరం తెచ్చిస్తాను, గుట్టుచప్పుడు కాకుండా మీచేతిలో పెట్టమని. వాడు' అమ్మయ్యో ! సడన్‌గా నవరం తీసికెళ్తే ఇదెక్కడిది? ఎలావచ్చింది ? అని నన్ను నిలవెయ్యదూ ? దానికేదైనా పథకం ఆలోచించాలి. అంతవరకు నీదగ్గరే ఉంచు' అంటూ వెళ్ళిపోయాడు. నిన్నవాడు మాయింటికొచ్చి తీసుకెళ్తానన్నాడు...... ఈ లోగా బేబీజడలో పెట్టిఅల్లుకుంది...నాకు ఏం చేయటానికి తోచలేదు... మళ్ళీ మొదటి ఉపాయం పనిచేయక పోతుందా అని దాని వెనకాలేవెళ్ళి గట్టిగా గుంజాను... కాని దురదృష్టవశాత్తు నవరం వూడిరాలేదు, చెప్పుదెబ్బలు మాత్రం తగిలాయి.....'' చివరకు మీవస్తువు మీకివ్వలేకపోయాను.

(సశేషం) ★





"మధు పిక్చర్స్ నెం. 2"లో కృష్ణకుమారి.

సినిమా వార్తలు

8 వ పేజీ తరువాయి

ఇన్‌చార్జి : యస్. చిట్టిబాబు, దర్శకత్వం : విఠలా చార్య, నిర్మాత : డి. వి. యస్. రాజు, పూర్ణా వారి ద్వారా ఆంధ్రలో విడుదల అవుతుంది.

అంతస్థులు

జగపతి వారి "అంతస్థులు" చిత్రం మూడవ షూటింగ్ షెడ్యూలు డిశంబరు మూడు నుంచి పదమూడవ తేదీ వరకు కొనసాగుతుంది. మొదటి షెడ్యూల్లో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, జగ్గయ్య తోను, రెండవ దానిలో భానుమతి, గుమ్మడి, జి. వరలక్ష్మిలతోను షూటింగ్ జరిపారు. రికార్డు చేసిన ఆరు పాటల్లోను రెండు పాటలు చిత్రీకరణ జరిపారు. గీతాలు ఆత్రేయ, ఆరుద్ర, కొసరాజు, శ్రీశ్రీ వ్రాశారు. సంగీతం : కె. వి. మహాదేవన్. సంభాషణలు : ఆచార్య ఆత్రేయ, కళ : జి. వి. సుబ్బారావు, నృత్యాలు : హీరాలాల్, కెమెరా : సి. నాగేశ్వరరావు, దర్శకత్వం: వి. మధుసూదనరావు, నిర్మాత : రాజేంద్ర ప్రసాద్ ఈ చిత్ర నిర్మాణం హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో జరుగుతున్నది.

హైదరాబాద్ మూవీస్ వారు నిరుపమాదేవి వ్రాసిన 'అన్నపూర్ణ మందిరం' బెంగాలీ నవల ఆధారంగా తెలుగులో చిత్రం నిర్మించుతున్నారు. పేరు ఇంకా నిర్ణయించలేదు. జమున, వాసంతి, జగ్గయ్య, చలం, రాజ్ బాబు, గుమ్మడి, స్వర్గీయ కన్నాంబ, హేమలత మొదలైన వారు నటించారు. నిర్మాణం పూర్తి కావస్తున్నది. సంభాషణలు : డి. వి. నరసరాజు, పాటలు : ఆత్రేయ, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, కొసరాజు, శ్రీశ్రీ వ్రాశారు. సంగీతం : కోదండపాణి, కెమెరా : జె. సత్యనారాయణ, దర్శకుడు : సి. యస్. రావు, సహకార దర్శకుడు : పి. సాంబశివరావు, నిర్మాత : పి. గంగాధరరావు.

నటుడు హరనాథ్

మాధవీ ప్రొడక్షన్స్ వారి "పాండవ వనవాసము" చిత్రం సెట్స్ మీద అభిమన్యుడి గెటప్‌లో ఉన్న హరనాథ్ కనిపించారు. అభిమన్యుడిలో ఉండవలసిన ఠీవి, దర్పం, వివేకం, ప్రజ్ఞ, లేతదనం, చురుకు— ఈ యువకుడిలో నిండుగా అగుపించినవి.

వెనుక వచ్చిన మాయాబజార్ చిత్రంలో అభిమన్యుడి పాత్రలో అక్కినేని నాగేశ్వరరావు జీవించారు. ఆయన తర్వాత తనే ఆ పాత్ర పోషణకు సమర్థుడనిపించేంత చక్కగా నటించారు హరనాథ్. ఇలాంటి ప్రజ్ఞ ఉండబట్టే ఉత్తరాది దృష్టిని కూడా ఆకర్షించ గలిగాడు ఈ యువకుడు. ఫిల్మిస్తాన్ వారు— తాము నిర్మిస్తున్న ఓ హిందీ చిత్రంలో నటించేందుకు నాయకుడిగా హరనాథ్‌ను తీసుకున్నారు.

సత్య హరిశ్చంద్ర

విజయా ప్రొడక్షన్స్‌వారి "సత్యహరిశ్చంద్ర" చిత్రనిర్మాణం చకచకా సాగుతున్నది. యన్.టి. రామారావు, ముక్కామల, యస్. వరలక్ష్మి, రాజశ్రీ మొదలైనవారు నటిస్తున్నారు. కవి : పింగళి నాగేంద్రరావు సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు, కళ: గోఖలే, కెమెరా : కమల్ ఘోష్, దర్శకత్వం : కె. వి. రెడ్డి, నిర్మాతలు : నాగిరెడ్డి, చక్రపాణి.

తేనెమనసులు

బాబూ మూవీస్‌వారి ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం "తేనెమనసులు" ఇంతవరకు అయిదురీళ్ళు పూర్తయింది. కృష్ణ, రామమోహన్, సుకన్య, సంధ్యారాణి ముఖ్యపాత్రధారులు. కథ : ఆత్రేయ, ముళ్ళపూడి వెంకటరమణ, ఆదుర్తి, మాటలు పాటలు : ఆత్రేయ సంగీతం : కె.వి. మహాదేవన్, కళ : జి. వి. సుబ్బారావు కెమెరా : సెల్వరాజ్, ఎడిటింగ్ : టి.కృష్ణ, దర్శకత్వం : ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత : సి. సుందరం.

శకుంతల

రాజ్యం పిక్చర్స్‌వారు "శకుంతల" చిత్రం నిర్మిస్తున్నారు. సావిత్రి, యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, జగ్గయ్య, ఇ.వి. సరోజ మొదలైన వారు నటిస్తున్నారు. రచన : సముద్రాల రాఘవాచార్య సంగీతం: ఘంటసాల, కళ: టి.వి.యస్. శర్మ, కెమెరా: రెహమాన్, దర్శకత్వం : కె. కామేశ్వర రావు బి.ఏ. సహకార దర్శకుడు : గురుదేవ్, నిర్మాతలు : శ్రీధర రావు, రాజ్యం.



"అందీ అందని ప్రేమ"లో ఒక సన్నివేశం.



మాటలు: యిడవల్లి లక్ష్మీనారాయణ.. మల్లాది సత్యనారాయణ • సంగీతం: అశ్వత్థామ.. ఓగిరాల రామచంద్రరావు.. పద్మనాభ శాస్త్రి

ఇతర నటులు: వి. నాగయ్య.. గుమ్మడి.. లింగమూర్తి.. రామశర్మ.. ఎ.వి. సుబ్బారావు.. పసల సూర్యచంద్రరావు.. గోవిందరాజుల సుబ్బారావు.. కె. వి. సుబ్రహ్మణ్యం.. రామన్నపంతులు.. సి.ఎస్.ఆర్. ఆంజనేయులు.. రమణారెడ్డి.. లంక సత్యం.. డా. శివరామకృష్ణయ్య.. టెన్నిస్ రామారావు.. నాగరాజు.. వంగర వెంకటసుబ్బయ్య.. అల్లు రామలింగయ్య.. కన్నాంబ.. ఉంగుటూరి సూర్యకుమారి.. ఋష్యేంద్రమణి.. రాజశ్రీ.. రత్నపాప.. ప్రభావతి.. లక్ష్మి.. జెమిని చంద్ర..

గెస్ట్ ఆర్టిస్టు: శివాజీగణేశన్.. ఎన్.టి. రామారావు.. అక్కినేని నాగేశ్వరరావు.. రేలంగి.. అంజలీదేవి

సీడెడ్: వెంకటనారాయణ పిక్చర్స్ (గుంటకల్) • • • • ఆంధ్ర నైజాం మైసూర్: ఈస్టిండియా ఫిలిం కంపెనీ

సినిమావార్తలు

అంజలి పిక్చర్స్‌వారి సాంఘికచిత్రం తిరిగి ఈనెల నుండి సెట్సుపైకి వెళ్ళనున్నట్లు తెలుస్తున్నది. యన్.టి. రామారావు, హరనాథ్, రాజ్‌బాబు, అంజలీ దేవి, వాసంతి మున్నగువారు నటించే ఈ చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలు రూపొందించారు. దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య, నిర్మాత, సంగీత దర్శకుడు : ఆదినారాయణరావు.

* * *

ఝాన్సీ మూవీస్ అనే నూతనచిత్రనిర్మాణసంస్థ వారు, తమ తొలిచిత్రంగా ఒకచక్కని సాంఘిక ఇతివృత్తాన్ని ఎన్నుకొని చిత్రంగా నిర్మించనున్నట్లు—అచిత్రనిర్మాత మన్యం సూర్య ప్రకాశరావు తెలియజేశారు. చాలావరకు ఈ చిత్రంలో కూడా కొత్తతారలే ఉండగలరట. ప్రస్తుతం పేపరువర్కు జరుగుతున్నది.

* * *

''లే లే లేత వయసు గల చినదానా
నువులేచి లేచి ఇటు రావేలా''

కనిపించని అబ్బాయి గొంతువినిపించేసరికి అమ్మాయి—ఆశ్చర్యపోయి, అతనిని వెదుకుతూ — —

''రా రా రాచవన్నెగల చినవాడా
నువురావనుకొంటిని ఈవేళా''

— అంటూ తనుకూడా ఆలాపించ సాగింది.

మధు పిక్చర్స్‌వారి 'ప్రొడక్షన్ నెం. 1'

రాకుమార్తె మందిరం. చెలులంతా నిద్రిస్తున్నారు. రాకుమారి అరవింద వెన్నెల్లోకి చూస్తూ కూచుంది. తీయని భావనల్లో, మధురూహల్లో మునిగి తేలుతూంది. వయసురేపే విరహాన్ని అదుపులో పెట్టుకోవాలని ఆమె ప్రయత్నం. ఆలోచనలు అందుకు విరుద్ధంగా ఉద్భవించి ఆ అందగత్తె హృదయాన్ని ఆరాటపెడుతున్నాయి. ఊహా లహరిలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆమె వెనుకనుంచి ఆనంద్ వచ్చి కళ్ళుమూస్తాడు. తన అంతరంగికచెలి అనుకొని ''చంచలా! అలాగే ఉండవే, అబ్బా! ఎంతహాయిగా ఉన్నదే! ఏలోకాలకో తేలిపోతున్నట్టుంది. ఏమే నీకూ నిద్రపట్టలేదా ?'' అంది అరవింద.

''ఊహూఁ !'' అన్నాడు మెల్లగా, సన్నగా ఆనంద్.

ఏం నాలాగే నీకు కూడా గుబులుగా ఉందా ? .... అంత వెచ్చగా ఉన్నాయేమిటే నీ చేతులు ?'' తన గుండెల్లో రేగిన గుబులు లాంటిదే చెలిలోను చెలరేగింది కాబోలు ననుకుంది. కాని, చేతుల్లోని వేడి తీక్షణంగా ఉండేసరికి అనుమానం కలిగినట్లుంది అరవిందకు.

''చెక్కిళ్ల వెచ్చదనం చేతులకూ ఎక్కింది రాకుమారీ !'' ఇంతదాకా చెలికత్తె చంచల అనుకుంటున్న రాకుమారి యీ పలుకులు విని తుళ్ళిపడి వెనుదిరిగింది. మర్యాద విడచి, మానిని చిత్తం దోచుకోవాలని చూస్తూన్న మగశాల్తీని చూసి వొళ్ళు మండుకొచ్చింది, అందాలఖనిరిణ అరవిందకు. తన కళ్లల్లో నింపుకొన్న వెన్నెల చల్లదనాన్ని వేడిగా, వాడిగా మార్చుకొని ''ఎవరు మీరు ? ఇది అంతఃపురం అని తెలీదూ, మర్యాద లేకుండా యిలా వస్తారా ? మీకేమయినా మతి పోయిందా ?'' అన్నది.

''పోయినది మతి కాదు, హృదయం. దాని వెతుక్కుంటూ వచ్చాను.'' అంటూ గడుసు సమాధానం యిచ్చాడు అబ్బాయి.

''ప్రాణాలమీద ఆశ ఉంటే యీ క్షణం వచ్చిన దారినే వెళ్ళండి !'' అబ్బాయి ఇలాంటి బెదిరింపులకు లొంగే ఘటం కాదు.

''గాటిగా ప్రశ్నించింది.''

''భలేవారే! ఈ అర్థరాత్రివేళ ఎందుకొచ్చారు ?''

''వికసించిన పుష్పం దగ్గరికి తుమ్మెద ఎందుకొస్తుంది ?'' గడుగ్గాయి ఎదురు ప్రశ్న వేశాడు.

''తేనె కోసం.''

''కురిసే చిలకకోసం.గోరువంక ఎందుకొస్తుంది?''

''చెలిమికోసం.''

అడగడం అబ్బాయి వంతయితే, సమాధానాలు అందించడం అమ్మాయి వంతయింది.



"పాండవ వనవాసం"లో రాజసులోచన, రామారావు.

రింపులకు లొంగే ఘటం కాదు., అమ్మాయి వలస చూసి సరసమాడ బుద్దేసింది.

''వెళ్లమంటున్నాయి పెదవులు. కాని, ఆగమంటున్నాయి నీ చూపులు.''

''మాటలు చాలించి వెళ్తారా, లేక ....''

''.... ముచ్చటలాడుతూ కూచుంటారా ? అని కదూ నీ ప్రశ్న'' ఈ అబ్బాయిని యిలా అడిగి లాభంలేదనుకొంది. కోప్పడితే మరింత విసిగెత్తిస్తున్నాడు. విషయ మేమిటో తేల్చుకోవాలని

''అందమైన అమ్మాయి దగ్గరికి అబ్బాయి ఎందుకొస్తాడు?''

—'కట్' అన్నారు డైరెక్టరు.

ఉషారైన ప్రణయ సన్నివేశం మధు పిక్చర్స్ వారి 'ప్రొడక్షన్ నెం. 1' లోనిది. క్విక్ మూవీస్ నిర్మాణంలో సిద్ధహస్తుడని పేరుగాంచిన విఠలాచార్య యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పైన పేర్కొన్న గీతం ఘంటసాల, సుశీల పాడగా అరవింద, ఆనంద్‌ల మీద చిత్రీకరించారు. అట'

సినిమా వార్తలు

అందగా కృష్ణకుమారి, ఆనంద్‌గా కాంతారావు నటిస్తున్నారు. జి. కె. మూర్తి సంభాషణలు సమకూర్చిన ఈ చిత్రంలో ఇంకా రాజశ్రీ, సూర్యకళ, రాజనాల, బాలకృష్ణ, సత్యనారాయణ మొదలైనవారు పాల్గొంటున్నారు. పాటలు : సి. నారాయణరెడ్డి, సంగీతం : కోదండపాణి. ఇంతవరకూ నాలుగు పాటలు రికార్డు చేశారు. వాటిలో రెండు చిత్రీకరించారు. రెండు సెట్లపైన పని జరిగింది. నృత్యాలు: చిన్ని—సంపత్, కెమెరా : సంపత్, నిర్మాత : మల్లికార్జునరావు. కో—డైరెక్టర్ : ఎస్. డి. లాల్. బిగువైన కథతో, మంత్ర తంత్రాలు, కత్తియుద్ధాలు, ట్రిక్ షాట్స్ పుష్కలంగా ఉన్న జానపద చిత్రం యిది.

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు యద్దనపూడి సులోచనారాణి పేరు సుపరిచితమే. ఆమె వ్రాసిన కథలు అనేకం వారపత్రికలో ప్రచురింపబడి అసంఖ్యాక ఆంధ్ర పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్నవి. ఇటీవల సరిక్రొత్తగా సులోచనారాణి వ్రాసిన ఒక కథను ఆధారం చేసుకొని ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారు తెలుగులో చిత్రం నిర్మించబోతున్నారు. ఇందులో నాగేశ్వరరావు, సావిత్రి ప్రధాన పాత్రలు పోషిస్తారు. ముద్దిపట్ల మూర్తి సంభాషణలు సమకూర్చే ఈ చిత్రం కూడ హైదరాబాద్‌లోనే నిర్మించబడుతుంది. దర్శకుడు : కె. ప్రత్యగాత్మ. నిర్మాత : ఏ. వి. సుబ్బారావు.



"మంగమ్మ శపథం"లో జమున.

మారని మనసులు

"మన వంశ మర్యాద, గౌరవం దృష్టిలో పెట్టుకొని అంతస్థుకు తగిన పిల్లనే నువ్వు చేసుకోవాలి ! ఈ పిల్లను చేసుకునేందుకు వీల్లేదు!" అన్నాడు తండ్రి.

"జన్మ జన్మలకైనా ఆ అమ్మాయినే భార్యగా చేసుకుంటాను" అన్నాడు అంతే గట్టిగాను కొడుకు.

"నువ్వు ఎన్ని జన్మలెత్తినా ఆపిల్ల నీ భార్య కాకుండా చూసే పూచీ నాది !" మునిలాయన సవాలు చేశాడు.

'ఈ జోకు నా మొహంలా ఉంది. ఈ జన్మకే నా తండ్రివి కాని, వచ్చే జన్మకు కూడా నువ్వేననే గ్యారంటీ ఏమిటి ?' అనుకున్నాడు ఆ సుపుత్రుడు. — ఇలాంటి సంఘటనలతో, చక్కని సంభాషణలతో చిక్కని సస్పెన్స్‌తో విశ్వశాంతి పిక్చర్స్‌వారు "మారని మనసులు" చిత్రం తయారుచేస్తున్నారు. దేవిక యీ చిత్రంలో నాయిక. సంభాషణలు : ముద్దిపట్ల సూరి, పాటలు : వడ్డాది వ్రాశారు. సంగీతం : పామర్తి. ఎడిటర్ : ఆర్. హనుమంతరావు. కెమెరా విన్సెంట్. సినేరియో, దర్శకత్వం : శ్రీధర్. నిర్మాత : యు. విశ్వేశ్వరరావు బి. ఎస్. సి.

సుమంగళి

ఆదుర్తి దర్శకత్వంలో వీనస్ అండ్ అశోక్ మూవీస్‌వారి "సుమంగళి" చిత్రం పూర్తి అయిండి, విడుదలకు తుది మెరుగులు దిద్దుకుంటున్నది. నాగేశ్వరరావు, గుమ్మడి, శోభన్‌బాబు, సావిత్రి, వాసంతి, జి. వరలక్ష్మి, జయంతి మొదలైన వారు నటించిన ఈ చిత్రానికి మాటలు, పాటలు ఆత్రేయ వ్రాశారు. సంగీతం : కె. వి. మహదేవన్, కెమెరా : పి. యల్. రాయ్, నిర్మాతలు: గోవిందరాజన్, టి. వి. యస్. శాస్త్రి.

తలనొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి







అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో, శీఘ్రంగా నొప్పిని పోగొట్టే అధిక నొప్పినివారక ఔషధం గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును సడలించును.
- అనాసిన్ జలుబులు మరియు ఇన్‌ఫ్లూయంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును.
- అనాసిన్ తరుచుగా నొప్పిని అనుసరించే అలసను నీరసమును తొలగించును.

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది

4 విధాల పర్యనిరుపును

Registered Users: GEOFFREY MANNERS & CO. LTD.

2 బిళ్లలు 13 న.పై. మాత్రమే

హంతకులు-కాలాంతకులు

కావ్యశ్రీ పిక్చర్స్‌వారు వారి తదుపరి చిత్రానికి ''హంతకులు కాలాంతకులు'' అని నామకరణం చేశారు. ఈ చిత్రంలో పాటలు ఇటీవల జయంతి స్టూడియోలో మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, శ్రీనివాస్, బసవేశ్వర్, పి. శ్రీరాం, బి. వసంతలు పాడగా రికార్డు చేశారు. సంగీతం : శ్రీ కె. వి. మహాదేవన్ అండ్ శ్రీ టి. ఏ. కల్యాణం. పాటలు వ్రాసినవారు—శ్రీ రాజశ్రీ, శ్రీ ములుకుట్ల. ఈ చిత్రంలో వాసంతి, మాలిని, నాగయ్య, కల్యాణకుమార్, తంగవేలు మొదలగు వారు నటించారు. అపరాధ పరిశోధనతో కూడిన థ్రిల్స్‌తో నిండిన ఈ చిత్రాన్ని అన్ని రకాల హంగులతో నిర్మాత శ్రీ ములుకుట్ల సుబ్రహ్మణ్యం అతి త్వరలో విడుదల చేయుటకు సన్నాహాలు వేగంగా కొనసాగిస్తున్నారు.

వీ రా భి మ న్యు

రాజలక్ష్మీ వారి భారీ పౌరాణిక చిత్రం ''వీరాభిమన్యు'' వాహినిలో తయారవుతున్నది. ఎన్. టి. రామారావు, కాంతారావు, పద్మనాభం, శోభన్ బాబు, కాంచన, జి. వరలక్ష్మి మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు. నిర్మాతలు : సుందర్‌లాల్ నహతా, డూండీ.

—మోహన్ కుమార్★

దినదినానికీ...
అతిమనోహర సౌందర్యానికి
రెక్సోనా

Rexona

రెక్సోనా మీ చర్మంతో నట్లావ మాడి దిన దినానికీ శరీరసౌందర్యాన్ని పెంపొందిస్తుంది. అబ్బురం కాదు, రెక్సోనాలో 'కేడిల్' వున్నది... చర్మానికి సొగసుగలిగించే నూనెల మిశ్రమం. దానిలో ఎక్కువగా ఆనందకరమైన కొత్త పరిమళం వున్నది—మీ శరీరాన్ని అతి సౌందర్యంగాను, తాజాగాను, సువాసనగాను వుంచుతుంది.

ఆనందకరమైన కొత్త పరిమళభరితం!

కేడిల్‌తో గూడిన రెక్సోనా మీ చర్మానికి గుణకారి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

RX.16-140 TL

నెల్లూరుజిల్లానుంచి వ్రాసిన కె. కోటేశ్వరరావు గారికి : ధర సమీర్ పాట వ్రాసినది జయదేవ కవి. గీతగోవిందమనే రసవత్కావ్యములోనిది. పాట సంస్కృతమే. పాడటం చాలామంది పాడినారు. రికార్డులలో పాడినది ఘంటసాల, సుశీల 'భక్త జయదేవ'లో. సుశీల 'జగన్నాటకం'లో; ఎప్పుడో సూర్యకుమారి ప్రైవేటు రికార్డుగా. తోడి రాగాణ గీయతే అని పుస్తకాలలో వున్నా

సరాగమాల

ఎన్నో రాగాలలో ఆ పాట పాడబడినది.

* * *

వర్ని క్రాసింగ్‌నుంచి వై. సత్యనారాయణ వ్రాసిన లేఖాంశము :

"రంగారావుగారూ, బహుశః మిమ్మల్ని ఈ ప్రశ్న అడక్కూడదేమో! అయినా అడిగేస్తున్నాను. తెలుగు సినిమారంగంలో మీ అభిమాన గాయకీ గాయకు లెవరు? మీ అభిమాన నటీ నటులెవరు!"

సత్యనారాయణగారూ, బహుశః ఇలా చెప్పకూడదేమోగాని చెప్పివేస్తున్నాను. నా అభిమాన గాయకులు సురభి కమలాబాయి, బందా కనకలింగేశ్వరరావు, అభిమాన నటీ నటులు కనకం, సూరిబాబు. హాస్యం కాదూ, నిజం చెప్పమంటారా! అయితే వినండి. నాకు నచ్చిన విధంలో పాట పాడిన ప్రతి వ్యక్తీ నా అభిమానపాత్రులే. నేను మెచ్చుకునే విధంగా నటించే ప్రతి నటీ, ప్రతి నటుడూ నా అభిమానాన్ని చూరగొన్నవారే. కాని ఒకమాటు నా అభిమానాన్ని పొందినంతమాత్రాన అది కలకాలం నిలుస్తుందని చెప్పటానికి వీల్లేదు. పాడే ప్రతి పాటలో, నటించే ప్రతి పాత్రలో ఆ విశిష్టతను చూపిస్తున్నంతవరకే ఆ అభిమానం, ప్రేమా, గౌరవం.

* * *

హొస్పేట శ్రీనివాస్‌గారికి : అసహనం ఉండేది అగ్రజాతి అని అహం ఉండేవారికే. ఒకప్పుడేమోగాని ఇప్పుడు నా కులం సినిమా సంగీత కులమే. నాకున్న అసహనం అంతా ఆత్మవంచన అంటే, వెనుకచేసే పరనింద అంటే ముందుచేసే ముఖస్తుతి అంటే ఇక నా ఆత్మస్తుతి అంటారా! నేను సాధారణ మానవుడనే కాబట్టి ఆ లోపం నాలో ఉంటే క్షంతవ్యమే. మీరడిగిన సంగీత దర్శకుల కులాలు నాకు నిజంగా తెలియదు. తెలుసుకోవలసిన అవసరం నాకు కనపడలేదు. నాకు నచ్చిన వరసలు వారు కూర్చటమే వారికీ నాకూ గల వావీ వరస. ప్రసిద్ధ రచయిత అయినంతమాత్రాన అతను వ్రాసే పాటలను సకారణంగా విమర్శించకూడదనీ, అహంకారిణి (మీ ఉద్దేశంలో) అయినంత మాత్రాన ఒకరి కంఠాన్ని పొగడకూడదనీ, పత్రికకు వ్రాయబోయి, ప్రభకు నా పేరిట వ్రాసిన పాఠకుని తొందరపాటుని ఎత్తి చూపకూడదనీ, అడిగిన దానికి తిన్నగా, సూటిగా జవాబు లీయకూడదనీ నియమాలు నాకు లేవు. ఏం చేయను!?


* * *

"విన్నే విన్నే చెలి నిలు నిలువామా
నిను విడి నిలువగ లేను సుమా
నను విడువమా ఇక నను విడువమా
నా దారిని నను విడు విడువమా"

ఈ పాట వ్రాసినది సీనియర్ సముద్రాల. తొలి ప్రేమల చివురింపుతో పరిచయమున్న ప్రతి ఒక్కరికీ ఆ పట్టు విడుపులు తెలిసినవే. కాని ఆ భావాలను అంత అందంగా పాటలో అమర్చటానికి ఆ సిద్ధహస్తమే ఉండాలి. సాలూరి ఆ పాటకు చేసిన వరస 'హిందోళం'లో (కర్ణాటక పద్ధతిని జయంతశ్రీ) ఉన్నది. ప్రేమంటే ఏమిటో తెలియని జడులకు కూడ పులకింతలను నేర్పి గిలిగింతలను పెడుతున్నది. సుశీల కంఠం ప్రణయానికీ, ఘంటసాల స్వరం కోరికకూ క్రొత్త నిర్వచనాలు చెప్తున్నవి. క్రొంగ్రొత్త అర్థాలు సృష్టిస్తున్నవి. పాట చివర ఉన్న సితార్ ఝాలా, సినిమాలో సుభద్ర అప్పుడే విరిసిన పూవులా



పెద్దలకు మాత్రమే!!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు



జీవన స్పెషల్

రుచియైన ఆయుర్వేద టానిక్. ఉత్తమ గుణములు గలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు.

ఎక్కువ ఫలితానికి:

పాలు వాడటం మంచిది — కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను — గుడ్లు వాడరాదు.

ముఖ్య గమనిక: జీవన స్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలదికాబట్టి మూడువారములు సేవించిన తర్వాతఒక వారం రోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావై పోదురు. లేక దాంపత్య వాంఛ అధికమగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మానివేయవలెను. ఆరోగ్యవంతులు, పెళ్ళికానివారు "జీవన స్పెషల్" ఉపయోగించరాదు.

450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10/— ప్యాకింగ్ & పోస్టేజి అదనం. సగం ధర ముందుగా పంపవలెను. మిగత ధరకు వి.పి.పి. ద్వారా పంపబడును. విదేశ మరియు మిలిటరీ ఆర్డర్లతో పాటు రు. 13/— పంపవలెను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Orders to: **Jeevamrithain Oushadha Sala,**
CALICUT-1. (S. India)
Chief Physician: Dr. K. N. RAMDASS Phone: 3607 & 2419

పులకరిస్తూ విజయుని కౌగిలిలోనికి చేరిన వైనాన్ని గుర్తుకు తెస్తున్నది. రచయితా దర్శకుడూ రసికు లైనప్పుడు వచ్చే చిక్కే అది.

రెండవ ప్రక్క పద్యము లున్నవి. మొదటిది మల్లిక్ పాడినది. భైరవి రాగం. పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి విరచితమైన విజయవిలాసము లోనిది. రెండవది అర్జున బభ్రువాహన, అంటే ఘంటసాల మాధవపెద్ది సంవాదం. మోహన రాగం. సంవాదం బాగానే ఉంది కాని 'ఘంటు'లని మాధవపెద్ది అనటం బాగాలేదు. పై రెండు పద్యాలు బాగా నాటక ఫక్కీలో ఉన్నవి. తక్కినవి రెండు చక్కనివీ, చెవి కింపైనవీ. 'సహనాధీశుడు' ఘంటసాల పాడినది. కేదార గౌళరాగం. అర్జునుని ధీరగుణం ఘంటసాల కంఠంలో బాగా ప్రతిబింబించింది. అఖరి పద్యం 'మణిపురీశులు శివభక్తి మహితులని' అన్నది. తగినట్లుగానే శివరంజని రాగంలో వున్నది. మాధవపెద్ది పాడటంలో బభ్రువాహనుని చిత్తము తెలియుచున్నది. ఈ మూడు పద్యాలు సముద్రాల సీనియర్ వ్రాసినవి. పామర్తి కూర్చిన వరుసలలో భావానికి తగిన రాగం వినవస్తున్నవి.

బభ్రువాహన ఎన్ 69825

రాగం మోహన : కలయిక ఎస్. వరలక్ష్మి, ఘంటసాల కంఠాలు. సంగీతం: పామర్తి. రచన: సీనియర్ సముద్రాల. ఈ అఖరి అంశానికి ఉదాహరణ

“అలుకలేని చెలికి వేళయేల మౌనము
వలపులేలు స్వామి: ప్రేమల పలుపు ధ్యానమే”

ఈ పాట రికార్డు చేసి దాదాపు ఆరు సంవత్సరాలైనందువలన కొంత లోటు కనబడినా దానిని వరలక్ష్మి, ఘంటసాలలు అందమైన సంగతుల వెనుక దాచివేశారు.

రెండవప్రక్క మరొక ప్రణయగీతము. ఇదీ ద్విగళమే. కాని పాడేది పి. లీల. ప్రణయానికి స్వరకల్పనలా అను స్వరాలు పలికేది ఘంటసాల. ఉలూచి నాగకన్యగదా, దాని కనుగుణంగా వాద్య గోష్ఠి సర్పచేష్టలు (అబ్బా దుష్టును!) ఉన్నవి వేర్వేరు దృక్పథాలుగలవారికి నచ్చే పాటలు ఈ రెండు.

వి. ఏ. కె. రంగారావు ★

మద్రాసులో తెలుగు బాలల వినోద ప్రదర్శనలు

మదరాసులోని ప్రముఖసాంస్కృతికసంస్థ ఆంధ్ర బాలానంద సంఘంవారి సభ్యులు గతనెల 29వతేదీన స్థానిక 'చిల్డ్రన్స్ థియేటర్'లో రెండున్నర గంటల సేపు చక్కని వినోద ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమంలో నృత్యాలు, నాటికలు, నృత్యనాటికలు, విచిత్ర వేషధారణ మొదలైన అంశాలున్నవి. దాదాపు 84 మందిపిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దామెర్ల చిన్నబాబు సభికులకు స్వాగతం చెప్పారు. హిందూస్థాన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ చందూలాల్ కాందార్ అధ్యక్షతవహిస్తూ, బాలానందంవారికృషిని అభినందించారు. శ్రీమతి కాందార్ బహుమతులను అందజేశారు.

బాలానందం ఉపాధ్యక్షులు శ్రీ డి.జి.శర్మ తమ ఉపన్యాసంలో సంఘం కార్యకలాపాలను సమీక్షిస్తూ, అందిన సహకారాన్ని అర్థించారు. శ్రీ సి. ఎన్. ప్రసాద్ వందనసమర్పణ చేశారు. ఈకార్యక్రమానికి శ్రీమతి భోగులాంబగారు అధ్యక్ష్యంవహించి జయప్రదంగా నడిపించారు. ★



శలవుల్లో వాడుకునే 'బికినీ' మున్నగు దుస్తులను ప్రదర్శించే ఒక “మాడల్” స్త్రీ

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

కాదని వారి అభిప్రాయం. వీరి అభిప్రాయానికి సర్వత్రా ఆమోదం లభిస్తున్నది. కారణం ఏమంటే, చౌధురీ బ్రహ్మప్రకాష్ ఆధ్వర్యాన నడుపబడే ఢిల్లీ పరిపాలనలోని లోపాలు అందరికీ తెలుసు.

ఢిల్లీ కార్పొరేషన్ తన విద్యుక్తధర్మంలో విఫలమౌటంలో విజయం గడించింది. ఢిల్లీ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన ఏనముండుగురు సభ్యులు కూడా వోటర్లకు న్యాయం చేకూర్చటంలో వోడిపోయారు. వీరిలో ఒక స్టేట్ మంత్రి కూడా ఉన్నారు. మరొకరు డిప్యూటీ మంత్రి. ఇందులో రెండో వ్యక్తి, ప్రజల డబ్బుతో, తనూ, తన భార్యా కలిసి దేశాన్నంతా చూశారు.

అత్యధికమైన శక్తి గల ట్రాన్స్‌మిటర్‌ను వెదకేందుకు కాబోలు అన్నట్లు, ఆయన తన భార్యతో ఎల్లోరాను ఒకవైపు, మరోవైపు రామేశ్వరాన్ని సందర్శించారు.

అంతకుపూర్వమే బొంబాయి, కేరళ, బెంగాల్ తిరిగి వచ్చారు. ఆ తరువాత, ఇదంతా తిరిగినందుకు కాబోలు, అన్నట్లు కాశ్మీరులో విశ్రాంతి తీసుకొన్నారు. ఇదంతా ఆయన సమాచార శాఖ ఉపమంత్రిగా ఉంటూ సాధించిన ఘనత. ఈనాడు ఆయన రైల్వేశాఖ ఉపమంత్రి, తద్వారా దేశంలోని రైల్వేలను కిందా, మీద చేస్తున్నారు. దసరా వచ్చేసరికి మళ్ళీ ఆయన, తన భార్యతో దక్షిణాదికి వచ్చారు. ఢిల్లీ ప్రజలు తమ ప్రతినిధులవద్ద నుంచి పొందుతున్న సౌకర్యాలివి.

ఇలాంటి పరిస్థితిలో బ్రహ్మప్రకాష్, తన అనుచరులతో కాంగ్రెసుపీఠి పగ సాధించటం కేవలం ప్రధానుల బలహీనతనే వ్యక్తంచేస్తుంది.

వార్తాపత్రికల కథనం ప్రకారం హోంమంత్రి లాలా గుల్జారీలాల్ నందా మళ్ళీ చౌధురీ బ్రహ్మప్రకాష్‌ను కలిసి, ఇదే సమస్యను చర్చిస్తారు. ఇదే అంశం మీద ప్రధాని ఎప్పుడో తుది నిర్ణయాన్ని ప్రకటించారు. ఒకప్పుడు పరిశీలించి, నిర్ణయించబడ్డ సమస్యను గురించి మళ్ళీ చర్చించబోమని ఖచ్చితంగా శ్రీ నందా చెప్పితే బాగుండేది.

శ్రీమతి అసఫాలీ తన ప్రతిభ ద్వారా, ఢిల్లీ పాలనను పునరుద్ధరించవలసిన సమయం ఇదేనేమో!

-శ్రీకృష్ణ ★

దాని మనసు చెడిపోనాది. అది పసిపర్సు కొట్టేసిందంట. ఎవడో దొంగవెధవ పరుగెత్తి పోతూ, పోతూ, రోడ్డు పక్కన పిల్ల దీని చేతుల్లో పారేసినాట్ట ఉత్తి పర్సు."

"నరికేస్తా వాణ్ణి." సింహాద్రి పళ్ళు బిగించాడు. "నా సీతాలు దొంగ. సీతా!"

"సర్లే. అణ్ణి భగవంతుడే నరుకుతాడు.

జైలు


12 వ పేజీ తరువాయి

మందీ గొట్టాలట్రా. పిల్లదాన్ని బతికించు."

కనిపించని భగవంతుడు తన విరోధులకు కష్టఫట్టాల్లో తెలిలేదు సింహాద్రికి. "సర్లే" అని అయిష్టంగా అని గడపదాటి వెళ్ళిపోయాడు.

"మరి మాటెట్టా మావా?"

సింహాద్రి సమాధానం చెప్పలేదు. ఎప్పుడికి సింహాద్రి సమాధానం చెప్పడో అనుభవంలోంచ వచ్చిన బుడిగి ఆ విషయాన్ని మరి రెట్టించలేదు. డబ్బెట్లా వస్తుందో ఇద్దరూ ఎవరికి వాళ్ళే వూహించుకున్నారు. డబ్బుకూ, అన్యాయానికి లంకె ఉంది.



ఇప్పుడు, సొగసైన కొత్త రూపులో!

ఎక్కడ **లైఫ్‌బాయ్** వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

హాయిగా! ఉల్లాసంగా! ఆరోగ్యంగా! వుంటారు లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం. లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది. మిమ్ములను శుభ్రంగా...హాయిగా...ఆరోగ్యంగా, వుంచుతుంది! అంతేగాక, లైఫ్‌బాయ్ పైగల కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం గలది, మీ కోసమే నిర్మించబడింది. లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!

హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి

L. 47-140 TE

"తొందరగా రా మామా!"

"ఛాన్సు తగలద్దూ మరి?" కొంత అసహనమైన కంఠంతో ఆ మాట అని, "పిల్లది జాగర్త. మొహం మీద తడిగుడ్డ య్" అంటూ తలవంచుకు వీధిలోకి వెళ్ళాడు.

ఆ వెళ్ళడం వెళ్ళడం ఓ మెడికల్ షాపుకు వెళ్ళాడు. "అయిదు గొట్టాలూ పది రూపాయలు" అన్నాడు బల్లమీది డబ్బులు లెక్కపెట్టుకుంటున్న టెర్లిన్‌షర్టు బట్టతల నడివయసు పెద్దమనిషి. బరువుగా బయటకు రోడ్డు మీదకు వచ్చిపడేడు సింహాద్రి. వెనగ్గా నవ్వులు.

బయట ఆకాశంలో చంద్రుడు మబ్బుల ప్రక్కకు తప్పుకున్నాడు. ఎలక్ట్రిక్ దీపాలు బాధతుడి హృదయ జ్వాలలా జ్వలిస్తున్నాయి. పదిహేడింటికే రాజమండ్రీ నిద్ర కుపక్రమిస్తోంది. సింహాద్రి గోదావరి స్టేషనుకు వచ్చాడు. చెదురు మదురుగా వున్న ప్రయాణీకులు తప్ప, రద్దీ కన్పించలేదు. తొందర్లో బండీ ఏదీ వచ్చే సూచనలేదు. ప్లాట్‌ఫారంమీద అటూ, ఇటూ కొంచెంసేపు తిరిగాడు. గోదావరిమీదనుంచి వచ్చే చలిగాలితప్ప మరెవరూ అతన్ని పల్కరించలేదు. స్టేషన్లోంచి బయటకు వచ్చి కోట గుమ్మం వైపుగా నడిచాడు. కొంచెం సందడిగా ఉంది అక్కడ. పర్వాలేదు. మనుషులున్నారు. బేరాలు సాగుతున్నాయి. డబ్బు నీళ్ళలా ప్రవహిస్తోంది. సెంటర్లో నిలబడి అటూ, ఇటూ చూస్తూ ఆలోచిస్తున్నాడు సింహాద్రి. "ధర్మం సెండి బాబూ! పున్నెముంటది." కళ్ళులేని కబోది దీనంగా అరుస్తోంది. దూరంగావున్న మసీదులోంచి అరబిక్ అల్లా ప్రార్థనాగీతం గాలిలో సుళ్ళు తిరుగుతోంది.

ఛాన్సుకోసం ఎదురు చూస్తున్నాడు సింహాద్రి.

ఎదురుచూస్తూ నిలబడ్డ సింహాద్రి దగ్గరకు ముసి ముసిగా నవ్వుతూ ఒకతను వచ్చాడు. వస్తూనే "వస్తారాసార్?" అన్నాడు.

సింహాద్రి ఆలోచిస్తూనే "ఎక్కడికి?" అన్నాడు.

"మొన్నేసార్ వచ్చింది. వేపారానికి పూర్తి కొత్త. మీలాంటోళ్ళు....." దూరంగా ఎర్ర బుట్ట కన్పించడంతో, మధ్యలో ఆపేసి, తొందర తొందరగా, "పోదాం పదండిసార్" అన్నాడు. "అక్కర్లేదు" సింహాద్రి సమాధానం విని పెద్దమనిషి తెల్లబోయాడు. ఎగా దిగా చూస్తూ, "ఓస్సోసి" అంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. సింహాద్రికి ఆగంతకుని మాటలు కొంత అర్థమయాయి. "ఎవరి తాపత్రయం వాళ్ళది" అనుకున్నాడు. అతనికి బుడిగి జ్ఞాపకం వచ్చింది. జ్వరంతోవున్న సీతాలు కళ్ళముందు మెదిలింది. సీతాలుతోపాటు రూపాయి పారవేసుకున్నా పసిది జ్ఞాపకంవచ్చింది. అతని హృదయం కలుక్కుమంది.

కోట గుమ్మం దగ్గర లాభం లేదనిపించి ప్రక్కసందులోకి తిరిగాడు. గోపాలస్వామి ఆలయంలో దీపాలు వెల్గుతున్నాయి. దేముని విగ్రహం దూరం నుంచే ఆకర్షిస్తోంది. దేవాలయం నిండా ఎక్కువమంది ఆడవాళ్ళు. సింహాద్రి దేవాలయం ముందు ఆగాడు. పూజారి హారతి ఈయడం కన్పిస్తోంది. "సీతాలుకు జ్వరం తగ్గితే బావుణ్ణు"

సింహాద్రికి అక్కడకు వచ్చిన ఆడవాళ్ళ మెళ్ళల్లో దీపకాంతికి మెరుస్తున్న రాళ్ళ నెక్లెసులు కంటపడ్డాయి. ఒకావిడ మెళ్ళో అయిదు పేటల చంద్రహారం. మరోకావిడ సాజ్ఞాగ్గా మోచేతివరకూ బంగారపు గాజులు వేసుకుంది. సింహాద్రి కళ్ళు మెరిశాయి. అతని బుద్ధి అతన్ని వత్తిడి చేస్తున్నది. అతడు తన జీవితంలో మొట్టమొదటిసారిగా దేవాలయం లోపలకు వెళ్ళాడు. వెళ్ళి దేవునిముందు అనుకోకుండా చేతులు కట్టుకు నిలబడ్డాడు. గోపాలస్వామి తన వైపే చూస్తున్నట్టనిపిస్తోంది. "నా తల్లికి జ్వరం తగ్గాలి." అనుకున్నాడు. కళ్ళు మూసుకుని, చేతులు రెండూ జోడించాడు. చేతులు జోడించడంలో అంతవరకూ గుప్పిటమధ్యవున్న మందు చీటీ నలిగిపోయింది.

"తీర్థం పట్టు నాయనా!" పూజారి కంఠస్వరం. తల నెరిసిన మనిషి. శరీరం పండిపోయింది. సింహాద్రి చీటీని చెవిలో దోపుకుని, అంజలి ఘటించి తీర్థం పుచ్చుకున్నాడు. తీర్థం పుచ్చుకొన్నవాళ్ళు ఒక్కరొక్కరే స్వామికి నమస్కరించి వెళ్ళిపోతున్నారు. ఆడవాళ్ళు అడుగుముందుకువేసినప్పుడల్లా బంగారపు నగల రవరవ అతడి చెవులను కోసివేస్తున్నది.

దేవాలయం దాదాపూ నిర్జన మౌతున్నది. దేవుణ్ణి గర్భగుడి లోపల బంధించటానికి పూజారి సిద్ధమవుతున్నాడు. సింహాద్రి రెండడుగులు ముందుకువేసి నిలబడ్డాడు. గోపాలస్వామి నిండు విగ్రహం అతని కంటపడుతున్నది. నెత్తిన పింఛమూ, మెరుస్తున్న కళ్ళూ; "ఓహో! ఆ కళ్ళలో నీలాలు తాపి ఉంటారు." అనుకొన్నాడు సింహాద్రి. ఆ భువన మోహనమూర్తి పెదవులు విడీ విడకుండా మురళిని వాయిస్తున్నాడు. "అది బంగారపు మురళే. సందేహంలేదు." అనుకున్నాడు సింహాద్రి. గోపాలుని మెడలోని హారాలు ఒక దానితో ఒకటి అందానికీ, ఆశ్రయానికీ కలహించుకొంటున్నాయి. సింహాద్రి దృష్టి ఆ హారాలమీద పడింది. గోపాలస్వామి పట్టుబట్ట కట్టుకున్నాడు. కట్టుకుని మామిడి పిందెల మొలతాడుమీద బిగించాడు. కాళ్ళకు రత్నాల కడియాలు. చూస్తూ చూస్తూ సింహాద్రికి సీతాలు జ్ఞాపకం వచ్చింది.

సీతాలుకు జ్వరం వచ్చింది. దానికి జ్వరం తగ్గాలి. సీతాలు ప్రక్కనేవున్న బుడిగి బోసి మెడతో నుద్భుంది. దీనంగా, పేదగా, దిగులుతో.

(సశేషం)

త్వరలో ప్రారంభం!

'వైజ్ఞానిక గాధాశతి'

సరికొత్త వ్యాసశీర్షిక

రచన

'డాక్టర్'

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 3-50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్‌రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

ARHANT BOOK DEPOT,
26, ALIGARH (U. P.)

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్ళపాతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్ళుతగిలిన త్రుళ్లిపడువారు పైపూతగావాడిన వ్రేళ్ళతోసహామాయంచేయగల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.5-50న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1-50
దాంపత్య రహస్యములు ... రు. 3-00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50
తెలుగు-ఆంగ్ల భాషాబోధిని రు. 5-00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.

3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1

LUCODERMA

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "స్విత్ర మోచన్" తెల్ల మచ్చలను కొద్దిరోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

BIHAR KUSTA KUTIR,
(2) P.O. LALBIGHA (Gaya)

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్స్ అక్కరలేదు. అమెరికన్ మోడల్, దొంగలు క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పు రవ్వలు మిమ్ములను కాపాడును.




ధర: 50 షాట్లు గల నెం.33 రు.13/50. జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 3/50 అదనపు షాట్లు 100 కి రు. 5/-.

SULEKHA TRADERS (AP-13)
PHAPHALA, ALIGARH.

వచ్చే వారమే:

కొత్త సీరియల్ ప్రారంభం!

'సంపెంగలూ-సన్నజాజులూ'



కొత్త విధంగా తయారైన

సన్‌లైట్


అధిక కాంతిగా ఉతుకుతుంది!

కొత్తవిధంగా తయారైన సన్‌లైట్‌కు సరికొత్త కాగితపు మూత; సుందరమైన కొత్త ఆకారంగలదు.
అంతేగాక... దాని 'అధిక కాంతిగ చేసే శక్తి' ఉతుకుతుననూ మీ బట్టలను అతి కాంతిగా చేస్తుంది.
అధిక తెల్లగాను, అధిక కాంతిగాను ఉతుకుతుంది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

32-140

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street Madras-1. Phone; 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



కలకత్తాలోని గాంధీఘాట్ దృశ్యం ఫొటో : జి. వి. రత్నం



రేలంగి

ఉత్తమ శ్రేణి సౌందర్య సాధనాలు

రెమి

అలంకరణ సామగ్రి

CRITERION RP. 485